సాహిత్య్ గత వారం కథలు ఒక్కసారిగా
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 168 పేజీలు: 12 వెల: 6.50

రేపు మళ్లీ తెరవనున్న పూరీ 'రత్న భండార్'

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు జవాన్ల మృతి

9లో



మంగళవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేష్

## పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

### విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన స్థానంలో పాతరీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన విధి,విధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య పరిధిలో నెలకొన్న సమస్యలపై మంత్రి లోకేష్ మంగళవారం అధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. 'విద్యాదీవెన', 'వసతి దీవెన'కు సంబంధించి గత ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టటంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయావిద్యాసంస్థల్లో నిలిచిపోయాయని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల్లో డ్రగ్స్‌ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ల నియామకం అంశాన్ని పరిశీలించాలని అన్నారు. అదేవిధంగా, డ్రగ్స్ నిరోధంపై విద్యార్థులను చైతన్యం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిం

>>2

# పంటల బీమాకు కమిటీ

### ముగ్గురు సభ్యులతో ఏర్పాటు
### 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు
### ల్యాండ్ టైటిలింగ్ విధానం రద్దు
### ధాన్యం బకాయిల చెల్లింపులకు రెండువేల కోట్ల రుణం
### ఆగస్టులో 100 అన్నక్యాంటీన్ల ప్రారంభం
### కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు



మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలుకు ముగ్గురుతో కమిటీ వేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల22 నుంచి ఐదురోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల కోసం ఏటా రూ.35వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మంత్రిమండలిలో చర్చించి ఆమోదిస్తాం,తరువాత అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. మంత్రిమండలి సమావేశంలో ఈ అంశాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఏపీ మంత్రివర్గ సమావేశం సీఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని కేబినేట్ సమావేశ ప్రాంగణంలో జరిగింది.ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు బిల్లుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది.పేదల భూములను పెత్తందారులకు అప్పగించేందుకు ఈ యాక్ట్‌ద్వారా పన్నాగం పన్నారన్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇదొక దుర్మార్గమైన చర్య అన్నారు. సమగ్ర భూమి సర్వే అనంతరం ఇచ్చిన భూమి హక్కు పత్రంపై అప్పటి సీఎం బొమ్మలు వేసారని. రాజముద్ర కన్పించకుండా జాగ్రత్త పడ్డారన్నారు.ఈ పత్రాలు చూస్తే హక్కు దారులకు తమ ల్యాండ్స్ వారివి కావన్నట్లుగా వ్యవహరించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దును చేస్తున్నామన్నారు.దీంతో పాటు జరిగిన ల్యాండ్ సర్వేను రద్దు చేస్తున్నామని వివరించారు.గత ప్రభుత్వంలో ఇసుక విధానంలో భారీ దోపిడి జరిగిందన్నారు.ఈ విధానాన్ని తమ ప్రభుత్వం రద్దు చేసి, కచ్చితమైన మార్గదర్శకాలతో ఉచితం ఇసుకను అందిస్తున్నా మన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిపాదించిన కొత్త ఇసుక విధానానికి మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. నూతన ఇసుకవిధానాలపై త్వరలో విధివిధానాలను రూపొందించ

>>2

## రాష్ట్ర ప్రకృతి వ్యవసాయం ప్రపంచదేశాలకు ఆదర్శం

### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూలై16, ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు ఉత్సాహం చూపుతున్నా ఇండోనేషియా, శ్రీలంక జాంబియా, రూవాండ దేశాలకు ఛాంపియన్ రైతులను పంపించి తద్వారా సాంకేతికి మద్దతును సమకూర్చేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంసిద్ధం అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 45 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణం అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నిగూడమై ఉన్న సైన్స్‌ను అర్థం చేసుకొనేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

దేశంలోనే మొదటి సారిగా ఎపిసిఎన్ఎఫ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ష్టాత్మక గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డు అందుకొని పోర్చుగల్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ప్రభుత్వ సలహాదారులు టి.విజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మంత్రి అచ్చెన్నాయుడుని మంగళవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అత్యాచార కేసులలో దోషులపై కఠిన చర్యలు

### ఎంతటివారైనా వదిలేది లేదు..
### అరాచక శక్తులకు అండగా నిలిచిన గత ప్రభుత్వం
### రాష్ట్ర హోంమంత్రి అనిత హెచ్చరిక



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారు పట్టుబడితే వదిలిపెట్టమని,వారికి అదే చివరిరోజు అయ్యేలా కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడారు. 'గంజాయి, మద్యం మత్తులో ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. నేరాలు చేస్తున్నారు. రోడ్లపై పడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వినడంలేదు. ఒక్కొక్కరూ ఉన్మాదుల్లా మారారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆకతాయిలను, అరాచక శక్తులకు అండగా నిలిచిందన్నారు. గంజాయి వంటి వాటిని విపరీతంగా ప్రోత్సహించిం దన్నారు. దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు పట్టుబడిన మూలాలు మన రాష్ట్రంలో దొరికేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్రం ఉండేదన్నారు.ఆ ప్రభుత్వం వ్యవస్థను భ్రష్టు పట్టించడమే ఇందుకు ప్రధాన కారణం. అసాంఘిక శక్తులందరినీ హెచ్చరిస్తున్నా. ఎక్కడ నేరం జరిగిన వదిలిపెట్టం. అవి అలవాటైనవాళ్లు మానుకోండి. మత్తు వదిలించుకోండి. లేకపోతే షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తా' అని చంద్రబాబు హెచ్చరించారు. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరం చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుంచి పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ కేసుల విచారణకు స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 'నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటికే ముగ్గురు మైనర్లు అరెస్టయ్యారు. మృతదేహం ఆచూకీ కనుగొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టాం. నిందితులు రోజుకో

>>2



మంగళవారంన్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## హస్తినలో ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం రాత్రి కేం ద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అ య్యారు. రాష్ట్ర సమస్యలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రానికి చాలా అవస రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రం సహ కారం ఎంతో ముఖ్యమని, కేంద్రం అం డతో అన్నీ సాకారం చేస్తామని పేర్కొ న్నారు. అంతకు ముందు, ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీకి రావ డానికి పరిశ్రమలు ఆసక్తిగానే ఉన్నా, భూ తం భయం ఇంకా పోలేదని అన్నారు. కూటమి

>>2



స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన శాసనమండలి సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్

## కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

**విజయవాడ,.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన

>>2

## ప్రజలను భయపెట్టిన గత ప్రభుత్వం

### నీతిఆయోగ్ చట్టానికి, లాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదు
### ఆ చట్టం రద్దు చేయడం సబబే: మంత్రి పార్థసారథి



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా గత ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేసిందని ఏపీ సమాచార,పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు.నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి,గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదని స్పష్టం చేసారు. మంగళవారం మధ్యాహ్నం ఐఅండ్‌పీఆర్ సమావేశ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పలు సందేహాలున్నాయన్నారు.గత ప్రభుత్వం ఎవరితోను చర్చించకుండానే, హడా విడిగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చిం దన్నారు.ఈ చట్టంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురైందన్నారు.తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలను స్వీకరించిన రోజునే ఈ యాక్ట్‌ను రద్దు చేసారన్నారు,ఈ యాక్ట్‌లో భూమి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఎవరినైనా నియమించవచ్చనే అంశం దారుణమన్నారు. అధి కారిని నియమిస్తారా? నామినేటెడ్ వ్యక్తిని నియమిస్తారా అనేది స్పష్టత లేదన్నారు. ఈ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఆయన తీసుకున్న నిర్ణయమే అంతిమం అన్నారు. పాత ఇసుక విధానం రద్దు అయిందన్నారు.వీటితో పాటు పలు ఒప్పందాలు కూడా రద్దవుతాయన్నారు. ఈ రోజున మంత్రివర్గ సమావేశంలో ఈ యాక్ట్ రద్దును ఆమోదించడం జరిగిందన్నారు. ఆడపిల్లలపై లైంగికదాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై చర్చించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనేక కీలకంశాలు ప్రస్తావనకు వస్తాయన్నారు.



మంగళవారం సూక్ష్మ చిన్న,మధ్యతరహాశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** సూక్ష్మ చిన్న,మధ్యతరహా శాఖపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక సమీక్షను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యంయస్‌యం ఈ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశాన్ని ఆదర్శ రాజేంద్రన్, వివిధ విభాగాల అధిపతులు

>>2

## భారత్ ఆర్థికవృద్ధి 7 % ఐఎంఎఫ్ అంచనా



**న్యూఢిల్లీ,జులై 16:** అంతర్జాయతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)భారత్ ఆర్థికవృద్ధిని 2024-25 ఆర్థికసంవత్సరానికిగాను ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసింది. అదేవిధంగా 2025-26 ఆర్థికసంవత్సరానికిగాను 6.5శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్ అంతకుముందు 6.8శాతం మాత్రమే వృద్ధిసాధిస్తుందని వెల్లడించిన అంచనాలను సవరించి ఏడుశాతం వరకూ పెరుగుతుందని తెలిపింది. ప్రైవేటురంగంలో వినియోగం పెరుగుతుండటం అందులోనే గ్రామీణుల్లో వ్యయసామర్థ్యం పెరగడంవల్లనే ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని వెల్లడించింది. ఏప్రిల్‌లో ఐఎంఎఫ్ భారత జిడిపి వృద్ధిని కూడా 6.5 శాతం నుంచి 6.8శాతంగా ఉంటుందని ఐఎంఎఫ్ తెలిపింది.2024 ఆర్థికసంవత్సరంలో జిడిపి 8.2శాతానికి పెరిగిందని, 2023లో నమోదయిన ఏడుశాతం కంటే గణనీయంగా వృద్ధి నమోదు చేసినట్లు విశ్లేషించింది. నాలుగోత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదుచేస్తుదన్న ఎన్ఎస్ఒ అంచనాలను సైతం అధిగమించి 8.2 శాతం నమోదుచేసిందని ఐఎంఎఫ్ వివరించింది. రిజర్వుబ్యాంకు ఆర్థికవృద్ధి

>>2

## మరో ఐదురోజులు వర్ష సూచన

### కృష్ణా జిల్లా కృత్తివెన్నులో అత్యధికంగా 65.75 మి.మీ వర్షపాతం
### విజయవాడలో లోతట్టు ప్రాంతాలు జలమయం
### 19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా ముసురు వాతావరణం కొనసాగుతోంది. కృష్ణా, అనకాపల్లి, నంద్యాల, విజయనగరం, కర్నూలు, ఎన్టీఆర్, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కృష్ణా జిల్లా కృత్తివెన్నులో 65.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడలో రోజంతా వర్షం కురవడంతో రహదారులపై వరదనీరు నిలిచింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. మంగళవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఈ నెల 19న పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో మరో అప్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తారు, బుధవారం కోస్తా జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశముందని తెలిపింది. గురు, శుక్రవా

>>2

17-7pg2exHMNWJQE.qxd:17-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:52 AM Page 1





మంగళవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, అచ్చెన్నాయుడు

# పంటల బీమాకు కమిటీ

>> నున్నారు. ఉచిత ఇసుక మెకానిజం-2024 ఏర్పాటు అయ్యేంత వరకు ఉచిత పాలసీని అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3200కోట్లు రుణానికి వ్యవసాయ,సహకార కార్పొరేషన్‌కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.పౌర సరఫరాలశాఖ రూ.2వేల కోట్లు రుణానికి ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రబీ సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి బకాయిపడ్డ రైతుల కోసం రూ.1000కోట్లు చెల్లించిన విషయం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రకృతి వ్యవసాయంలో అత్యంత ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు రావడంపట్ల మంత్రివర్గ సమావేశం అభినందన తెలిపింది. టేబుల్ అజెండాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారంలోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నెల రోజుల పనితీరుపై చర్చించారు.ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్‌లో ఉందని గ్రహించి మసులుకోవాలని మంత్రులకు కీలక సూచనలు చేసారు. హెచ్‌వోడిలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల,నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేసారు. తమ,తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందేనని స్పష్టం చేసారు. సమావేశంలో పలు అంశాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించారు.కీలకంగా కాలుష్యం, తరుణ వ్యాధులు,పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఆయన చేసిన పలు సూచనలతో సీఎం చంద్రబాబు,మంత్రిమండలి సహచరులు ఏకీభవించారు. మంత్రివర్గ సమావేశంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలపై చర్చను నిర్వహించారు.ఈ నెల 22వ తేది నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. మొత్తం 5 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశంపై మంత్రిమండలి కీలకంగా చర్చించింది.ఈ సమావేశాల్లో తొలిరోజున గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం అమరావతి,పోలవరం, ఇంధనం, ఆర్థికశాఖ,రెవెన్యూ,సహజవనరులు తది తరశాలపై విడుదల చేసిన ఏడు శ్వేత పత్రాలపైనా అసెంబ్లీలో చర్చించాలని మంత్రి మండలి సమా వేశం నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాల వ్యవధి ఈ నెలాఖరుకు ముగుస్తున్నందున,తిరిగి మరో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టాలా ? ఆర్డినెన్స్ ద్వారా పెట్టాలా ! అనే అంశంపైన మంత్రి మండలిలో కీలకంగా చర్చించారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన విధానాల్లో కీలకం ఇసుక పాలసీలో మంత్రులు, ఎంఎల్ఏలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.పంటల బీమా విషయంలో గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసగించిందని చంద్రబాబు ఆరోపిం చారు.ఈ అంశంపై కమిటీ వేస్తున్నందున రైతులందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రిమండలిలో చర్చజరిగింది.తండ్రి పౌరసరఫరా కార్పొరేషన్ చైర్మన్,కొడుకు ఎంఎల్ఏ,ఇంకో కొడుకు రైస్ మిల్లర్ల అసోషియేషన్ చైర్మన్ ఉన్నారని,ఈ ముగ్గురు కలిసి బియ్యం రీసైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేసారని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రిమండలి ప్రస్తావించారు. గనులు,భూకబ్జాల అంశంపై కమిటీ వేయాలనే అంశంపై మంత్రి మండలిలో చర్చ జరిగింది. ఆగస్టులో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ఇందుకు మంత్రిమండలి అంగీకరించింది. వచ్చే మంత్రిమండలి సమావేశానికి తాజా విధి, విధానాలతో రావాలని కేబినేట్‌లో నిర్ణయించారు.



అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబుకు రూ.రెండు లక్షల విరాళం అందిస్తున్న పెన్షనర్లు

# హస్తినలో ముఖ్యమంత్రి

>>వైసీపీ ప్రచారంచేసే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య గణన) ప్రారంభించామని చంద్రబాబ వెల్లడించారు.

**అమరావతి నిర్మాణానికి పెన్షనర్లు వితరణ**

ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు సీఎం చంద్రబాబును నేడు కలుసుకున్నారు. ఆయనకు తమ సంఘం తరపున అమరావతి నిర్మాణానికి రూ.,రెండు లక్షలను అందించారు. వారిని చంద్రబాబు అభినందించారు.రాష్ట్ర పునర్ నిర్మాణంలో తనకు అండగా నిలిచిన పెన్షనర్లు ఆయన ధన్యవాదాలు తెలిపారు,బృహత్తర కార్యక్రమం తలపెట్టిన చంద్రబాబుకు పెన్షనరులంతా ఎప్పుడు అండగా ఉంటా మన్నారు.తమ సమస్యలను పరిష్కరించాలని వారు సీఎం చంద్రబాబును అభ్యర్దించారు. పరిష్కరిస్తామని వారికి చంద్రబాబు వాగ్దానం చేసారు.

# మరో ఐదురోజులు వర్షసూచన


>> రాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. వర్షాలు కారణంగా తరుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ హెచ్చరిస్తోంది.అయితే పలు గ్రామాల్లోను,నగరాల్లోను స్దానిక సంస్దలు వానలతో మురుగుకాల్వలు పొంగడం,చెత్తాచెదారం రోడ్లపైకి పట్టించుకుని వచ్చినా పట్టించుకోవడంలేదు.ఎక్కడా చూసిన దోమలు,ఈగలు ముసురుకుని ఉంటున్నాయి.

# దోషులపై కఠిన చర్యలు

>> మాట మార్చడంతో ఆచూకీ లభించడం లేదు. గంజాయి, మద్యం, డ్రగ్స్ మత్తులో విచక్షణ కోల్పోయి అత్యాచారాలు చేస్తున్నారు. నిందితులపై తాము చెప్పినట్టే ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మద్యం మత్తులో ఆరు నెలల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తాం. మైనర్ల పట్ల ఎక్కువగా అత్యాచారాలు జరగడం బాధాకరం. ఇందుకు కారణమైన గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్ల వినియోగంపైనా దృష్టి పెట్టాలి. పాఠశాలల స్థాయి నుంచే పిల్లలకూ వాటి వినియోగంపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది ' అని హోం మంత్రి అనిత అన్నారు.

## భారత్ ఆర్థికవృద్ధి 7%

>> 2025లో 7.2శాతంగా ఉంటుందని వివరించింది. వార్షిక జిడిపి వృద్ధి 8శాతం నమోదుకావడం సుస్థిర అభివృద్ధికి నిదర్శనమని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ అన్నారు.



శివలింగంకు చుట్టుకున్న నాగదేవత

## శివలింగంపై నాగుపాము

**శ్రీశైలంప్రాజెక్టు,జులై16,ప్రభాతవార్త:** ఇల కైలాసంగా పేరొందిన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో శివుని లింగంపై నాగదేవత ప్రత్యక్ష దర్శనంతో శ్రీశైల మల్లన్న భక్తులు ఆధ్యాత్మికతతో మురిసారు.ఈ అరుదైన చిత్రం శ్రీశైలంలో పాతళగంగవెళ్లే రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయం వెనుక గల చంద్రలింగేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకుంది.ఈ ఆలయంలో ప్రతిరోజు భక్తులు పూజలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలోనే భక్తుల ఆలయంలోని స్వామివారి దర్శనంకు వెళ్లినప్పుడు చంద్రలింగానికి చుట్టుకోని నాగదేవత భక్తులకు దర్శనమిచ్చింది.ఈ దృశ్యాన్ని వీక్షించిన భక్తులు మల్లికారు్జనుని వద్దకు వాసుకి స్వయంగా వచ్చిందని పులకించారు.ఆ పరమ దేవదేవుని చెంతకు వస్తే తమకు ఇంతటి మహభాగ్యం దక్కడం ఎంతో అదృష్టంగా భక్తులు భావించి తమ చరవాణిల్లో బంధించుకున్నారు.ఈ నేపథ్యంలోనే విడియే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ నాగ దేవత చాల రోజుల నుండి ఇలా అదే శివలింగానికి చుట్టుకోని పలుమార్లు భక్తులకు దర్శనం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

>> ఆయనను నియమిస్తూ ఏపీ శాసనమండలి నోటిఫికేషన్ జారీ చేసింది. రామాచార్యులు రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రసన్న కుమార్‌ను నియమించింది. గతంలో ఆయన సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడిని కలుసుకున్నారు. స్పీకరుతో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు అంశాలపై చర్చించారు. నిష్పక్షపాతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్‌కు స్పీకరు సూచించారు.

## పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

>>చారు. న్యాయపరమైన చిక్కులను తొలగించి, సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీచేసేందుకు కసరత్తు చేపట్లాని అన్నారు. రాజీకయ ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూల్ క్యాలెండర్ తయారుచేసి, నిర్ణీత సమయంలో పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత అయిదేళ్లగా ప్రవేశాలు తగ్గిపోవటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేవారు. ఈ విషయమై సీరియస్‌గా దృష్టిసారించి, అడ్మిషన్ల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కోసుల వివరాలు తదితర అంశాలన్నింటినీ డ్యాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏమేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కళాశాలల ఎంపిక, రాష్ట్రంలోన శ్రీ పొట్టి శ్రీరాములు , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల ఏర్పాటు చేసే అంశాలపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్‌గౌర్, కాలేజ్ ఎడ్యుకేసన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జి చైర్మన్ రామ్మోహన్‌రావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బి.నవ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

>> హాజరయ్యారు. చిన్న పరిశ్రమలు శాఖలో అమలవుతున్నటువంటి కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలలు,వాటి పురోగతిపై వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు. వాటికి సంబంధించి శాఖ పరంగా ప్రభుత్వం దృష్టికి ఏ ఏ అంశాలను నివేదించాలో అధికారులు మంత్రిగారికి వివరించారు. ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ప్రోగ్రామ్ ప్రోగ్రాం పిఎంఈజీపీ ప్రోగ్రాం, క్రెడిట్ గ్యారంటీ పథకం, ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్స్, సీఎం విశ్వకర్మ మరియు ఎమ్మెస్ ఎం ఈ పార్కుల పురోగతి పై మంత్రివర్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధికారులకు వివిధ పథకాలపై తగిన సూచనలు అందించారు. ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలపై కూడా ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని వాటిపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి జి సుదర్శన బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎం శ్రీనివాసులు రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎం శ్రీనివాసరావు జాయింట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు వివిధ శాఖలు అధికారులు హాజరయ్యారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 925759
2nd Prize Rs.7000/- 91022
3rd Prize Rs.3500/-
06152 13775 22125 30153 32261
38396 57896 57956 64308 73066
4th Prize Rs.200/-
0065 0159 1071 1094 1926
3119 3673 4389 5535 8438
5th Prize Rs.100/-
0566 2315 3227 3241 5093
5778 6174 6271 8774 9202
6th Prize Rs.50/-
0080 1866 3326 4888 6946 8567
0424 1912 3411 4998 7010 8597
0466 2091 3416 5020 7076 8732
0504 2160 3440 5347 7223 8794
0713 2227 3636 5435 7335 8872
1122 2238 3643 5459 7399 8898
1165 2453 3702 5500 7443 9102
1259 2539 3958 5647 7636 9127
1283 2654 4039 5744 7639 9183
1354 2693 4222 5747 7642 9361
1457 2694 4238 5770 7725 9569
1494 2941 4447 5996 7798 9751
1553 3148 4465 6032 8076 9912
1563 3195 4477 6281 8361 9920
1629 3199 4580 6500 8390 9991
1767 3209 4644 6833 8513
1807 3272 4761 6849 8540

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 341002
2nd Prize Rs.7000/- 60179
3rd Prize Rs.3500/-
13372 27664 38515 52082 57281
72660 85143 92906 94327 95382
4th Prize Rs.200/-
0843 1918 4071 4126 5031
5819 6441 7276 8725 8887
5th Prize Rs.100/-
0231 0816 1940 3949 6559
7261 8346 8998 9094 9464
6th Prize Rs.50/-
0006 1336 3535 5461 7041 8536
0094 1500 3566 5463 7071 8538
0141 1618 3843 5474 7114 8684
0148 1619 3910 5848 7424 8698
0266 1710 4043 5872 7437 8715
0403 1848 4095 5909 7641 8803
0587 1877 4201 5910 7842 9053
0646 1946 4455 6014 7854 9104
0652 2182 4683 6058 7919 9480
0662 2738 4785 6108 7952 9497
0688 2772 4869 6395 8060 9548
0689 2825 5012 6492 8226 9595
0778 3073 5090 6530 8258 9692
0896 3207 5133 6633 8407 9824
0982 3402 5218 6743 8464 9915
1121 3421 5303 6806 8490
1181 3485 5361 6928 8510

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 215927
2nd Prize Rs.7000/- 38676
3rd Prize Rs.3500/-
15807 20205 41227 45155 47520
52586 60073 64167 67238 90897
4th Prize Rs.200/-
0232 1399 2028 4892 5331
6247 7343 8474 9131 9441
5th Prize Rs.100/-
0099 1022 1619 2656 3414
3644 4161 4179 4354 4906
6th Prize Rs.50/-
0057 1589 3369 6021 7230 8970
0131 1671 3802 6070 7288 8989
0136 1728 3945 6122 7488 9177
0225 1743 3978 6454 7615 9295
0384 1867 4032 6555 7680 9304
0473 1966 4563 6650 7780 9390
0510 2116 4754 6653 7820 9416
0568 2269 4762 6664 7927 9439
0681 2294 4847 6680 7942 9518
0758 2435 5075 6939 8167 9752
0822 2628 5115 7003 8366 9764
0884 2648 5120 7005 8368 9834
0964 2683 5487 7062 8605 9887
1120 2872 5699 7069 8815 9929
1194 2927 5772 7129 8822 9964
1345 2952 5943 7135 8842
1445 3074 6018 7155 8891

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 819325
2nd Prize Rs.7000/- 77548
3rd Prize Rs.3500/-
52492 55669 56926 60226 68267
74758 85672 96106 97769 99842
4th Prize Rs.200/-
0428 2974 3759 4131 5402
5673 5932 6229 7393 8919
5th Prize Rs.100/-
1553 1647 1984 2669 4074
4325 5781 6500 9053 9448
6th Prize Rs.50/-
0001 1524 3246 5368 6974 8637
0066 1607 3386 5497 7086 8702
0145 1730 3423 5631 7238 8708
0186 2007 3471 5694 7370 8769
0207 2038 3666 5823 7398 8961
0338 2075 3699 5883 7399 9101
0674 2216 3805 6024 7489 9446
0692 2456 3990 6044 7513 9479
0805 2639 4263 6092 7592 9562
0817 2785 4264 6240 7643 9657
0983 2885 4306 6246 7736 9819
1015 2920 4394 6439 7767 9828
1059 2924 4470 6483 7861 9836
1110 2987 4698 6569 7995 9850
1209 2989 4972 6647 8437 9955
1424 3148 5276 6778 8545
1441 3189 5321 6914 8561

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 89457
3rd Prize Rs.3500/-
03088 06271 24566 28761 30870
33359 38882 40346 46981 47743
4th Prize Rs.200/-
0838 2542 2765 4067 4902
5673 8529 8770 9366 9978
5th Prize Rs.100/-
0803 2346 4104 5040 6762
7674 7994 8273 8934 9500
6th Prize Rs.50/-
0066 1658 3615 5370 7012 8605
0106 1715 3884 5488 7018 8691
0142 1930 4110 5513 7054 8727
0220 1990 4114 5679 7060 8810
0363 2153 4235 5683 7082 8819
0484 2214 4324 5817 7177 8895
0586 2379 4326 5966 7182 9060
0644 2410 4328 6112 7215 9097
0664 2739 4405 6217 7433 9347
0771 2804 4439 6275 7439 9449
0847 2817 4468 6363 7451 9456
0860 2868 4614 6489 7720 9518
0885 2924 4624 6574 8082 9529
1099 3114 4705 6601 8133 9639
1133 3301 4944 6670 8406 9877
1526 3307 5098 6817 8417
1655 3384 5367 6961 8554

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927143
2nd Prize Rs.7000/- 73848
3rd Prize Rs.3500/-
01394 03851 14042 20360 21370
49244 54994 59197 61632 67922
4th Prize Rs.200/-
0957 1345 4666 5193 6310
7012 8012 8578 9273 9588
5th Prize Rs.100/-
2696 3202 4328 6258 6635
8321 8816 8835 8897 9028
6th Prize Rs.50/-
0200 1937 3958 6082 7848 9046
0492 2173 4012 6246 7942 9070
0596 2209 4044 6265 7953 9143
0615 2268 4357 6303 7980 9148
0674 2595 4395 6447 8043 9195
0769 2634 4417 6687 8136 9267
0970 2952 4440 6735 8357 9283
1005 2991 4568 6774 8474 9450
1075 2997 4786 6800 8490 9578
1083 3117 4789 6874 8524 9593
1271 3233 4844 7272 8567 9700
1508 3268 5231 7449 8670 9793
1524 3308 5313 7526 8776 9802
1582 3553 5699 7545 8798 9856
1663 3623 5726 7567 8898 9970
1733 3922 5824 7753 9004
1797 3950 6055 7821 9029

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 629879
2nd Prize Rs.7000/- 42865
3rd Prize Rs.3500/-
26973 33388 45647 47590 49452
56841 60594 76949 78740 96617
4th Prize Rs.200/-
0317 1834 3179 3530 4387
4426 4465 5907 7713 9564
5th Prize Rs.100/-
0134 2003 2534 4679 6508
6970 7671 8380 9125 9361
6th Prize Rs.50/-
0060 1483 3365 5428 6730 8518
0265 1492 3394 5449 6744 8565
0312 1658 3521 5653 6754 8631
0385 1743 3712 5757 6842 8705
0413 1798 3769 5807 6999 8793
0601 2087 3865 5824 7526 8815
0828 2112 3978 5890 7539 8831
0867 2327 4058 5969 7551 8860
0914 2829 4297 6070 7574 8872
0999 3013 4334 6072 7583 9064
1009 3020 4377 6116 7605 9118
1062 3134 4614 6117 7647 9156
1102 3198 4669 6199 7674 9418
1245 3219 4779 6413 7737 9557
1257 3284 5056 6483 8247 9946
1286 3291 5157 6530 8398
1411 3306 5193 6546 8515

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 234830
2nd Prize Rs.7000/- 75670
3rd Prize Rs.3500/-
12624 30172 31140 34073 44916
50995 54501 61055 81999 90700
4th Prize Rs.200/-
0934 1310 1455 3224 4691
6726 7125 7237 7484 9926
5th Prize Rs.100/-
0085 0582 0920 1608 3852
3919 4679 4769 6127 7510
6th Prize Rs.50/-
0079 1213 2909 4963 6424 8684
0092 1226 3263 5152 6485 8691
0110 1482 3339 5310 6488 8873
0133 1654 3603 5352 7174 8939
0153 1799 4035 5392 7263 9024
0326 1843 4053 5393 7377 9136
0419 1980 4108 5412 7637 9141
0446 2009 4242 5455 7786 9418
0462 2040 4262 5499 8089 9533
0463 2276 4321 5626 8202 9719
0477 2349 4584 5636 8208 9786
0530 2387 4607 5995 8246 9812
0638 2508 4687 6134 8303 9840
0717 2567 4728 6145 8432 9862
0986 2675 4868 6170 8597 9880
1125 2764 4923 6284 8628
1197 2901 4957 6339 8654

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 351625
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16633 27273 27815 49182 49622
49949 62272 73865 84480 95620
4th Prize Rs.200/-
0540 0596 0737 3567 6087
6108 6972 7227 7937 8138
5th Prize Rs.100/-
0909 1468 4207 4440 5781
7489 8832 8924 9752 9906
6th Prize Rs.50/-
0060 1665 2932 4834 6052 7976
0071 1669 2981 4854 6058 8036
0120 1701 3067 4858 6127 8082
0164 1946 3558 4920 6129 8508
0302 1970 3767 5081 6162 8703
0331 1974 3872 5181 6228 8786
0466 2147 3873 5259 6232 8842
0770 2228 4051 5291 6349 8993
0809 2332 4054 5309 6420 9008
0838 2370 4449 5361 6466 9088
0957 2446 4497 5401 6874 9303
1013 2580 4504 5545 7185 9480
1096 2672 4651 5648 7310 9677
1183 2674 4661 5823 7467 9687
1220 2744 4751 5836 7574 9734
1305 2760 4758 5887 7622
1502 2929 4808 5921 7726

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 237478
2nd Prize Rs.7000/- 94179
3rd Prize Rs.3500/-
15601 26611 37735 48491 59438
61354 61864 72351 83548 83866
4th Prize Rs.200/-
1280 2517 2689 3440 5189
5812 6015 6497 7258 7986
5th Prize Rs.100/-
0027 0585 1406 2013 5333
5914 7431 7879 9465 9740
6th Prize Rs.50/-
0058 1759 3504 5772 7697 8522
0096 1770 3763 5841 7716 8572
0225 1898 4315 5859 7864 8698
0244 1981 4330 6044 8021 8700
0718 2037 4348 6416 8140 8818
0889 2040 4513 6473 8219 9108
0923 2194 4559 6500 8295 9281
0947 2291 4597 6778 8317 9333
0982 2379 4787 7035 8359 9344
1016 2385 4830 7062 8413 9626
1035 2574 4996 7111 8450 9761
1176 2616 5037 7188 8462 9806
1219 2860 5071 7290 8472 9812
1331 2870 5267 7425 8476 9850
1658 3094 5355 7470 8487 9969
1673 3253 5658 7540 8489
1745 3399 5701 7671 8519

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:16/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 371685
2nd Prize Rs.1000000/- 224570
3rd Prize Rs.7000/- 31700
4th Prize Rs.3500/-
03708 15928 29744 32636 37435
44229 68290 74033 90575 97476
5th Prize Rs.200/-
0727 0952 2662 3784 6294
6537 7467 8019 8949 9293
6th Prize Rs.100/-
0474 2188 2218 2708 2776
3305 3659 5594 7738 8038
7th Prize Rs.50/-
089 127 274 301 465
510 630 741 826 922
8st Prize Rs.100000/- 371685
9st Prize Rs. 50000/- 71685
10st Prize Rs. 30000/- 1685
11st Prize Rs. 1000/- 685
12st Prize Rs. 100/- 85
13st Prize Rs. 10/- 5

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 743244
2nd Prize Rs.1000000/- 663988
3rd Prize Rs.7000/- 14406
4th Prize Rs.3500/-
05590 14221 22245 23411 31861
33794 44698 88012 95230 96982
5th Prize Rs.200/-
0877 2173 5336 5504 5529
7799 8046 8765 9749 9808
6th Prize Rs.100/-
0038 0451 2486 4723 5434
5622 6946 7149 8080 8408
7th Prize Rs.50/-
060 196 293 347 465
520 634 766 840 900
8st Prize Rs.100000/- 743244
9st Prize Rs. 50000/- 43244
10st Prize Rs. 30000/- 3244
11st Prize Rs. 1000/- 244
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4


## శ్రీశైలం,సాగర్‌నుంచి నీరు విడుదల

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల కోసం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం,సాగర్‌లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణా,ఏపీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఏపీకి 4,500ల టీఎంసీలు. తెలంగాణాకు 5,414 టీఎంసీల నీటిని కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్ హౌసెస్ ద్వారానే నీరు విడుదల చేయాలని బోర్డు పేర్కొంది. బుధవారం నుంచి నీటి విడుదల కృష్ణానదీ యాజమాన్య బోర్డు అనుమతినిచ్చింది. మంచినీటి అవసరాలకే ఈ వాటర్‌ను వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

## సీఎంఒ చీఫ్ సెక్యూరిటీ అధికారిగా డీఎస్పీ యశ్వంత్ నియామకం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌ను ప్రభుత్వం నియమించింది. సార్వత్రిక ఎన్నికల ముందు జమ్మలమడుగు డీఎస్పీగా యశ్వంత్ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల నిక్కచ్చి జరిపారని యశ్వంత్‌పేరు పొందారు. నిజాయితీగా విధులు నిర్వహించడంతో ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.యశ్వంత్‌కు డీఎస్పీగా పలు ప్రాంతాల్లో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.పూత్తురు డీఎస్పీగా పనిచేసిన సమయంలో ఎర్రచందనం స్మగర్లను చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసారు.రాష్ట్రంలో సమస్యాత్మకంగా పేరొందిన జమ్మలమడుగు సబ్ డివిజన్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు.దీంతో ఆయన పోలీసు ఉన్నతాధికారులు నుండి ప్రశంసలు అందుకున్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా తన కార్యాలయం అంతరంగిక ముఖ్యరక్షణాధికారిగా డీఎస్పీ యశ్వంత్‌ను నియమించాలని డీజీపిని కోరినట్లు ప్రచారం జరుగుతుంది.

## నీట్ యుజి పేపర్ లీక్ కేసు.. మరో ఇద్దరిని అరెస్టు చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, జూలై 16:** దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్, బిడిఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యుజి 2024 పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. ఇప్పటికే కేసుతో సంబంధం ఉన్న పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో ఇద్దరిని సిబిఐ అరెస్టు చేసింది.

## రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం దిశలో ప్రణాళిక

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానికి జాతీయ రహదారిని అనుసంధానం చేయాలని సీఆర్డీఏ(క్రడా) కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు ప్రభుత్వం కుడా సమ్మతించింది. జాతీయరహదారితో సీడ్ యాక్సిస్ రోడ్డు తరహాలో మరో రెండు రోడ్ల నిర్మాణానికి సీఆర్డీఏ ప్రణాళికలు రూపొందిస్తుంది. ప్రస్తుతం ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డుతో అదనంగా రాజధానిలోని ఈ -11,ఈ-13 రోడ్లను కుడా 16వ జాతీయ రహదారికి లింక్ చేసేలా చర్యలు తీసుకుంటుంది. ఈ రెండు రోడ్లను చెన్నయి- కోల్‌కత్తా జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా ప్లాన్లు చేస్తోంది.మంగళగిరి ఎయిమ్స్ కోసం అబివృద్ది చేసిన రోడ్ల మాదిరిగా కొండ అంచు నుంచి రహదారిని నిర్మించేలా సీఆర్డీఏ ప్రణాళిక సిద్దం చేస్తోంది.

## 21న పార్లమెంటు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,జూలై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష నేతగా ఎంపి రాహుల్‌గాంధీ మొట్టమొదటిసారిగా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అన్ని పార్టీల నేతలను ఆయన కలుసుకునేందుకు ఇదొక అవకాశం అని పార్టీ భావిస్తోంది. ఈనెల 22వ తేదీనుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలుప్రారంభం అవుతాయి. ఆగస్టు 12వ తేదీ ముగుస్తాయి. కేంద్ర బడ్జెట్‌ను ఈనెల 23వ తేదీ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులోప్రవేశపెడతారు. అలాగే 21వ తేదీని పార్టీ అమరవీరుల దినోత్సవంగా కూడా పాటిస్తోంది. 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులను 1993జులై 21వ తేదీ కోల్‌కత్తా పోలీసులు కాల్పుల్లో మరణించారు. రాష్ట్ర సచివాలయం రైటర్స్ బిల్డింగ్స్‌కు మార్చ్‌గా వెళుతున్న సందర్భంగా ఈ కాల్పులుజరిగాయి. సిపిఎం ఆధ్వర్యంలోని వామపక్ష ఫ్రంట్ ఆనాడు అధికారంలో ఉంది. మమతా బెనర్జీ ఆనాడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.9.03
అనూరాధా రా.3.12
వర్జ్యం ఉ.6.23-8.03
దు.ఉ.11.55-12.47
శుభసమయం : ఉ.9.00-9.30,
సా.5.30-6.20
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు. ప్రముఖుల కలయిక.

**వృషభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆప్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందును.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు అందుతాయి. పనుల్లో పురోగతి సాధిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**తుల :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు కొత్త అవకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. తగాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-7Pg3exHMNWJQEKT.qxd:17-7Pg3exHMNWJQEKT.qxd 01/01/01 6:10 AM Page 1



## సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 16 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06533 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19న, శుక్రవారం రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, శనివారం ఉదయం 7:45 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 20న శనివారం ఉదయం 9:30 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి, అదే రోజు 8:30 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో యలహాకం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయంరోడ్, రాయచూర్, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఉగ్రవాదుల దాడిలో సంతబొమ్మాళి మండల వాసి మృతి



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జులై 16 ప్రభాతవార్త** జమ్మూ కాశ్మీర్‌లో దోడా జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో చెట్లతాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ (25) జవాన్ వీరమరణం పొందారు. మృతుడు రాజేష్‌కు తల్లి దండ్రులు పార్వతి, చిట్టివాడు, డిగ్రీ పూర్తి చేసిన తమ్ముడు మధుసూదనరావు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే రాజేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దేశ రక్షణ కోసం ఉగ్రవాదుల కాల్పులలో హోరాహోరీగా పోరాడి అసువులు బాసిన రాజేష్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే చెట్లతాండ్ర పంచాయతీ సర్పంచ్ పంగ అసిరినాయుడు రాజేష్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాడ సానుభూతి తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టెక్కలి నియోజక వర్గంలో నందిగాం మండలానికి చెందిన సనపల జగదీశ్వరరావు రాజేష్ కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎసిబి దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు!

- సాంకేతికతను వినియోగించుకొని నేరుగా ఖాతాల్లోకి లంచం డబ్బుల మళ్లింపులు
- అవినీతిపై ఎబిసి అధికారులు సుమోటాగా స్పందించి దాడులు చేయాలంటున్న ప్రజలు

**ఉరవకొండ, జులై 16 ప్రభాతవార్త** అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడిచేసి (ఏసీబీ) వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఉరవకొండ ప్రాంతంలోని అవినీతి అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ప్రతి పనికీ ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్న కొందరు అధికారులకు ఏసీబీ భయం పట్టుకుంది. తమపైన ఎవరైనా పిర్యాదు చేస్తారేమోనని, ఇదివరకే చేశారమోనని లోలోన మదనపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు అవినీతి అధికారులు మాత్రం ఏసీబీ అధికారులు తమను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి వీలు లేనివిధంగా జాగ్రత్తలను ముమ్మరం చేసినట్లు సమాచారం. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అధికారులు దాన్ని ఆసరాగా చేసుకొని తమ చేతికి అవినీతి మరకలు అంటకుండా జాగ్రత్తగా లక్షలాది రూపాయలను అక్రమంగా సంపాదించుకొంటున్నట్లు తెలుస్తోంది. పని చేయడం కోసం లంచాన్ని కార్యాలయంలోని కిందస్థాయి సిబ్బందితో డిమాండ్ చేయించి వారి ద్వారానే మొత్తం లావాదేవీలు జరిపి చేతులు దులుపుకొంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా ఏసీబీ అధికారులు దాడులు చేసినా మాకేమీ సంబంధంలేదని నెపాన్ని సిబ్బందిపై నెట్టేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. లంచం డబ్బును నేరుగా తీసుకోకుండా డిజిటల్ మనీగా వివిధ అకౌంట్లకు జమ చేయించడం ఇటీవలి కాలంలో అధికమైందని తెలుస్తోంది. వజ్రకరూరు తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న క్రమంలో లంచం డబ్బులు ఫోన్ పే ద్వారా సన్నిహితుడి ఖాతాకు మళ్లించుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. నిత్యం ప్రజలతో సంబంధాలు కల్గిన విద్యుత్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పోలీస్ తదితర కార్యాలయాల్లో లంచావతారాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన కొన్ని కార్యాలయాల్లో సీజన్లకు తగ్గట్టు కొందరు అధికారుల వసూళ్ళు కొనసాగుతున్నట్లు సమాచారం. కొందరు అధికారులు లంచం డబ్బుల వసూళ్ళకు కిందిస్థాయి సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ది ్వతీయ, తృతీయ శ్రేణి నాయకులను మధ్య వర్తులుగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ ప్రాంతంలో పనిచేసిన, పని చేస్తున్నటు వంటి అధికారులు బినామీల పేరుతో కోట్లాది రూపాయల ఆస్తులను కూడగట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు ఉరవకొండ ప్రాంతంలో నిర్వహించిన దాడులను ఒకసారి పరిశీలిస్తే బాధితులు పిర్యాదులకు మాత్రమే స్పందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ ఆస్తులు, కోట్లాది రూపాయలు విలువచేసే భూములు, సహజ వనరులు ఇసుక, మట్టి, ఖనిజ సందప దోపిడీలకు గురవుతున్నాయని పత్రికల్లో కథనాలు వచ్చినపుడు వాటిని సుమోటోగా తీసుకొని లోతుగా విచారించి అవినీతి అధికారులను పట్టుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. కొందరు అవినీతి అధికారులు ఏసీబీ కదలికపై కూడా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారంటే వారి నెట్‌వర్క్ ఎంతవరకు ఉందో అర్థమవుతోంది. అవినీతి అధికారులు చట్టబద్ధంగా చేయాల్సి న పనులు చేయడానికి కూడా డబ్బులివ్వాలని పీడిస్తున్నా ఎవరికి పిర్యాదు చేయాలో, ఏసీబీ అధికారులను ఎలా సంప్రదించాలో తెలియని సామాన్యులు గత్యంతరంలేని పరిస్థితుల్లో వారడిగిన డబ్బులను ముట్టజెప్పి పనులు చేయించు కొంటున్నారు.

# రేపు శ్రీవారి ఆర్జితసేవా టిక్కెట్లు, అక్టోబర్ కోటా విడుదల

- 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు,23న అంగప్రదక్షణ

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా ,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించిఆన్‌లైన్‌లో 18వతేదీ గురువారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. 20వతేదీ ఉదయం 10గంటల నుండి22వతేదీ సోమవారం మధ్యాహ్నం 12గంటల లోపుసొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి భక్తులు అన్ని రకాల ఆర్జిత సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో"హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎ పి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది.

**- ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు నగదు చెల్లించి టిక్కెట్లు ఖరారుచేసుకోవాలి. గృహస్థులకు ఎస్‌ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను భక్తులు ఈనెల 22వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు గృహస్థభక్తులు బుక్‌చేసుకోవచ్చు. వర్చువల్ సేవా టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. 23న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, ఉదయం 11గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టిక్కెట్లు, గదుల కోటాను విడుదల చేస్తారు. 23న మధ్యాహ్నం 3గంటలకు దివ్యాంగులు ,వృద్ధుల దర్శనం టిక్కెట్ల కోటాను విడుదల చేస్తారు.24వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల కోటా విడుదలవుతుంది. ఇక అక్టోబర్ నెలకు సంబంధించి శ్రీవారిసేవా కోటా, నవనీతసేవ, పరకామణి సేవ టోకెన్ల కోటాను 27వతేదీ ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు,పరకామణి సేవమధ్యాహ్నం 1గంటకు విడుదల చేస్తారు.

## వైద్య పరీక్షల అనంతరంకర్నూలు ఎసిబి కోర్టుకు తహశీల్దార్

- కార్యాలయంతోపాటు నంద్యాలలో తహశీల్దార్ ఇంట్లోనూ సోదాలు



తహశీల్దార్ మహమ్మద్ రఫీను వైద్య పరీక్షల నిమిత్తం తరలిస్తున్న ఏసీబీ అధికారుల బృందం

**ఉరవకొండ, జులై 16 ప్రభాతవార్త** మ్యుటేషన్ కోసం 65వేల రూపాయలు లంచం తీసుకొంటూ పట్టుబడిన వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీను ఏసీబీ అధికారులు మంగళవారం కర్నూల్ ఏసీబీ కోర్టుకు తరలించారు. సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి నేతృత్వంలోని బృందం రాత్రంగా కార్యాలయంలో ఉండి ఉదయాన్నే మరోమారు తనిఖీలు నిర్వహించారు. మార్టిగేజ్, రిజిస్ట్రేషన్ చేసిన రైతు ఆదినారాయణరెడ్డిను పిలిపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు సమాచారం. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్‌కు వచ్చిన దరఖాస్తులు, ఇతరత్రా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తహశీల్దార్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించి తిరిగి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని మధ్యాన్నం ఏసీబీ కోర్టులో హాజరుపర్చడానికి కర్నూల్‌కు తరలించారు. కాగా లంచం తీసుకొంటూ ఏసీబీకు పట్టుబడిన తహశీల్దార్ మహమ్మద్ రఫీకు చెందిన నంద్యాలలోగల నివాసగృహంలోనూ ఏబీసీ అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం.

## ఘనంగా ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటం ఆవిష్కరణ



**తోటపల్లిగూడూరు,(నెల్లూరు) జులై 16, ప్రభాతవార్త** ప్రముఖ కవి అంతర్జాతీయ కీర్తి గడించిన గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటాన్ని తోటపల్లి గూడూరు గ్రంథాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కుమార్ రాజా ఈ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఉపన్యసించారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ చిత్రపటాన్ని వారికి అందజేసారు. అనంతరం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ స్వగ్రామమైన తోటపల్లి గూడూరులో వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం అరుదైన సంఘటన అని అన్నారు. అంతే కాకుండా గ్రంథాలయంకు శేషేంద్ర పేరు పెట్టేందుకు కూడా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని రచయితలు దాదాపు 150 పుస్తకాలు గ్రంథాలయంకి బహుమానంగా అందజేయడం కూడా అభినందనీయమన్నారు. పలమనేరు బాలాజీ మాట్లాడుతూ ప్రఖ్యాతి గాంచిన శేషేంద్ర స్వగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వ హించడం చాలా ఆనంద దాయకమన్నారు. ఇలాగే వారి సాహిత్యాన్ని కూడా ప్రజల్లోకి, ముఖ్యంగా యువకు తీసుకెళ్లేందుకు జిల్లా రచం ుతలు కృషి చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు తోటపల్లి గూడూరు ఎంపిడిఓ పలమనేరు బాలాజీతో పాటు కవులు ఈతకోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ, గోవిందరాజులు సుభద్రాదేవి, పెరుగు రామకృష్ణ, అవ్వారు శ్రీధర్ బాబు, పాయసం సుబ్రమణ్యం, గుండాల నరేంద్ర బాబు, బి. శ్రీమన్నారాయణ టేకుమళ్ళ వెంకటప్పయ్య, గ్రంథాలయం అధికారి మానస, శేషేంద్ర శర్మ, కుటుంబ సభ్యులు గుంటూరు సుబ్రమణ్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సమాధిని సందర్శించిన పలువురు ఎమ్మెల్యేలు


**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ షమాధి నాగపూర్‌లో ఉంది. అంబేద్కర్ సమాధిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా మీ దయ వల్లే మేము రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా ఉన్నావ ంటే మీరు పెట్టిన బిక్ష అని అభిప్రాయపడ్డారు. బడుగు బలమీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి దళితులుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఉన్నారంటే ఆ రోజు అంబేద్కర్ చేసిన కృషి అని చెబుతూ అంబేద్కర్ సమాధిని సందర్శించారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు



తంగిరాల సౌమ్యను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

**విజయవాడ, జులై 16, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగస్తులు తమ కార్యాలయంలో నందిగామ శాసనసభ్యు రాలు తంగిరాల సౌమ్యను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగస్తులకు ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి విశ్రాంతి ఉద్యోగులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెచ్చ ఉమా మహేశ్వర గుప్తా అధ్యక్షతన సభ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానని విశ్రాంతి ఉద్యోగస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు నీల కంఠయ్య నంది గామ ఎమ్మెల్యే స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ ఔన్నత్యం గురించి సభలో వక్తలు ప్రస్తావిస్తూ. ఆయన స్ఫూర్తి దిశలో సౌమ్య వ్యవహరిం చాలని వక్తలు కోరారు. గతంలో ఆమె ఎం ఎల్ఏగా చేసిన అభివృద్ధిని ప్రజలు మరచి పోలేద న్నారు. ఎంతో ధైర్యం తో ఆమె పదవి లేకున్నా, విపక్షంలో ఉండి, ప్రజాసమస్యల కోసం గత అయి దేళ్ళుగా చేసిన కృషి మరువలేని దన్నారు. అంతర్జాతీయ హోమియో వైద్యనిపుణులు, సాహిత్యాభిలాషి డాక్టర్ కాపా భానుప్రసాద్,సుప్రసిద్ధ రచయిత, చారిత్రక పరిశోధకుడు డాక్టర్ లగడపాటి సంగయ్యతో పాటు సంఘ కార్యదర్శి కె వి ఎస్ ప్రసాద్, మండాది వెంకటేశ్వరరావు కామసాని సత్యవతి నందిగామ తొలి మహిళా సర్పంచి శాఖమూరి స్వర్ణలత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంత్రి అనగానిని కలిసిన భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జయలక్ష్మి

## మంత్రి అనగానిని కలిసిన అధికారులు

**విజయవాడ.జులై 16,ప్రభాతవార్తప్రతినిధి:** రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో మంగళవారం భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సిసిఎల్‌ఎ) జి.జయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.భూ చట్టాల అమలు తీరుపై జయలక్ష్మితో ఆయన చర్చించారు. ఆమెకు పలు సూచనలు, సలహాలు మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఇచ్చారు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌లు కలుసుకుని అభినందించారు.

# తిరుమల సమాచారం

## కన్నులపండువగా సాగిన పురుషోత్తముని పుష్పపల్లకీసేవ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే నిలువుదోపిడీ మొక్కులేకాదు.....గోవింద నామస్మరణంతోబాటు సువాసనల పుష్పాలు అంటే మహాప్రీతి. అలాంటిది ఆణివార ఆస్థానం రోజు వార్షిక ఆదాయం లెక్కలు చూసుకున్న తరువాత సాయంత్రం చల్లటిగాలులు వీస్తుండగా శ్రీదేవిభూదేవి సమేతుడై మలయప్పస్వామి విశేషాభరణాల అలంకృతుడై వాహనమండపం వద్దనుండి పుష్పపల్లకిని అధిరోహించారు. మంగళవారం సాయంత్రం రకరకాల సువాసనల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పపల్లకిపై ఉభయ దేవేరులతో స్వామివారిని వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకులు, జీయంగార్లు భక్తుల గోవిందనామస్మరణల నడుమ కర్పూర హారతులిచ్చారు. అక్కడ నుండి చల్లటిగాలులు వీస్తుండగా మలయప్పస్వామి దేవేరులతో కలసి ఆలయం ముందుకు వచ్చి సర్కార్ హారతిని అందుకున్నారు. అక్కడ నుండి భక్తులు పుష్పపల్లకిని లాగుతుండగా ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. తనను శరణుజొచ్చిన భక్తులకు తాను ఎల్లవేళలా తోడుంటానని వరదహస్తం చూపుతూ కర్పూర హారతులు అందుకున్నారు.

మాఢవీధుల్లో ఊరేగిన పుష్పపల్లకి అనంతరం వాహనమండపం వద్దకు చేరుకుంది. ఆణివార ఆస్థానాన స్వామివారి వాహనసేవ వీక్షణం వేయికళ్ళం ుునా చాలవన్నట్లు అనుభూతి మిగిలింది. పుష్పపల్లకి ముందు శ్రీమహావిష్ణువు, మహా లక్ష్మి, దశావతారాలు అలంకరణలు పుష్పాలతో రూపుదిద్దారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణు గోపాలదీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్‌రెడ్డి, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్నకు శ్రీరంగం నుండి పట్టువస్త్రాలు

- తమిళనాడు ఆలయ అధికారులు సమర్పణ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** సౌరమానాన్ని అనుసరించి తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరిరోజు నిర్వహించే కొలువుకావడంతో ఆణివార ఆస్థానంగా పేరు వచ్చింది. ఈ సందర్భంగా తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా జరిపించే ఈ ఆస్థానం రోజు తమిళనాడు శ్రీరంగం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం రంగనాథస్వామి నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం తమిళనాడు దేవాదాయశాఖా మంత్రి శేఖర్‌బాబు, ప్రభుత్వ దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మారియప్పన్ ఆరు పట్టువస్త్రాలను భక్తితో తీసుకువచ్చారు. తిరుమలలోని పెద్దజీయం స్వామి మఠంలో ఉంచి ఈ సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ పెద్దజీయం గారికి పట్టువస్త్రాలను అందజేయడంతో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, జీయంగార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమ ర్పించారు. అనంతరం ఆస్థానం ముగియ డంతో తమిళనాడు దేవాదాయశాఖ అధి కారులకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బియ్యపుదక్షిణతో వడ్డీకాసుల స్వామికి 'నిత్యైశ్వర్యోభవ:'ఆశీర్వాదం

- వేదోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతి ఏటా సౌరమానం దక్షిణాయన పుణ్యకాలంలో "ఆణివార ఆస్థానం"పర్వదినాన్ని మంగళవారం తిరుమల ఆలయంలో వేదోక్తంగా నిర్వహించారు. సహజంగానే భక్తులు, ఆలయ అర్చకులు, అధికారులు తమ కోరికలు నెరవేరాలని దేవదేవుడిని వేడుకుని ఆశీస్సులందు కోవడం పరిపాటి. అయితే ఈ ఆణివార ఆస్థానంలో జీయంగార్లు, ఆలయ అర్చకులు పరివట్టం (చిన్న పట్టుగుడ్డ)కట్టు కుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యై శ్వర్యోభవ:"అని ఆశీ ర్వాదించారు. ఆ తరువాత పెద జీయంగారికి, చిన్నజీయంగారికి ,టిటిడి తరపున ఇఒ జె.శ్యామలరావుకు "లచ్చన"తాళపు చెవిగుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. రూపాయి హారతి, చందనం .తాంబూలం,తీర్థం శఠారి మర్యాదలు చేసిన తరువాత తాళపుచెవి గుత్తిని మూలవిరాట్టు వేంకటేశ్వరస్వామి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

**-శాస్త్రోక్తంగా పట్టువస్త్రాలు సమర్పణ:** ఆణివార ఆస్థానం సందర్భంగా మంగళవారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు స్వామివారి ఆలయంలో బంగారువాకిలి ముందు ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో శ్రీదేవిభూదేవితో కలసి మలయప్పస్వామిని గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరోపీఠంపై స్వామివారి సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులను దక్షిణాభిముఖంగా కొలువుదీర్చారు. ఆతరువాత ఆనందనిలయంలోని మూల విరాట్టుకు, బంగారువాకిలిలో వేంచేపుచేసిన ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, ప్రసాదాలు నివేదించారు. పెద్దజీయర్‌స్వామి వెండితట్టలో ఆరు పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోనికి చేరుకున్నారు. నాలుగు పట్టు వస్త్రాలను మూల విరాట్టుకు అలం కరించారు. ఒకటి మలయప్ప స్వామికి, మరొకటి విశ్వక్సేనులకు అలం కరించారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయాన పుణ్యకాలంలో కర్కాట సంక్రాంతిన ఈ ఉత్సవాన్ని నిర్వహించేవారు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు ఆణివార ఆస్థానం రోజు టిటిడి ఆలయ ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టిటిడి ధర్మకర్తలమండలి ఏర్పాటైన తరువాత మార్చి-ఏప్రిల్ మాసంలో ఈ వార్షిక లెక్కలు ప్రారంభమవుతున్నాయి.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. మంచేదో చెడేదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెరగాలి. సభ్యతా సంస్కారం వృద్ధి చెందాలి. కానీ దురదృష్టవశాత్తు ఇందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. జరిగిన జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళల రక్షణ కొరకు పాలకులెన్ని చట్టాలు చేసినా, మరెన్ని నిబంధనలు విధించినా ఎంతమంది అధికారులను నియమించినా, నేరస్తులపై చర్యలు తీసుకొని కోర్టుల ముందునిలబెట్టి రుజువులు చేసి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడమే ఒక కారణం కాగా మద్యం మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. భార్యను మద్యంమత్తులో మట్టుపెట్టిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముక్కుపచ్చలారని పసికందులను కామంతో కళ్లుమూసుకుపోయి అత్యాచారానికి పాల్పడడం, హత్యచేయడం లాంటి పాశవిక చర్యలకు పాల్పడుతున్నారు. భార్యతోసహా ఇద్దరు పిల్లలను ఉన్నత విద్య అభ్యసించిన ఒక డాక్టరే ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టిన సంఘటన అందరిని కలచివేస్తున్నది. భార్యకు మత్తు ఇంజక్షన్‌ఇచ్చి ఆ తర్వాత కన్నబిడ్డలను ఇద్దరిని ముక్కు,నోరు మూసి ఊపిరాడకుండా చేసి హత్యచేసి ఆపై అది రోడ్డుప్రమాదంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు సంఘటన జరిగిన నలభై ఎనిమిది రోజుల తర్వాత ఈ దుర్మార్గం వెలుగు చూసింది. మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ప్రబుద్ధుడు తన సౌఖ్యానికి భార్యాబిడ్డలు అడ్డువస్తున్నారని భావించి ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డాక్టర్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్తీషియ వైద్యుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు విదేశాల్లోను ఉన్న ఇద్దరు ఆడపిల్లలున్నారు. తన ప్రియురాలి కోసం కుటుంబాన్ని మట్టుపెట్టాలని వ్యూహం పన్ని సొంత ఊరికి వెళ్లి తిరిగివస్తూ మార్గమధ్యంలో అధికమోతాదులో భార్యకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి మట్టుపెట్టాడు. ఆ తర్వాత ఇద్దరు పిల్లలను ముక్కు,నోరు మూసిశ్వాస ఆడకుండా చేసి హత్యచేశాడు. కారును ఒకచెట్టుకు బలంగాగుద్ది యాక్సిడెంట్‌గా నమ్మించాడు. అయితే పిల్లలపై కాని, భార్య శరీరంపై కానీ ఎలాంటి దెబ్బలు లేకపోవడంతో ఆమె తల్లిదండ్రులకు అనుమానాలు వ్యక్తం చేశారు. దర్యాప్తు అధికారులు పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూశారు. దాదాపు నలభై ఎనిమిది రోజుల తర్వాత మత్తు ఇంజక్షన్ వల్లనే ఆమె మరణించిందని, పిల్లలు ఇద్దరు ఊపిరాడకపోవడం వల్ల అసువులు కోల్పోయారని నివేదిక రావడంతో డాక్టర్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి సంఘటనలు తరచూగా జరుగుతూనే ఉన్నాయి. ఇకహైదరాబాద్ నడిబొడ్డులో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇంటికి వస్తున్న ఒక మహిళ సామూహిక అత్యాచారానికి గురైంది. బలవంతంగా కారులో ఎక్కించుకొని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తెల్లవారుజామున వారి నుంచి తప్పించుకొని రోడ్డుపైకి వచ్చి కాపాడండి అంటూ కేకలు వేసింది. సమాచారం అందడంతో బాధితురాలిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇలా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో ఎంతో కృషి జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఇప్పటికే సమాజంలో లక్షలాదిమంది బాలికలు, మహిళలు, రకరకాల హింసకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఇలాంటి నేరాలకు పాల్పడడం దురదృష్టకరం. కాలేజీల్లో, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులు అంతకంతకు పెరుగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షీ టీమ్స్ లాంటివి కొంతవరకు ఫలితాలు సాధిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. కొన్ని సందర్భాల్లో వేధింపులు భరించలేక, అటు పెద్దలకు చెప్పుకోలేక ఆత్మహత్యలకుపాల్పడిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రేమోన్మాది ఒకరు ప్రేమించిన యువతి తల్లిదండ్రులను దారుణంగా హతమార్చాడు. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతూనేవుందనేందుకు ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఎందరో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో సైతం గుర్తింపు తెస్తున్నారు. ఈ రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలను ప్రపంచ పటంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకవైపు పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సంస్కృతి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. వీటిని నిరోధించడంలో పోలీసుశాఖ విఫలమవుతున్నదనే చెప్పాలి. ఫలితంగా రకరకాల నేరాలు పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగానే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోలేనంత వరకు విజయం సాధించలేరు.



ఎమర్సన్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## వ్యవసాయరంగానికి తోడ్పాటు ఇవ్వాలి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముక వంటిది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా ముందుకు సాగుతుంది. దేశజనాభాలో 45శాతం మందికి పైగా ప్రజానీకం నేటికి జీవనోపాధి కోసం వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. అందుకు భిన్నంగా దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలోకూరుకుపోయింది. ఇందుకోసం దేశంలో రైతు రాజ్యం నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషిజరగాలి. ఇందుకోసం అందుకుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయశాస్త్ర నిపుణులతో సమాలోచనలు చేసి, రైతు ప్రయోజనాలను పరిరక్షించే, వ్యవసాయాన్ని లాభసాటి చేసే నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించాలి. దాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి జిల్లావారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నీటి పారుదల సౌకర్యాలు అందుబాటులోకితేవడం, నిరంతర విద్యుత్‌సరఫరా, ఎరువులు, పురుగు మందులు అందుబాటు ధరలకు లభ్యం కావాలి. కాంట్రీబ్యూటరీ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రమబద్ధీకరణ, గ్రామీణ గిడ్డంగులు, కొన్ని గ్రామాల సమూహంగా శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భాషపై పట్టు ఉండాలి

కెజీ టు పీజీ అనేది ప్రభుత్వాలు నిత్యం చెప్పే ప్రాస పదం. భారతదేశం అంతటా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే కాన్వెంట్‌లు ఏమీలేవు. తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్న వయసులో చక్కని ఇంగ్లీషు శబ్దాలు మాట్లాడాలని, కోరుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బదులు ఎల్‌కెజి, యుకెజి వరకు ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో కాన్వెంట్లను ప్రవేశపెట్టడం మంచిది. ఇంటర్మీడియేట్ విద్యను కార్పొరేట్, ప్రైవేట్ రంగాలనుండి కాపాడాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## పొరుగుదేశాలతో మైత్రి అవసరం

పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగు దేశాలతోశత్రుత్వంఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది.

-ఎస్.ప్రకాశ్, సూర్యాపేట జిల్లా

## మీడియాపై విమర్శలు తగవు

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, మాజీ సలహాదారు జుపూడి ప్రభాకర్ ఆలోచించాలి. విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణల గురించి ప్రస్తావించకుండా దాన్ని టెలికాస్ట్ చేసిన ముగ్గురుమీడియా ప్రతినిధులపై ఏకపక్షంగా విమర్శ చేయడం సమంజసమా. మీడియా చేసే విశ్లేషణల్లో మీ వ్యక్తిత్వానికి నష్టం వాటిల్లితే పరువునష్టం దావా వేయండి లేదంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసి న్యాయపరంగా వెళ్లండి. అంతేకానీ నేనంటో చూపిస్తా పలానా వ్యక్తిని సంవత్సరం కాలం ఎంతగానో వేధించా, నేనూ ఛానెల్ పెడుతా లాంటి మాటలు వాడారు. మీరు ఛానెల్ పెడితే ఆరోపణలు ఉన్న వార్తలు ప్రసారం చేయరా? అర్థరహిత వ్యాఖ్యలు, విమర్శలు చేసేవారిని ఖండిస్తూ వారికి తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి ఉంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

## మొక్కలను నాటాలి

వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు పౌరులు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి. వర్షాలు సరైనసమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని, దీనికోసం మొక్కలపెంపకం చాలా కీలకమని, కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలా కీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని విద్యార్థులకు ప్రజలకు పౌరులను చైతన్యం చేయాలి. వారిని వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రతి పౌరుడు బాధ్యతగా పచ్చదనాన్నిపెంచాలి. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

## కల్తీ మద్యం

గత రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకం మద్యంతో మద్యానికి బానిసలైన పేదవర్గాలవారు ప్రాణాలు పోగొట్టుకోవడం, తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఆ మద్యం నాణ్యతా ప్రమాణాలు పరీక్షించిన దాఖలాలు లేవు. సరఫరాలో, అమ్మకాల్లో పారదర్శకత లేదు. ఆపైన మద్యం వ్యాపారానికి వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చారు. ఈ మద్యం వ్యాపారంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సంపన్నుల సభలో సామాన్యుల కలలు నెరవేరుతాయా?

**పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

పద్దెనిమిదవ లోక్‌సభకు అధికార విపక్షాల మధ్య నువ్వానేనా అన్నట్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల సమరంలో నేడు దేశ పురోభివృద్ధికి అవరోధంగా మారిన పేదరికం, ధరల పెరుగుదల, నిరుద్యోగ, ఆకలి చావులు, విద్యార్థులు, రైతుల ఆత్మహత్యలు, ఉచిత విద్య, వైద్యం, ప్రైవేటీకరణ కబంధహస్తాల్లో చిక్కి అంతర్థానానికి అత్యంత చేరువవుతున్న ప్రభుత్వ రంగసంస్థ ఉనికి శరవేగంతో కొనసాగుతున్న పర్యావరణ విధ్వంసం, మానవాళికి ఊపిరాడకుండా చేస్తున్న కాలుష్యం, మహిళల హక్కుల, మానవ హక్కుల ఉల్లంఘనలు ప్రశ్నార్థకంగా మారుతున్న పత్రికా స్వేచ్ఛ ఇవేవీ రాజకీయ పార్టీల ఎన్నికల ఎజెండాలో కనపడకపోవడం గమనార్హం. సదరు ప్రాధాన్యతాంశాలను తోసిరాజని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ బొక్కసంపై పెనుభారం మోపే వేల కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన ఉచితాలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం తెలిసినదే. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం, మైనార్టీలు మెజార్టీ ప్రజల మంగళ సూత్రాలను సైతం దోచుకునే ప్రమాదం ముంచుకొస్తుందనీ, వారిసంపదను సైతం మైనార్టీ ప్రజలకే దోచిపెడతారనే ప్రచారం చేయడం బహిరంగ రహస్యమే. మరికొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని రద్దుచేస్తారనీ, రిజర్వేషన్లు ఆగిపోతాయనీ, మైనార్టీలతోపాటు వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకు రాజ్యాంగపరమైన రక్షణ, ఉద్యోగ అవకాశాలు లేకుండాపోతాయంటూ చేసిన ప్రచారం సైతం హోరెత్తింది. అయితే ఎన్నికల నియమావళిననుసరించి ఇలాంటి ఘటనలలో కొన్ని ఎన్నికల నియమాల ఉల్లంఘనల పరిధిలోకి వచ్చినా వాటిని నియంత్రించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత గల ఎన్నికల యంత్రాంగం ఎంత ప్రయత్నించినా ఆశించినస్థాయిలో వాటిని నియంత్రించి ఎన్నికలను సజావుగా నిర్వర్తించిందనే మెప్పును పొందలేకపోవడం బహిరంగ రహస్యమే. భారత ఎన్నికల కమిషన్ డేగ కళ్ల నుండి తప్పించుకుంటూ రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా మద్యం పంపిణీ, నగదు పంపిణీతోపాటు ఇతర విలువైన వస్తువులు పంపిణీ లాంటి రకరకాల ఎన్నికల ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టడం మామూలుగానే కొనసాగిందని ఎన్నికల పరిశీలకులూ బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం. అయినప్పటికీ ప్రజాస్వామ్య ప్రియులైన దేశ ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకుని అన్ని రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ ఆశ్చర్యకరమైన తీర్పునివ్వడం గమనార్హం. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ సంస్థ నివేదిక ప్రకారం అధికార, విపక్షమనే తేడా లేకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీల నుండి లోక్‌సభకు ఎన్నికైన వారిలో 93 శాతం మంది కోటీశ్వరులే ఉన్న నేపథ్యంలో సామాన్యుల సభ కాస్త ఆచరణలో సంపన్నుల సభగా మారిందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో చేతిలో పైసా లేకున్నా నిష్కల్మషమైన సేవా దృక్పథంతో ప్రజలసంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచన ఉన్న మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలు చట్టసభల్లోకి ప్రవేశించడందాదాపు అసాధ్యమనే సత్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు కరాకండీగా తేల్చి చెప్పినట్లయింది. పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కలిగిన 126ఎస్సీ, ఎస్టీ పార్లమెంట్ నియోజక వర్గాల్లో సైతం పార్టీలకతీతంగా 67శాతంమంది కోటీశ్వరులే గెలవడం, మిగతావారు కూడా లక్షాధికారులే కావడం మన దేశంలో చట్టసభల్లోకి సభ్యులుగా ఎన్నికవ్వడానికి డబ్బులు అవసరం ఎంతుందో చెప్పకనే చెప్తుండడంగమనార్హం. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి తొలి విభాగమైన



శాసనసభల కూర్పు సమగ్రంగా ఉన్నప్పుడే సదరు చట్టసభల్లో ప్రజల ప్రయోజనాల పరిరక్షణతోపాటు వారి సమగ్ర అభివృద్ధికవసరమైన చట్టాల రూపకల్పన జరుగుతుంది. నూట నలభై కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతున్న ఈ కోటీశ్వరులకు దేశ జనాభాలో సింహభాగంగా కొనసాగుతున్న మధ్యతరగతి, నిరుపేద ప్రజల సమస్యల రుచి ప్రత్యక్ష అనుభవరీత్యా తెలియక పోయినా వారి సమస్యల పరిష్కారం పట్ల ఏ రకమైన ఆసక్తిని ప్రదర్శిస్తారో, అందులో విజయం సాధించడం ద్వారా మెజార్టీ ప్రజల మనస్సులను ఏ మేరకు గెలుచుకుంటారోనంటూ సమాజం ఆతృతగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఐదుసంవత్సరాల కాలం లో అధికార, విపక్ష హోదాలో కొనసాగబోయే సదరు ప్రజా ప్రతినిధులే తమపై వచ్చిన నేరారోపణలను పటాపంచలు చేస్తూ నూటనలభై కోట్ల మంది ఈ దేశ ప్రజలను, మరీ ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలనూ, మహిళలనూ అన్నిరకాల హింస నుండి కాపాడి వారు సురక్షితమైన ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన చట్టాల రూపకల్పనతోపాటు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పౌర సమాజం ఆశిస్తోంది. మనదేశపు అత్యున్నత చట్టసభయైన లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసే అర్హత ప్రామాణికాల ప్రకారం కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, వివక్ష లేకుండా, అక్షరాస్యత, విద్యార్హతలతో నిమిత్తం లేకుండా ధనిక, పేద, బేధంలేకుండా, వయోజనులైన భారతీయులంతా అర్హులే అయినందునే పద్దెనిమిదవ లోక్‌సభకు 93శాతం మంది కోటీశ్వరులే ఎన్నికైనాఎలాంటి భేషజాలు లేకుండా ప్రజాస్వామ్య ప్రియులంతా దానిని స్వాగతించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో చట్టసభల్లో మెజార్టీ ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. మరీముఖ్యంగా బహుళజాతుల సమాహారమైన మనదేశంలో మెజార్టీకులాలకు చెందినవ్యక్తులతోపాటు దేశ జనాభాలో మెజార్టీగాఉంటూ దేశ సంపదను అనుభవించే వీల్లేక మధ్యతరగతి నిరుపేద జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రజలకు సదరు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమే. ఎందుకంటే దశాబ్దాలుగా వారు సమకాలీన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను చట్టసభల్లో వారి ప్రతినిధులుంటేనే స్వానుభవంతో సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారం పట్ల తగు చొరవతీసుకునే వీలుంటుందని పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. ఇందుకేవో అద్భుతాలు జరగాల్సిన పనిలేదు. చైతన్యవంతులైన ఓటర్లే ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా తమ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను తమప్రతినిధులుగా చట్టసభలకు పంపాలి. మరోవైపు దాదాపు సగంమంది పార్లమెంటు నేర చరిత్ర కలిగిన వారున్న నేపథ్యంలో అవిసదరు సభ్యులపై చట్టరీత్యానమోదైన ఆరోపణలు మాత్రమే అయినప్పటికీ అత్యున్నత చట్టసభలోకి ఎలాంటి మచ్చలేని సచ్ఛీలురైన వ్యక్తులు మాత్రమే ప్రవేశించే వెసులుబాటు ఉన్నప్పుడు సదరుచట్టసభనుఆదర్శ సభగామారి నేరరహిత సమాజ నిర్మాణంకోసం త్రికరణశుద్ధిగా కృషి చేయగలుగుతుంది. ఇది సాధ్యం కావాలంటే నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలి. ఎన్నికల నిర్వహణలో రాజకీయ జోక్యం తగ్గాలంటే గతంలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తిరిగి చేర్చాల్సిన అవసరమెంతైనా ఉంది. అదే విధంగా అవసరమైన ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ఫలితాలను ప్రకటించేంతవరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలి. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియన్ ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే పత్రికలు, ప్రసార సాధనాలు అనుక్షణం డేగకళ్లతో పర్యవేక్షిస్తూ ప్రతి ఘటనను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచాలి. ఈనేపథ్యంలో పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ●

# దళితులకు భూపంపిణీ మాటల్లోనేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల జీవన స్థితిగతుల్లో మార్పు తేచ్చేందుకు మెరుగైన జీవనం సాగించేందుకు ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూ పంపిణీ పథకం ఏమైయిందన్నా ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఉపాధి లేక బతుకు బండిలాగుతున్న దళిత వర్గాలకు ఊతమిచ్చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. భూమిని జాతీయ చేసినప్పుడే నవసమాజం ఆవిష్కరం అవుతుంది. అభివృద్ధి సాధిస్తారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో భాసించిన పాలకులు గమనంలోకి తీసుకున్న దాఖలాలు లేవు. మూడు ఎకరాల భూమి ఇచ్చి విద్యుత్, బోరు బావులు, ఏర్పాటు చేసి నిమ్నవర్గాల ఆత్మగౌరవాన్ని పెంచుతామని ప్రకటించిన పథకం అటకెక్కింది. మూడు ఎకరాల భూ పంపిణీపై ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ వైఖరిని ప్రకటించలేదు. తెలంగాణ 10 జిల్లాలు ప్రస్తుతం 33 జిల్లాల్లో మొత్తం దళితుల జనాభా 80లక్షలపైమాటే. ఎస్సీ జాబితాల్లో 59కులాలుండగా ఇటీవల బుద్ధిస్టులను కూడా జాబితాలో చేర్చడంతో 60కి జాబితా పెరిగింది. మొత్తం రాష్ట్ర జనాభాలో దళితుల జనాభా 23 శాతం. 60 కులాలకు 15 శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది. కొన్ని కులాల వారు అభివృద్ధిలో ఆర్థికప్రగతిలో ఇంకా వెనుకబడిఉన్నారు. గత ప్రభుత్వం సదుద్దేశంతో మూడు ఎకరాల భూపంపిణీకి అంకురార్పణ చేసినప్పటికీ పథకం అమలులో సంకల్పం లోపించిందన్న భావన దళితవర్గాల్లో వ్యక్తం అవుతుంది. 2014 ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టి, ఆగస్టు 15న నాటి ముఖ్యమంత్రి మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. మరో అడుగు ముందుకేసి 2015 మార్చి 17న అసెంబ్లీలో భూమి లేని




దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని గులాబి దళపతి ప్రకటించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వేల242 కుటుంబాలకు 15వేల 571 ఎకరాల భూమిని మాత్రమే పంపిణీ చేసినట్లు గణాంకాలను బట్టితెలుస్తోంది. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో సాగుకు యోగ్యమైన భూమి కొనుగోలు చేసిఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా సగానికి పైగా సాగుకు అనుకూలంగా లేని రప్పలు, రాళ్లు, బీడు భూములు పంపిణీ చేశారు. సాగుకు అనుకూలంగా లేకపోవడం, పంటవేసుకోవడానికి పెట్టుబడి లేకపోవడంతో దళితులకు కేటాయించిన భూమిని సాగుచేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల భూస్వాములకు చెందినభూమిని పంపిణీ చేయడంతో వివాదాస్పదంగా మారినఘటనలు కూడా లేకపోలేదు. శిఖం, రాళ్లు, రప్పలు ఉన్న భూములు ఇవ్వడంతో సాగుచేయలేమని దళితులు దిగ్భ్రాంతితో మునిగిపోయారు. విభజనతో 10జిల్లాలు కాస్త33జిల్లాలు ఏర్పాటు కావడంతో అమాంతం భూముల ధరలుఅనూహ్యంగా పెరిగినక్రమంలో దళితులకోసం భూములు కొనుగోలు చేయలేమని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించింది. అట్టహాసంగా ప్రారంభించిన దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ అర్థాంతరంగా ఆగిపోయింది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతంకాగా, వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం లాకున్నట్లుఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు 1977చట్టం ప్రకారం భూములు అమ్మకంగాని, కొనుగోలు చేయడం గాని చెల్లదు. అయినప్పటికీ అసైన్డ్ భూములకు గతప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు దళిత వర్గాలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం విధాన ప్రకటన చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అభయహస్తం ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. ●

# అంతర్జాతీయ కోర్టు లక్ష్యం నెరవేరుతున్నదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది 'అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం' అని కూడా పిలువబడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జులై 17న జరుపుకుంటారు. యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటు చేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్యసమితి సాధారణసభలో గుర్తించారు. రెండోప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి ఫెరెంజ్ ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ - ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో 1989లో ఈ ఆలోచనకు రూపకల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించబడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణజరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతార్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జులై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రోమ్ శాసనం, 120-7 ఓట్ల




తేడాతో ఆమోదించబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1,2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు)కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమేవిచారణ జరిపేఅధికారాన్ని కల్పించారు. 18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండింటికి పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్‌లోని హేగ్ నగరంలో గల శాంతిసౌధంలో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన 'న్యాయపరవాదనలు' ఆలకించడం, తీర్పుచెప్పడం. అయితే దీని విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010నాటికి 113దేశాలు న్యాయస్థానంలో సభ్యదేశాలయ్యాయి. దాదాపుగా అన్ని ఐరోపా, దక్షిణఅమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరోవ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి. కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి. ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డార్ఫూర్ (సూడాన్) రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు. (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగిపోయారు. 2007అక్టోబరు 4 నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణ కర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం అధికారపరిధికి వెలుపలఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్యదేశాల మద్దతు ఉంది. అమెరికా ఆంక్షలనీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు 'ఐసిసి' మీద కూడా పడడం సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు. ●



# విజయవాడ వార్త











# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

## బిల్లుకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం

అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షత మంగళవారం జరిగిన భేటీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. అదేవిధంగా నూతన ఇసుక విధానం, పౌరసరఫరాల శాఖ రూ.2వేల కట్లో రుణానికి ప్రభుత్వం గ్యారెంటీ తదితర అంశాలకు ఆమోద ముద్ర వేశారు.

మరిన్ని వివరాలు మెయిన్‌లో ...

## బోనం ఎత్తిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, జులై 16, ప్రభాతవార్త: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించి అధికారంలోకి రావడంతో మండల పరిధిలోని మనగచర్ల గ్రామస్తులు తమ మొక్కులు చెల్లించేందుకు సంసిద్ధులయ్యారు. మంగళవారం గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు మహిళలు పెద్ద ఎత్తున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామాంజనేయ భజక కోలాటం సమాజం గ్రామంలో వారు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణ నిలిచినది. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ఎమ్మెల్యే పసుపు, కుంకుమ, గాజులు,



పుష్పాలు, వస్త్రాలు, చలిమిడి, పండ్లతోపాటు ఇతర సుమంగళ ద్రవ్యాలు, పదార్ధాలను తీసుకుని మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆషాడమాసం పురస్కరించుకొని ప్రభుత్వం విజయం సాధించి తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య భారీ మెజారిటీ సాధించిన సందర్భంగా వారు మొక్కులు సమర్పించుకునేందుకు విజయవాడ దుర్గ మాత వద్దకు తరలి వెళ్తున్నట్లు గ్రామస్తులతో పాటు టిడిపి నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలతో పాటు మండల పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు విశ్రాంత ఉద్యోగుల సత్కారం

నందిగామ, జులై 16, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగస్తులు తమ కార్యాలయం నందు శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యను మంగళవారం ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగస్తులకు ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి విశ్రాంతి ఉద్యోగులు తీసుకువచ్చారు. అనంతరం సభ కర్యాక్రమం నిర్వహించారు. ఈ సభ కార్యక్రమం



సంఘ అధ్యక్షులు వెచ్చ ఉమా మహేశ్వర గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానని విశ్రాంతి ఉద్యోగస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు నీలకంఠయ్య నందిగామ ఎమ్మెల్యే స్వర్గీయ తంగిరాల ప్రభాకర ఔన్నత్యంగురించి సభనందు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కె వి ఎస్ ప్రసాద్, లగడపాటి రంగయ్య మండాది వెంకటేశ్వరరావు వి సత్యనారాయణ ప్రసాద్ కామసాని సత్యవతి శాఖమూరి స్వర్ణలత సుదర్శన్ కొంగర దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

## అమేజాన్ ప్రైమ్ నూతన ఒప్పందం

విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త : శాంసంగ్, వన్‌ప్లస్, హానర్, హెచ్‌పి, అనూస్, టైటాన్, హైసెన్స్, ట్రిడెంట్, ఏసర్, లెనోవో, అమెరికన్ టూరిస్టర్, ప్లాంటెక్స్, వన్‌ప్లస్, ఇదోస్ గ్రూప్, వోల్టాస్, ఫాసిల్, మోకోబర, హెచ్‌యుఎల్, ఐటిసి, పిఅండ్‌జి, హిమాలయ వంటి 450 ప్లస్ భారతీయ, అంతర్జాతీయ బ్రాండ్ల నూతన ఉత్పత్తులపై గొప్ప డీల్స్‌ను అందిస్తున్నట్లు అమేజాన్ ప్రైమ్ అధికారులు అక్షయ్ సాహి అభినవ్ అగర్వాల్, మనీష్ సంఘవి, రంజిత్‌బాబు ప్రకటించారు.

## మంచినీటి పైపు మరమ్మతులు



తిరువూరు, జులై 16, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు మంచినీటి వాటర్ ట్యాంక్ పైపు లీకేజికి మరమ్మతులు చేయించారు. వీరితో పంచాయతీ తేనె నరేంద్ర, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశికి కోటప్పకొండ సిద్ధం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : కోటప్పకొండలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కొండకు తరలివచ్చే భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం కోటప్పకొండలో ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 నుండి 30 వేల వరకు కోటప్పకొండకు పండుగ సందర్భంగా భక్తులు తరలివస్తారని అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రదక్షిణ మార్గంలో రాళ్ళు, పిచ్చిమొ క్కలు తొలగించడం జరిగిందన్నారు. ఆ మార్గంలో మంచినీరు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

## పలురోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

కంచికచర్ల, జులై 16, గొట్టుముక్కల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా గుంతలను టిప్పర్ల ద్వారా డస్ట్ తొలి వాటిని డోజర్, రోలర్, ద్వారా గుంతలను చదును చేసి పూడ్చి వేయడం జరిగినది. వర్షాకాలం కావడంతో కొన్ని రోజుల నుంచి



గుంతలలో నీరు నిలవడం వలన పలు వాహనాదారులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉన్నట్లు గుర్తించి గుంతలను పూడ్చటం జరుగుతుందన్నారు. ఆ గుంతలలో వర్షపునీళ్లు నిలిచి ఉండటం చేత పలు వాహనాలు ఆ గుంతల మీదుగా పోవడం చేత అటువైపుగా వెళ్తున్న పాదాచారులపై ఆ మురికి నీరు పడటం చేత వారు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామంలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకున్నాయని ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, స్పందించి గ్రామంలో ఉన్న రోడ్డులను అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వనిత, వార్డ్ మెంటర్లు, గోగినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొహరం షరీఫ్ కర్బలా అమరవీరుల షహాదత్

ఎ కొండూరు, జులై 16, ప్రభాతవార్త :ఇరాక్ దేశంలో ఇస్లాం మతధర్మ రక్షణ కోసం పవిత్ర మొహరం షరీఫ్ కర్బలా మాసంలో మైదానంలో దుష్టడైన యజీత్ శత్రుసైత్యంతో వీరోచితంగా పోరాడి అమరత్వం పొందిన జగత్ ప్రవక్త మనువలు హజరత్ హసన్ హజరత్ హుస్సేన్ అలైహిసలాం'ల యోమె ఆషురా షహాదత్ సంస్మరణ కార్యక్రమాన్ని ఎ కొండూరు మండలం చీమలపాడు మదీనా మస్జిద్‌లో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్బలా షహీద్‌ల అమరత్వాన్ని పురస్కరించుకుని వారి జీవితగాథపై ధార్మిక ఉపాన్యాసాలు అనంతరం షర్బత్ (పానకం) ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ మొహరం షరీఫ్ నెలలో ముస్లింలు మొహరం నెల ప్రారంభం నుండి 9,10 రోజుల్లో గాని లేదా 10,11 రోజుల్లో గాని రెండు రోజులపాటు జగత్‌ప్రవక్త హతీసు బోధించిన ప్రకారం ఉపవాసాలు పాటించిపాపాల విముక్తి నరకం నుండి విముక్తి కలుగుతుందని అందువల్ల 2 రోజా ఉపవాసాలు పాటిస్తారు.

## అంకమ్మ మహాలక్ష్మి ముత్యాలమ్మ అమ్మవార్లకు ఆషాఢం సారె

ఎ కొండూరు, జులై 16, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో వేంచేసియున్న అంకమ్మ మహాలక్ష్మి అమ్మవార్లకు మరియు ముత్యాలమ్మకు గ్రామంలో



మహిళలు ఆషాడమాస సారెలు చీరలు పళ్లు ఫలహారాలు సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

## సిటీలో బుల్లితెర నటి వర్ష సందడి

విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :విజయవాడ నగరంలో బుల్లితెర నటి వర్ష మంగళవారం సందడి చేశారు. ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట అమ్జద్‌హబీబ్ సలోన్ ను వర్ష, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ దేశంలోనే



ప్రతిష్టాత్మక నగరంగా అమరావతిని సిఎం చంద్రబాబు తీర్చిదిద్దనున్నారన్నారు. సలోన్ వ్యవస్థాపకుడు అమ్జద్ హబీబ్ మాట్లాడుతూ 16 సంవత్సరాలు డా ఏపిఐ అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్, బాలివుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ తమ బ్రాండ్ తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు.

## 'జనాభా అవసరాలకు అనుగుణంగా నీటి నిల్వలు పెంచాలి'

విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త : రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా అవసరాలకనుగుణంగా నీటినిల్వలు పెంచాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఏపి, తెలంగాణ రాష్ట్రాల ఇన్‌చార్జి పేరం శివనాగేశ్వరరావు గౌడ్ అన్నారు. మంగళవారం విజయవాడలో మీడియాతో ఆయన



మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కష్టాలు తొలగిపోయాయన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు బాగా పనిచేస్తున్నారన్నారు. ఉమ్మడి కృష్ణజిల్లాలో ఇబ్బందులున్నాయని, అమరావతిలో భవిష్యత్తులో జనాభా పెరిగే అవకాశం వుండడంతో నీటిని నిలువ చేసే విధానం వుండాలన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమిలోని 164 మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, రాబోయే తరానికి వారసత్వంగా ఈ ప్రాజెక్టులు అందించాలన్నారు. ఆర్‌ఎస్‌వి ప్రకాష్, కాపు సంఘం చైర్మన్ జవ్వాది ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి ఆనకట్ట నుండి నీటి విడుదలకు కృషి

వత్సవాయి, జులై 16, ప్రభాతవార్త: పోలంపల్లి గ్రామంలో మున్నేరు డ్యాం వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీ శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. ఇటీవల పోలంపల్లి మున్నేరు డ్యామ్ ను ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించారు. ఇప్పటికే ఈ విషయమై శ్రీరామ్ తాతయ్య మునేటి ఆనకట్ట నుండి నీటి విడుదలకు పలు విధాలుగా కృషి చేస్తున్నారు. తెలంగాణ రైతులు నీటి విడుదలకు జరగవలసిన గండి



పనులను నిలవరించకుండా తగు చర్యలు తాను మరియు రైతుల సహకారంతో ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం అందేలోగా తామే స్వయంగా నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో శ్రీరామ్ తాతయ్య ఈనెల అనగా 18.07.2024 న నీటిని వదిలి రైతులకు అందించాలని డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డ్యామ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను ఈరోజు తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య పరిశీలించారు. దీంతో ఈ నెల 18 నుండి నీటి విడుదలకు మార్గం సుగమం అయింది.

## 20న ఎ కొండూరు మండల పరిషత్ సమావేశం

ఎ కొండూరు, జులై 16, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ సాధారణ సభ్య సమావేశం ఈ నెల 20న శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడివో ఎంఎస్‌కె పరమాత్మ తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి గౌరవ సభ్యులు వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులందరూ తప్పక హాజరు కావాలని ఎంపిడివో ఎంఎస్‌కె పరమాత్మ ఎ జెండాలో ఈ వర్షాకాలం పారిశుధ్యం తాగునీరు విషయాలపై సమీక్షించడానికి అత్యవసరమైన పనులకు నిధులు మంజూరు చేయడానికి పొందుపర్చినట్లు ఎంపిడివో ఎం.శ్రీకృష్ణ పరమాత్మ తెలిపారు.

## 'పంటల బీమాకు విప్లవాత్మక సామర్థ్యం'

విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్‌కు పంటబీమా ఉత్పత్తి అయిన సుకృతిని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నామని క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రకటించారు. భారత్‌లో కోట్లాది రైతులులకు సేవా డెలివరీలను మెరుగుపరిచేలా ఈ ఖరీఫ్ పంటబీమా రెండు ప్రమాదాల వరకు సరసమైన ధరల్లో అందిస్తామన్నారు. అల్గారిథమ్ల ద్వారా ఆధారితమైన వినియోగదారు స్నేహపూర్వక, సహజమైన క్షేమ యాప్‌ను వినియోగించాలన్నారు.

## స్కోడా నూతన మోడల్ రెండవ గ్లింప్స్

విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :భారత వినియోగదారులకు ప్రీమియం, సురక్షిత బ్రాండ్ అయిన తాము నూతన కారుపై రెండవ గ్లింప్స్‌ని విడుదల చేసినట్లు స్కోడా ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్‌జానెబా ప్రకటించారు. 2024 కొత్త కాంపాక్ట్ ఎస్‌యువి ప్రకటనతో వినియోగదారులకు అద్భుతమైన కారుని అందిస్తునా న్నమన్నారు. భారత రోడ్లపై కఠినమైన పరీక్షలు నిర్వహించి, ఇండియాలో ఉత్పత్తి చేసిన కార్లను 14 దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు.

## అసోచామ్ ఆధ్వర్యంలో బి2బి సమావేశాలు

అమరావతి, జూలై 16, ప్రభాతవార్త : షార్జా, యుఎఇ ప్రభుత్వ సహకారంతో యుఎఇ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాన్ని విస్తరించడం అనే అంశంపై ప్రత్యేకమైన బి2బి సమావేశాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేటెడ్ చాంబర్ స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ప్రతినిధులు వెల్లడించారు. ఈనెల 17, 18, 19 తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు విజయవాడ నోవాటెల్ వరుణ్‌లో జరుగుతాయన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మద్దతుతో నిర్వహించే ఈ కార్యక్రమం యుఎఇ, విస్తృత మధ్య ప్రాచ్యంలో వున్న అవకాశాలతో పాటు భారతీయ వ్యాపారాలను అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని అసోచామ్ ఏపి అండ్ తెలంగాణ డెవలప్‌మెంట్ కౌన్సెల్ చైర్మన్, యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి రవికుమార్ రెడ్డి కటారు తెలిపారు. ఈసమావేశాల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, కాని ముందస్తు రిజిస్ట్రేషన్ తప ్పనిసరి అన్నారు.

## 'వాయిస్ ఆఫ్ గాడ్' వార్షిక మహోత్సవాలు

నందిగామ, జులై 16, ప్రభాతవార్త: నందిగామ పట్టణ పరిధిలోని డీవీఆర్ కాలనీ నందు గల వాయిస్ ఆఫ్‌గాడ్ మినిస్ట్రీస్ సీయోను ప్రార్థనా మందిరం 15వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆరాధన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎందరో సంకస్తులు ద్వారా 15 ఏళ్లుగా విజయవంతంగా వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్



సీయోను మందిరాన్ని నడుపుతున్న జీడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాల అధినేత వారికి ప్రత్యేక అభినందనలను ఎమ్మెల్యే తెలియజేశారు. ముఖ్యంగా చైర్మన్ వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ మరియు జీడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాల అధినేత ప్రసాదరావు కి ఎమ్మెల్యే సౌమ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్తమానికులు పాస్టర్ రాజు పాస్టర్ గురువిందవల్లి సురేష్ శాంతి శ్రీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

july 17MN 6 PG-GNT.qxd:july 17MN 6 PG-GNT.qxd 01/01/01 7:04 AM Page 1



## ఆటోనగర్ పూర్తిచేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల చిరకాలకోరిక అయిన ఆటోనగర్‌ను సాధ్యమైనంత వేగంగా పూర్తిచేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తామని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అన్ని సౌకర్యాలతో త్వరలోనే లబ్ధిదారులకు అక్కడ కేటాయించిన ప్లాట్లు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.



మండలంలోని పోతవరం గ్రామం వద్ద ఆటోనగర్‌ను ప్రత్తిపాటి మంగళవారం పరిశీలించారు. టిడిపి గతంలో 2016లోనే ఆటోనగర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టామని, ఆటోమొబైల్స్ యూనిట్లు ఏర్పాటుకు ఎపిఐఐసి 42.30 ఎకరాల భూమికూడా కేటాయించిందని ప్రత్తిపాటి తెలిపారు. నాడు రూ50 కోట్లతో తొలిదశలో రహదారులు, విద్యుత్‌స్తంభాలు, అంతర్గత మురుగుకాలువలు పూర్తిచేసినా 2019లో ప్రభుత్వం మారటంతో ఆ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలోనే ఆటోనగర్ పనులు తిరిగి పట్టాలు ఎక్కించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఎపిఐఐసి డి జడ్‌యం జివన్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డి జడ్‌యం దొరబాబుతో చర్చించారు. ఆటోనగర్‌కు సంబందించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఫేజ్1,ఫేజ్2 తో కలిపి మధ్యలో ఉన్న భూముల రైతులు ముందుకువస్తే వాటిని కూడా అభివృద్ధి చేయాలని, గత పాలకుల్లా ఎవరిపై వత్తిడి మాత్రం చేయమని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. నాడు తొలిదశ పనులతో పాటు లబ్ధిదారులను కూడా ఎంపిక చేశామన్నారు. ఈ ఆటోనగర్ మొత్తం 42.30 ఎకరాలలో 613 ప్లాట్లను 613మంది కార్మికులకు ఇవ్వవచ్చునని ప్రత్తిపాటి తెలిపారు. ఏదైనా పెద్దషెడ్ నిర్మాణం చేసుకోవాలంటే 2లేక3 ప్లాట్లు కూడా తీసుకోవచ్చునని అన్నారు. దానికనుగుణంగా యూనియన్ బ్యాంక్ రుణలు అవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. చిలకలూరిపేట మంచినీటి చెరువుకు సాగర్ కుడికాలువ ద్వారా మంచినీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి సంబందిత అధికారులను ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం నీటిని విడుదల చేస్తే వచ్చే సోమ,మంగళవారాల నాటికి చిలకలూరిపేట చెరువుకు సాగర్ జలాలు చేరే అవకాశం ఉందని అన్నారు. దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను ప్రత్తిపాటి ఆదేశించారు. గత రాత్రినుంచే పట్టణంలో నీటిసరఫరాను పెంచాలని కమీషనర్‌కు సూచించినట్లు తెలిపారు. గత పాలకుల తప్పిదాల వలనే నెల రోజులుగా పట్టణ ప్రజలు నీటికోసం ఇబ్బందులు పడ్డారన్నారు. రాబోయే 15 రోజుల తరువాత చిలకలూరిపేట పట్టణంలో మంచినీటి సమస్యకూడా పరిష్కారం కాబోతుందని ప్రత్తిపాటి వివరించారు.



## నవతరం పార్టీ 'ప్రజావారధి'ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ..

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం చేపట్టిన ప్రజా వారధి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తానని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని ప్రత్తిపాటి వివరించారు.



మంగళవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజావారధిని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్,నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జా బాధితులకు భరోసాపై హర్షం

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: ప్రభుత్వం విడుదల చేస్తున్న శ్వేతపత్రాలతో జగన్ పరిపాలన కాలంలో కొనసాగిన అవినీతి బట్టబయలు అవుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. వైసిపి నేతలు ప్రభుత్వానికి చెందిన భూములు, ప్రభుత్వ సహజ వనరులను అడ్డగోలుగా దోచేశారని మండిపడ్డారు. వైసిపి పాలనలో సహజవనరుల దోపిడిపై సియం శ్వేతపత్రంలో అడ్డగోలు దోపిడి బయటపడుతుంటే అవినీతికి పాల్పడ్డ వైసిపి నేతలలో అలజడి మొదలైందన్నారు. జగనన్న కాలనీ లంటూ కాలనీల పేరుతో సేకరించిన భూముల కొనుగోళ్లలో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుందని బాలాజీ ఆరోపించారు. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి,ఎస్‌టి బిసిలకు చెందిన 10వేల ఎకరాలను బలవంతంగా లాక్కున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో వైసిపి నేతలు లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల బాలాజీ హర్షం వ్యక్తం చేశారు.



## మీ సేవా కేంద్రం నిర్వాహకుడు గోపినాథ్‌కు జాతీయ అవార్డు

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా వినియోగదారులకు ఉత్తమ రీతిలో సేవలందించినందుకుగాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరికి అత్యున్నత సేవా అవార్డులు లభించాయి. కేంద్ర వాణిజ్య పరిశ్రమలు, ఎల్రక్టానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయమంత్రి జితిన్ ప్రసాద్ మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆ అవార్డును ఆ ఇద్దరికి అందచేశారు. అవార్డును అందుకున్న వారిలో నిజాం పట్నానికి చెందిన ఆలపాటి సంధ్య, చిలకలూరిపేట పట్టణానికి చెందిన నార్నె గోపినాద్‌లు ఉన్నారు. కామన్ సర్వీసెస్ సెంటర్ ద్వారా అత్యధిక సంఖ్యలో కేంద్ర ప్రభుత్వానికి సంబందించిన పథకాల లావాదేవీలను జరిపినందుకుగాను వారికి ఈ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రజలకు సేవలు అందించిన 10మందిని గుర్తించింది. వారిలో ఆంధ్రప్రదేశ్‌క చెందిన వారు ఇద్దరు ఉన్నారు. ఆలపాటి సంధ్య 1,02,952 లావాదేవిలు, నార్నె గోపినాథ్ 84,526 లావాదేవీలు గత ఆర్థిక సంవత్సరంలో జరిపి జాతీయ స్థాయిలో 2,3 స్థానాలలో నిలిచారు. వారిని కేంద్ర ప్రభుత్వం అన్ని ఖర్చులు భరించి ఢిల్లీకి ప్రత్యేక ఆహ్వానంపై పిలిచి సత్కరించి అవార్డు అందచేశారు.



## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుపై సమావేశం

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యులతో మంగళవారం సమావేశాన్ని నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదినుండి 28వ తేదివరకు 4వ విడత పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గతంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారు కూడా రెన్యూవల్ చేసుకోవాలని ఆయన తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడానికి ఆధార్‌కార్డ్, నామిని ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, సెల్ నెంబర్, రూ500 నగదు చెల్లించాలన్నారు. ఈ సభ్యత్వం తీసుకున్నావారికి రూ5 లక్షల వరకు ప్రమాదభీమా, రూ50వేల వరకు ప్రమాద సమయంలో వైద్య ఖర్చుల భీమా, జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో ప్రాధాన్యత ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు, మండల అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## 21,26 వార్డుల్లో మంచినీటి సరఫరాను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 21,26 వార్డులలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వేంకటరమణ, మున్సిపల్ ఎఈ శ్రీనివాసరావులు మంచినీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల క్లోరిన్ టెస్ట్, వాల్వ్యుఫిక్స్‌ను పరిశీలించారు. గడియారస్తంభం సెంటర్ వద్ద డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ లీక్ మరమ్మత్తులను కూడా వారు పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా నిర్వహణలో, వర్షాకాలంలో నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు.



## చేతి వ్రాతపై విద్యార్థులకు శిక్షణ

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: పట్టణంలోని వికాస్ వివిఐటి సుబ్బయ్యతోట, పెదనందిపాడు రోడ్‌లో ఉన్న 2 క్యాంపస్‌లనందు విద్యార్థులకు చేతివ్రాతపై చేతివ్రాత నిపుణులు వై మల్లిఖార్జునరావు శిక్షణా తరగతులను ప్రారంభించారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేకంగా విద్యార్థులకు కర్సివ్ హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ నిచ్చారు. కర్సివ్ హ్యాండ్ రైటింగ్ రాయడం ద్వారా విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని, ఆదేవిధంగా ఒక లెటర్‌ను మరో లెటర్‌తో జాయిన్‌చేసి రాయడం వలన విద్యార్థులకు పనిపట్ల దృఢమైన అంకితభావం ఏర్పడుతుందని మల్లిఖార్జునరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల డైరక్టర్ దండా పవన్‌కుమార్, రోజశ్రీ, ప్రిన్సిపల్స్ కల్పన, శ్యాంబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## నరసరావుపేటలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో శానిటేషన్‌పై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను అమలు చేస్తామన్నారు. రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ దిశగా అభివృద్ధి చేసే బాధ్యత సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్నారన్నారు. నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చే బాధ్యత ఎమ్మెల్యేగా తాను స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు. వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ వారోత్సవాలను నిర్వహించాలన్నారు. పట్టణాన్ని మూడు యూనిట్లుగా తీసుకొని ఒక్కొక్క యూనిట్‌లో సిబ్బంది అందరూ ఒక రోజు అందరూ ఒకే చోట పని చేసి ఒక యూనిట్‌ను మూడు రోజుల్లో క్లీన్‌గా ఉంచేందుకు ప్రణాళిక అమలు చేయాలన్నారు. చెత్తను, వ్యర్థాలను రోడ్డుపై, కాలువలలో వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. సచివాలయ పరిధిలో ఉండే సిబ్బంది వార్డుల్లో శానిటేషన్‌కు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. అండర్ డ్రైయినేజీలో మంచినీటి పైపులపై మురుగునీరు లేకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ అంటువ్యాధులు పట్టణంలో ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగసరపు సుబ్బరాయగుప్తా, కపలవాయి విజయ్‌కుమార్, వేల్పుల సింహాద్రియాదవ్, కొట్టా కిరణ్, వాసరెడ్డి రవి, కొవ్వూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## బిసి హాస్టల్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : పట్టణంలోని బిసి సంక్షేమ బాలికల పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని సదుపాయాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడారు. స్కూల్ రూమ్‌ను, విద్యార్థినుల వసతి గదులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ ఉన్న లోపాలపై సిబ్బందిని నిలదీశారు. తక్షణమే విద్యార్థినులకు అవసరమైన వసతులలో లోపాలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థినులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను కలిసి చెప్పవచ్చన్నారు. ఆహారంలో నాణ్యత ఎట్టి పరిస్థితులలోనూ తగ్గడానికి వీల్లేదన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి వారితో కొద్దిసేపు మాట్లాడారు. ప్రజాసేవ విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. అధికారులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల పెద్దిరెడ్డి, ఖాశిం, దాస్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి : జిలానీ

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పార్టీ నియోజకర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు జూలై 18 నుండి 28వతేదీ వరకు కార్యాలయంలో జరుగుతుందన్నారు. పార్టీలో నాయకులు, కార్యకర్తలకు సమాన ప్రాధాన్యత ఉంటుందన్నారు. స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను అధినాయకునికి తెలియజేయవచ్చన్నారు. ఇప్పటికే సభ్యత్వం ఉన్నవారు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. కొత్తగా చేరదలచిన వారు తమ ఆధార్‌తో పాటు నామిని ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఫోన్ నెంబర్, రూ.500లు సభ్యత్వ రుసుం చెల్లించాలన్నారు. వీరికి పార్టీ తరపున భీమా ఉంటుందన్నారు. ప్రమాదంలో మృతిచెందితే రూ.5 లక్షలు అందుతాయన్నారు. పట్టణ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్.అష్రూఫ్, సాంబశివరావు, శ్రీనివాసరావు, రామారావు, మిరియాల సోము తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి చిన్నారి కడుపులోని అయస్కాంతం తొలగింపు

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : పొరపాటున చిన్నారి కడుపులోకి వెళ్లిన ఐస్కాంతాన్ని విజయవంతంగా డాక్టర్ ఎం.నిఖిలేష్ వెలికితీశారు. వివరాలను మంగళవారం వైద్యశాలలో ఆయన తెలియజేశారు. కనపర్తి గ్రామానికి చెందిన మొగిలి ఏలియా - రేణుకుల కుమార్తె తొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న సంధ్య ఆట లాడుకుంటూ పొరపాటున ఐస్కాంతం మింగింది. తల్లిదండ్రులు గమనించి అశ్యూర్ హాస్పటల్‌కు తీసుకువచ్చారు. డాక్టర్ ఎం.నిఖిలేష్ పాపను పరీక్షించి పది నిమిషాలలోనే ఎటువంటి శస్త్ర చికిత్స లేకుండా ఎండోస్కోపి ద్వారా ఐస్కాంతం వెలికితీశారు. ఎక్కువ సేపు ఐస్కాంతం పొట్టలో ఉంటే జీర్ణాశయానికి, ప్రేగులకు రంధ్రాలు పడే అవకాశం ఉంటుందని డాక్టర్ నిఖిలేష్ తెలిపారు. గతంలోనూ చిన్నపిల్లలు మింగిన బ్యాటరీలు, కాయిన్స్, ఎముకలు, ఆట వస్తువులు ఎండోస్కోపి ద్వారా వెలికి తీశామని డాక్టర్ ఎం.నిఖిలేష్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



## కడప - చిత్తూరు జట్ల మధ్య పోటీ

నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త : పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో మంగళవారం అండర్-16 అంతర్‌జిల్లాల బాలుర పోటీలు జరిగాయి. చిత్తూరు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన కడప జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 89 ఓవర్లకు 255 పరుగులు చేసింది. ఆ జట్టులో గైబు 69 పరుగులు చేశారు. చిత్తూరు జిల్లా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లు ఏమి కోల్పోకుండా తొమ్మిది పరుగులు చేసింది. క్రికెట్ పోటీలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, ఇన్‌చార్జి సీతాపతిరావులు పోటీలను పర్యవేక్షించారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

నరసరావుపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల పట్ల ఏపి ఎన్జీవో అసోసియేషన్ నరసరావుపేట యూనిట్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం యూనిట్ అధ్యక్షులు ఎం.రామకృష్ణ, కార్యదర్శి ఎం.ఆనంద్‌నాథ్‌లు మాట్లాడారు. ఏపి ఎన్జీవోను, జిపిఎస్ జీవోను, గెజిట్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం సంతోషమన్నారు. ఈ నెల నుండి డిఏ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షదాయకమన్నారు. రాబోయే రోజుల్లో మంచి ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాలని నాయకులు రామకృష్ణ, ఎం.ఆనంద్‌నాథ్‌లు ఆకాంక్షించారు.

## తహసీల్దార్ రామ్మోహనరావు మృతి



రెంటచింతల, జూలై 16 ప్రభాతవార్తః రెంటచింతల తహసీల్దార్ ఎస్ రామ్మోహనరావు మంగళవారం తెల్లవారుజామున బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నుంచి ఆయన ఫిబ్రవరి నెలలో ఇక్కడ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. విధులకు వస్తుండగా రైతులోనే బ్రెయిన్ స్ట్రోక్‌తో అస్వస్థతకు గురైన ఆయనను ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్సకు ఒంగోలు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇరువురు సంతానం. తహసీల్దార్ ఆకస్మిక మృతిపట్ల కార్యాలయ సిబ్బంది, పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

## పంపు ఫిల్టర్‌కు మరమ్మతులు



మాచర్ల, జూలై 16 ప్రభాతవార్తః పట్టణంలోని పురపాలక సంఘంలో ఉన్న పంపుహౌస్‌లో పంపు ఫిల్టర్ మరమ్మతులకు గురైంది. దీంతో పట్టణ ప్రజలకు నీరు సరిగ్గా అందక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావులు పంపుహౌస్‌ను పరిశీలించారు. నీటిని సక్రమంగా అందించాలన్నారు.

## మొక్కులు చెల్లించుకునేందుకు తెదేపా నాయకుల పాదయాత్ర

వినుకొండ,జులై16,ప్రభాతవార్త: ఏపీకి నారా చంద్రబాబునాయుడు సీఎం కావడం, వినుకొండ ఎమ్మెల్యేగా జీ.వీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా పట్టణంలోని 11వ వార్డు



నుంచి మదమంచిపాడు దేవస్థానం వరకు మునయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, తెదేపా, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వినుకొండ శ్రీ రామలింగేశ్వరస్వామి తిరునాళ్ళ

### లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం

వినుకొండ,జూలై16,ప్రభాతవార్త: భక్తుల పాలిట కల్పవృక్షం...పిలిస్తే పలికే దేవుడిగా...భక్తులకు కోరిన వరాలు ప్రసాదించే దేవదేవుడిగా విన్న"కొండ"పై వెలసిన స్వామి శ్రీరామలింగేశ్వరస్వామి తొలిఏకాదశి తిరునాళ్ళకు భక్తుల పూజలు అందుకునేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాభైయ్యారు. త్రేతాయుగంలో లంకాధిపతి రావణుడు సీతామాతను పుష్పక విమానంలో అపహరించుకు పోయే సమ యంలో జటాయువుతో జరిగిన యుద్ధం కారణంగా జటాయువు ఆర్తనాదాలు, సీతాదేవి ఆర్తనా దాలు విన్నకొండగా వినుకొండకు చారిత్రక ప్రాశస్త్యం కలదు. సీతాన్వేషణలో భాగంగా శ్రీరామ లక్ష్మణులు కొండపై తిరుగాడిన ఆనవాళ్ళు ఉన్నాయని, శ్రీరాములవారే స్వయంగా కొండపై శివలింగం ప్రతిష్ఠించారని భక్తుల విశ్వాసం. నాటి నుంచి నేటి వరకు కొండపై ప్రతి ఏటా తొలిఏకాదశి నాడు స్వామివారికి తిరునాళ్ళ నిర్వహిస్తున్నారు. ఆలయానికి ఉన్న ప్రాశస్త్యం దృష్ట్యా భారీ సంఖ్యలోనే భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఎమ్మెల్యే జీ.వీ ఆదేశాల మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పూజలు, విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. లోకకల్యాణ్యార్థం పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలనం, వివిధ రకాల క్రతువులు జరగనున్నాయి. భక్తులు ఘాట్‌రోడ్ మార్గం ద్వారా కొండపై ఆలయానికి చేరుకోవచ్చు. అలాగే మెట్ల మార్గం ద్వారా చిన్న కొండకు వెళ్ళేందుకు ఎలాంటి ఇబ్బంది,అసౌకర్యం కలగకుండా అధికారులు అన్నీ జాగ్రత్తలు తీసుకున్నారు. తిరునాళ్ళకు వినుకొండ ప్రాంతం ప్రజలు మాత్రమే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలోనే భక్తులు తరలిరానున్నారు.







**తొలిఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు: ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన**

తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దరి శ్ంచుకొనేందుకు కొండకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే జీ.వీ తెలిపారు. ఘాట్ రోడ్డు మార్గం ద్వారా భక్తులు ఆలయానికి చేరుకోవచ్చు అన్నారు. కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలనం దర్శనం ప్రత్యేకం కావడంతో పూర్తి స్థాయిలో అధికారులతో కలిసి అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టినట్లు చెప్పారు. ఘాట్ రోడ్డు కింద నుంచి కొండపై ఆలయం వరకు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడం, పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిలల్లు, మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా హాయిగా ఆలయానికి చేరుకోవచ్చు అన్నారు తిరునాళ్ళ సందర్భంగా పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులకు, ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగని విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంఈవో-1గా ఏసుబాబు బాధ్యతల స్వీకారం



రెంటచింతల, జూలై 16 ప్రభాతవార్తః మండల ఎంఈవో-1గా ఏసుబాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఈవో-1గా వ్యవహరించిన వేముల నాగయ్య గతనెల 30వ తేదీన రిటైర్ కావడంతో ఆయన స్థానంలో ఏసుబాబును ఇన్‌చార్జిగా నియమిస్తూ ఆర్జేడీ గుంటూరు కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సత్తెనపల్లి డిప్యూటి డీఈవోగా, నరసరావుపేట ఎంఈవోగా, నకరికల్లు ఎంఈవోగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఎంఈవో కార్యాలయ సిబ్బందితోపాటు పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## స్మైల్ ఫౌండేషన్ అన్నదానం

గురజాల, జూలై 16 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి దేవస్థానంలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మంగళవారం అన్నదానం నిర్వహించార. సీనియర్ పాత్రికేయుడు, సీపీఐ నాయకుడు, ఆర్యవైశ్య సంఘం నేత యేచూరి లక్ష్మీనారాయణ 13వ వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఉండి సుమారు 20 యేళ్ల వివిధ పత్రికల్లో సీనియర్ విలేకరుగా గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు సీపీఐ పార్టీలో అనేక ఉద్యమాల్లో పాల్గొని సేవలందించిన లక్ష్మీనారాయణ చిరస్మరణీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు బొగ్గవరపు అక్కేశ్వరరావు, ప్రభాకరరావు, దాస నరసింహారావు, బరిశెట్టి ఫణి, చీతిరాల సుబ్బారావు, వందనపు మల్లికార్జున, షరాబు లింగేశ్వరరావు, లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు యేచూరి గణేశ్వరరావు, ప్రదీప్, ప్రతాప్, మణిదీప్, శ్రీధర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు బండి రవి తదితరులు పాల్గొన్నారు.



## పులిపాడులో మిషన్ శక్తి కార్యక్రమం

గురజాల, జూలై 16 ప్రభాతవార్తః మండలంలోని పులిపాడు జడ్పీహెచ్ స్కూల్‌లో మంగళవారం మిషన్ శక్తి ప్రోగ్రాం నిర్వహించారు. డీసీపీయూ శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్దెనిమిదేళ్ల లోపు పిల్లలందరూ బాలలేనని, వారికి జీవించే, రక్షణపొందే, చదువుకునే హక్కు ఉందని అన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలన్నారు. అనంతరం భారతీయ న్యాయ సంహిత చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



## జిపిఎస్ ఆర్డినెన్స్ నిలిపివేయడం పట్ల హర్షం : ఎస్టీయు

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంలో విడుదల చేసిన జిపిఎస్ ఆర్డినెన్స్‌ను నిలిపివేయడం పట్ల ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు హర్షం వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వం న్యూపెన్షన్ పాలసీ అమలుకు చర్యలు చేపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు. పిఆర్‌సి కమిటి చైర్మన్ రాజీనామా చేసిన నేపద్యంలో కొత్త చైర్మన్‌ను నియమించాలని కోరారు . రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, జిల్లా కౌన్సిలర్ షేక్ జమీర్‌భాషా, ఎస్టీయు నాయకులు చావలి నాగమల్లేశ్వరరావు, మేకల కోటేశ్వరరావు, జయప్రకాష్, అంకమ్మరావు, సాగర్‌బాబు, ఎడుకొండలు, వెంకటస్వామి, సోమ్లానాయక్, శ్రీనివాసరావు, ఫరీసా తదితరులు పాల్గొన్నారు.



## 18న విద్యుత్ వినియోగదారుల అదాలత్

చిలకలూరిపేట,జులై16,ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారులకు ఈ నెల 18వ తేది గురువారం ఉదయం 52 ఎకరాలులో గల టిడ్కో డివిజన్ కార్యాలయం నందు విద్యుత్ వినియోగదారుల అదాలత్ మరియు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా సెషన్స్ జడ్జి యన్ విక్టర్ ఇమ్మానియేల్ పాల్గొంటున్నారని, విద్యుత్ పరమైన సమస్యలు ఏమైనా ఉన్నయెడల పరిష్కరిస్తారని తెలిపారు.

july 17MN 7 PG -GNT.qxd:july 17MN 7 PG -GNT.qxd 01/01/01 7:29 AM Page 1



## చల్లని తల్లి కార్మెల్ మాత: ఫాదర్ ఎలీషారాజ్

రెంటచింతల, జులై 16 ప్రభాతవార్తః కార్మెల్ మాత చల్లని తల్లిలాంటిదని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతుందని సాగరమాత జూనియర్, విజ్‌డమ్ డిగ్రీ కళాశాల



ప్రిన్సిపాల్ ఫాదర్ ఎలీషారాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని మాజీ సర్పంచ్ గుర్రాల రాజుచే నిర్మించిన కార్మెల్‌మాత మందిరం 6వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మెల్‌మాతను స్మరిస్తే మనకు అండగా ఉంటుందన్నారు. దేవునిపై ఆధారపడి జీవిస్తూ ఒకే కుటుంబంగా మెలగాలని, ప్రార్థన జీవితంలో భాగమవ్వాలని అన్నారు. దుష్టులను, మంచి వారిని కార్మెల్‌మాత సమానంగా చూస్తుందన్నారు. సమిష్టి దివ్య బలిపూజా నిర్వహించారు. భారీగా అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ సర్పంచ్ రాజు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యుత్ కాంతులతో మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు డేవిడ్, అగస్టీన్, కన్యాస్త్రీలు, సంఘస్తులు పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన సదస్సు

కారంపూడి, జులై 16 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలకు డయేరియా, పంచాయతీరాజ్ యాప్‌ల గురించి అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో ఈఓపీఆర్డీ సత్యప్రసాద్ మాట్లాడుతూ



సీజనల్‌గా వచ్చే వ్యాధులలో అతిసార వ్యాధి ఒకటని, దీనిని అరికట్టాలంటే ముఖ్యంగా అయిదు సూత్రాలు పాటించాలన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో చెత్తాచెదారాన్ని గుర్తించి, తొలగించి, శానిటేషన్ చేయాలి. కాలువల్లో మురుగు నిలువకుండా చేయాలి. పబ్లిక్ వాటర్ ట్యాంకులు, బోర్లలో నీటి నమూనాలు సేకరించాలి. ఓవర్ హెడ్ ట్యాంకుల్లో ప్రతి 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలి. ప్రతిఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగేలా ప్రచారం చేయాలన్నారు. మండల స్వచ్ఛభారత్ ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, పంచాయతీ కార్యర్శులు రాజు, చెన్నకేశవరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లింగయ్య, లాలు, వెంకటనరసయ్య, సత్యనారాయణరాజు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## భక్తి విశ్వాసాలకు..దైవానుగ్రహాన్ని పొందేందుకు ప్రధానమైంది..తొలి ఏకాదశి

యడ్లపాడు, జులై 16, ప్రభాతవార్త : అషాడ మాసంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. ఈ రోజు నుండి మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శయనిస్తాడు, కాబట్టి శయన ఏకాదశమి అనికూడా అంటారు. ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు, సూర్య చంద్రులు,



గ్రహాలు పరస్పర సంబంధాలు, వాటి గమనాలు బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. మనకు ప్రత్యక్షదైవమైన సూర్యుడు ధక్షిణం వైపుకు ఈ రోజు మరలుతాడు కాబట్టి ఈ రోజు నుంచి దక్షిణాయణ ప్రారంభాన్ని చూసిస్తుంది. అంతే గాక చాతుర్మాస్య వ్రతంకూడా ప్రారంభమౌతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును అచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అచరించవలెనని మన పురాణాలు చెప్పుతున్నాయి. పంచాంగం ప్రకారం నెలకు 2చొప్పున ఇరవై నాలుగు ఏకాదశులు వస్తాయి. చాంద్ర మాసం ప్రకారం మూడు సంవత్సరాలకొక సారి అధిక మాసం వస్తుంది. అలాంటప్పుడు 26 ఏకాదశులు వస్తాయి. అన్నింటిలోకి ముఖ్యంగా తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి ఎక్కువగా జరుపుకుంటాం. అష్ట కష్టాలతో తలమునకలవుతున్న మానవ జాతిని ఉద్ధరించటానికి సాక్షాత్తు శ్రీహరే ఏకాదశిని ఏర్పాటుచేసాడని, ఈ వ్రతాన్ని నియమ నిష్టలతో అచరిచిన వారు సమస్త వ్యధల నుండి విముక్తి పొందగలరని, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పద్మపురాణంలో పేర్కొన బడిందని పెద్దలు చెప్పున్నారు. ..మహాసాధ్వి అయిన సతీసక్కుబాయి ఈ శయన ఏకాదశినాడే మోక్షప్రాప్తి పొందిందని, సంతులీలాంమృత పురాణంలో చెప్పబడిందని, అందువలనే ఈ రోజు పండరీపురంలో వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి.

..ఉపవాసం : ముఖ్యంగా ఉపవాస దీక్షకు గలకారణాలు ఏమంటే విష్ణువు వరం వలన అన్నంలో దాగిన పాపపురుషుడేకాక బ్రహ్మ పాలభాగము నుండి క్రింద పడిన చెమట బిందువు రాక్షసునిగా అవతరించి నివాసమునకు చోటుఇవ్వమని, అడిగినప్పుడు బ్రహ్మ ఏకాదశినాడు భుజించు వారి అన్నములో నివసించమని, వరం ఇవ్వడంతో ఇద్దరు రాక్షసులు అరోజు అన్నంలో నిండి ఉంటారు కనుక ఉదరములో చేరి క్రిములుగా మారి అనారోగ్యం కలుగుతుందన్న హెచ్చరిక మన పురాణాలు పరోక్షంగా వెల్లడిస్తున్నాయి. అందువల్ల ఉపవాసం చేయాలని చెప్పబడింది.

..సైన్సు పరంగా వారి వారి వయస్సుబట్టి పళ్ళు, పాలు, పలహారములు(అన్నం తప్ప) తీసుకొనవచ్చును. అంతేకాక అనేక అరోగ్య రహస్యములు ఇమిడి ఉన్నాయి. లంఖణం పరమౌషధం అని అయుర్వేద శాస్త్రం చెప్పబడింది. ఉపవాసం వల్ల జీర్ణకోశాలు పరిశుద్ధమవుతాయి. ఇంద్రియ నిగ్రహాన్ని కలిగిస్తుంది. మనస్సుని, శరీరాన్ని పరిశుద్ధంచేస్తుంది. ఈ విధంగా సైన్సు పరంగా, పౌరాణికంగాను అనేక ఫలితాలను ఇస్తుందని, ఇతిహాసాలు చెప్పున్నాయి.

..ఈ వ్రతం చేసుకున్నవారిక సూర్య, చంద్ర గ్రహాములలో భూరిదానాలు ఇచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సుచేసినంత పుణ్యం లభిస్తుందని, ఏకాదశి వ్రత మహాత్యాన్ని గురించి మన పురాణాలు వివరిస్తున్నాయి.

## బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని తహశీల్దార్‌కు వినతి

యడ్లపాడు, జులై 16, ప్రభాతవార్త : బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని తహశీల్దార్ అగ్రపున్నీసాకు మంగళవారం రైతు సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



వారు వివరిస్తూ గతంలో 220కేవీ హైటెన్షన్ విద్యుత్తు లైన్ నిర్మాణంలో భాగంగా పరిహారం చెల్లించాలని, అప్పుడు రాజధాని అమరావతి కోసం ట్రాన్స్‌కో వారు 2018లో సత్తెనపల్లి నుంచి చిలకలూరిపేట వరకు 220కేవీ హైటెన్షన్ విద్యుత్తు లైన్ నిర్మించారని, విద్యుత్తు టవర్లకు అప్పట్లోనే రైతులకు నష్టపరిహారం అందజేశారని, విద్యుత్తు తీగల కింద భూములకు కూడా భూమి విలువలో 10శాతం నష్టపరిహారం అందజేయాలని లింగారావుపాలెం రైతులు న్యాయపోరాటం చేయటంతో వారికి మాత్రమే అధికారులు 2022లో పరిహారం అందజేశారని తెలిపారు. దీంతో యడ్లపాడు, మైదవోలు, తిమ్మాపురం, కారుచోల, జగ్గాపురం, ఉన్నవ గ్రామాలకు చెందిన 225మంది రైతులు అప్పటి నుంచి పరిహారం కోసం పలుమార్లు విద్యుత్తు, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తులు అందజేసినా ఫలితం లేదన్నారు. ఓసారి, కోవిడ్ అంటూ పలు కారణాలతో పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేశారని, ఇప్పటికైనా పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని పోరాటం చేస్తున్న బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నేతలు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కల్లూరి రామారావు, రైతులు ముత్తవరపు సీతారామయ్య, వెంకట్రావు, పోపూరి సోమయ్య, గోనుగుంట్ల శ్రీధర్, శ్రీనివాసరావు, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గాండ్ల అనిల్, సుబ్బారావు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి కొల్లూరు విద్యార్థిని ఎంపిక



కొల్లూరు, జులై 16,ప్రభాతవార్త : 2024సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 600మార్కులకు గాను 588మార్కులు సాధించిన కొలకలూరి ప్రేమ కీర్తనకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీట్ లభించినట్లు కొల్లూరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా ఉషాకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక హైస్కూల్లో జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య ద్వారా ప్రేమ కీర్తన పదవ తరగతి ఫలితాలలో కొల్లూరు మండల స్థాయిలో ప్రథమ స్థానం, బాపట్ల జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సొంత గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన ప్రేమ కీర్తనకు పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జ్యోతి, విద్యార్థులు అభినందించారు. భవిష్యత్తులో ప్రేమ, కీర్తన ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

## నీటమునిగిన వెద వరిసాగు పంటపొలాలు

### విత్తనాలు మురిగిపోతాయేమోనని రైతుల్లో ఆందోళన

అమృతలూరు, జులై 16, ప్రభాత వార్త: వెదపద్దతిలో వరి పంట సాగు విత్తనాలు నాటిన పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత నాలుగు రోజులుగా



కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అమృతలూరు, మూల్పూరు, కూచిపూడి, యడవూరు, బోడపాడు గ్రామాల్లో సుమారు 5వేల ఎకరాల్లో రైతులు వెదపద్దతిలో నాటిన వరి విత్తనాలు నీటమునిగాయి. విత్తనాలు వేయడానికి, దుక్కి, విత్తనాల ఖరీదు, మందులు పిచికారి చేయడానికి ఎకరాకు రూ.3500లు ఖర్చు అయిందని రైతులు అంటున్నారు. ఇప్పటికే ఐదు రోజుల నుండి విత్తనాలు నీటిలో ఉన్నాయని వర్షం ఇలాగే కొనసాగితే విత్తనాలు మురిగిపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. అయితే పొలాల్లో నీరు బయటకు పోయే మార్గం లేదని ఐరిగేషన్, డ్రైనేజ్ అధికారులు కాల్వల్లో ఉన్న తూటికాడలను తొలగించకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఐరిగేషన్, డ్రైనేజ్ అధికారులు చర్యలు తీసుకొని కాల్వల్లో పెరుకుపోయిన గుర్రపుడెక్క, తూటికాడ తొలగిస్తే పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు వెళ్లి రైతులు వరద ముంపు నుండి బయటపడే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

ఏ.ఓ లోకేశ్వరం సలహాలు: రైతులు పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే బయటకు పంపించాలని తెలిపారు. మండలంలో నీట మునిగిన పొలాల్లో వరి విత్తనాలు 500ఎకరాల్లో దెబ్బతినే అవకాశం ఉందని ఏ.ఓ తెలిపారు.

## ప్రజలు,పోలీసు యంత్రాంగం సహకారం మరువలేను

### ఎస్పీ వకుల్ జిందాల్‌ను భుజాలపై ఎక్కించుకుని అభిమానాన్ని చాటుకున్న పోలీస్ అధికారులు

### ఘనంగా ఎస్పీ వకుల్ జిందాల్‌కు ఆత్మీయ వీడ్కోలు

బాపట్ల,జులై16,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా ప్రజలు,పోలీస్ యంత్రాంగం అందించిన సహకారం మరువలేనని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.సాధారణ బదీలలో భాగంగా విజయనగరం జిల్లాకు ఎస్పీగా వెళ్తున్న వకుల్ జిందాల్ కు పోలీస్ అధికారులు మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వర్షాన్ని సైతం లెక్క చేయ్యకుండా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించారు. తొలుత



ఎస్పీ వకుల్ జిందాల్‌ను ప్రత్యేకంగా అలరించిన వాహనంలో పెరేడ్ పరిశీలన చేశారు. అనంతరం ప్లటూన్‌ల వారీగా సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు,సిబ్బంది అదించిన సహాకారం అభినందనీయమన్నారు. బదీలలో బాగంగా బాపట్ల జిల్లా నుంచి విజయనగరం జిల్లాకు వెళుతున్నప్పటికి మీ సేవలను ఎన్నడు మరువేనన్నారు. శాంతి భద్రతల



పరిరక్షణలో,నేరాల నియంత్రణ లో,క్లిష్టమైనబందోబస్తు విదులు నిర్వహించడంలో పోలీసన అధికారులు,సిబ్బంది కృషి అభినందనీయంమన్నారం. జిల్లాలో పోలీస్‌శాఖు కావల్సిన ఆర్మ్డు రిజర్వ్ కార్యాలయాన్ని,ఏమ్‌టి కార్యలయాన్ని,పరేడ్ గ్రౌండ్ సిసిఎస్ పోలీస్ స్టేషన్,డాగ్ కెన్నల్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది సంక్షేమం నిమిత్తం వాటర్ ప్లాంట్,అల్పాహార క్యాంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఎలక్షన్ విదులు,రోడ్డు ప్రమాదాల నియంత్రణ,సముద్రతీరంలో పర్యాటకుల రక్షణనిమిత్తం గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం ,నాటుసారా ,గంజాయి నియంత్రించేందుకు చేపట్టిన



వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కృషి వలనే సాధ్యమయిందన్నారు.అందరం కలిసి కట్టుగా పనిచేసినందు వలననే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందన్నారు.దీనికి హోంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునాధన్యవాదాలు తెలియజేసారు. జిల్లా వదలి వెళ్లినప్పటికి ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తన పరిదిలో చేయడానికి సిద్దంగా ఉన్నానన్నారు. పోలీస్ వ్యవస్థలో బదిలీలు సర్వసాధారమణమని,అందరినివదలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు.అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్‌ను పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.సత్కార కార్యక్రమం అనంతరం పోలీస్‌అధికారులు ఎస్పీ ని తమ భుజాలపై ఎత్తుకుని పోలీస్ కవాతు వాహానంలో ఎక్కించి పెరెడ్‌గ్రౌండ్ నుంచి పోలీస్ వాహనాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ కలిసి పూలతో అలరించిన తాళ్ళతో లాగి క్యాంపు అఫీస్ వరకు తీసుకువెళ్ళి మరళా భుజాలపై ఎత్తుకుని క్యాంపు అఫీస్‌లోపలకు తీసుకువెళ్ళి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వరరావు,ఏఆర్ డిఎస్పీ ఎస్ చంద్రమోహాన్, బాపట్ల డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ,చీరాల ఇంచార్జ్ డిఎస్పీ పి.జగదీష్‌నాయక్,ఇతర సిఐలు,ఆర్‌ఐలు ,ఎస్‌ఐలు ,ఆర్‌ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో ప్రమాదాలు,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు

బాపట్ల,జులై16,ప్రభాతవార్త: పరిశ్రమలలో ప్రమాదాలు,ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ అదేశించారు.స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ పై జిల్లా స్థాయి కమిటి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రధాన ఫ్యాక్టరీలను అధికారులు తనీఖీలు చేసి నివేధిక పంపాలన్నారు. ఇటివల విజయవాడలో ని



అల్ట్రాటెక్‌ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడంతో ప్రమాదాలపై ప్రభుత్వంఅప్రమత్తమైందన్నారు. ఫ్యాక్టరీల భద్రత పై తనీఖీ చేయాలని జివోనెంబర్ 79 ని విడుదల చేసిందన్నారు.ఈ మేరకు జిల్లాలో కాటన్,ఆక్వా,మిర్చి ప్రాసెసింగ్ చేసి తదితరమైన ఫ్యాక్టరీలలో అమోనియంవినియోగించే ఫ్యాక్టరీలు 19 ఉన్నట్లు గుర్తించామన్నారు.ప్రజలకు నష్టం జరగకుండా వాటిని తనీఖీలుచేసి భద్రతపై నివేధిక పంపాలన్నారు. ఏ ఫ్యాక్టరీలోనూ ప్రాణహాని జరగరాదని హెచ్చరించారు. ప్రమాద సంఘటనలకు తావు ఇవ్వరాదన్నారు. చట్టం పరిదిలోనే ప్రతి ఒక్క అధికారి పనిచేయాల్సి ఉందన్నారు. 15 రోజుల్లో తనీఖీలు చేసి సమగ్ర నివేధిక సమర్పించాలన్నారు. నిబందనల ప్రకారం ఫ్యాక్టరీల ఏర్పాటు,నిర్వహాణ ఉందా లేదా అనే అంశాలనుపరిశీలించామన్నారు. నిబందనలు ఉల్లంఘీస్తే తక్షణమే చర్యలు ఉంటాయన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి నడుచుకోవాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్‌బి.సుబ్బారావు ,పరిశ్రమల శాఖ జిఎం వై కృష్ణ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జి.రాఘవరెడ్డి, ఇన్స్‌పెక్టర్‌ఆఫ్ చీఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ బ్రాయిలర్ తనీఖీ అధికారి శ్రీనివాసులు ,ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఎలక్రికల్ డిఈ గీత,కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజాసేవ: ఎమ్మెల్యే వేగేశన

పిట్టలవానిపాలెం,జులై16,ప్రభాతవార్త: పార్టీలకుఅతీతంగా ప్రజలకు సేవ చేయాలని,ప్రజల మద్దతులో ప్రభుత్వం ఏర్పాటు అయిందని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో



ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడంలో అధికారులు ,నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. గ్రామాలలో సాగు నీరు మంచినీటి సమస్యలపై పారిశుధ్యం పై వర్షాకాలంలో త్రాగునీరు కాలుష్యం అయ్యే అవకాశం ఉందన్నారు.సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మ అధికారులను అదేశించారు. అధికారులు నియోజకవర్గంలో గ్రామాల్లో అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడుపర్యవేక్షణ చేస్తూ ఉండాలనివారికి సూచించారు. గత ప్రభుత్వంలో నిర్మాణంచేస్తూ సగములోఅగిపోయినటువంటి ప్రభుత్వ కార్యాలయాలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్ ,ఎంపిడివో ,అన్ని పంచాయితీల కార్యదర్శులు,ఎంపిపిలు,ఆర్ అండ్ బి ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన పారిశుద్ధ్యంపై కమిషనర్ ఆగ్రహం

### --జిఎంసీ సీఎంహెచ్‌ఓ సరెండర్-శానిటరీ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 16,ప్రభాతవార్త : నగరంలో ప్రజారోగ్యానికి భంగం కలిగేలా పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండడం పలు ప్రాంతాల్లో పారిశుద్యం అద్వాన్నంగా ఉండడం,సమగ్ర పర్యవేక్షణ లోపం పై నగరపాలక సంస్థ సిఎంఓహెచ్ డాక్టర్ ఆషాని సరెండర్ చేస్తున్నామని,బృందావన్ గార్డెన్స్ శానిటరీ ఇన్‌సెక్టర్ ఎన్‌వివిఎస్ ప్రసాద్ ని సస్పెండ్,కొత్తపేట



శానిటరీ ఇన్‌స్పెక్టర్ హిదయతుల్లా పై చార్జెస్ ఫ్రేం చేసి, అక్కడి నుండి బదీలీ చేస్తున్నామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.మంగళవారం కమీషనర్ వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి ఆయా ప్రాంతాల్లో రోడ్ల వెంబడి చెత్తకుప్పలు ఉండడం,కార్మికులు ప్రధాన రోడ్ల స్వీపింగ్ ప్రారంభిచక పోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసి,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వార్డు సచివాలయం వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు.నగరంలోని పలు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు,ఇన్‌స్పెక్టర్ నిర్దేశిత సమయం విధుల్లో ఉండడం లేదని,ప్రధానంగా మస్టర్‌కి కూడా హాజరు కావడం లేదని తమ దృష్టకి వచ్చిందని,బుధవారం నుంచి మస్టర్లను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు.ప్రతిరోజు ఉదయం 6గంటల కల్లా కార్మికులు,కార్యదర్శులు,ఇన్‌స్పెక్టర్లు,సూపర్‌వైజర్లు హాజరు నివేదిక తమకు పంపాలని,ప్రతి ఒక్కరూ వైర్ లెస్ సెట్ తప్పనిసరిగా వినియోగించాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు.వార్డు సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరుశాతం జరగాలని,సచివాలయం పరిధిలో చెత్తసేకరణ సమయం ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు.మస్టర్ అయిన వెంటనే ప్రధాన రహదార్ల స్వీపింగ్ ప్రారంభించాలని,శానిటేషన్ కార్యదర్శులు కార్మికుల పనిని దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మధ్యాహ్నం ప్రాధాన్యత క్రమంలో గ్యాంగ్‌వర్క్ జరగాలన్నారు.పర్యటనలో ఎంహెచ్‌ఓ మధుసూదన్,శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలుఇవ్వాలి

బాపట్ల,జులై16,ప్రభాతవార్త: ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో మంగళవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించి 2024 25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన వార్షిక



ప్రణాళికను అమోదించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటమురళీ మాట్లాడుతూ వ్యవసాయం పై అధారపడిన బాపట్లజిల్లాలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రుణసదుపాయం కల్పించాలన్నారు. ప్రాధాన్యత,ప్రాధాన్యత లేని రంగాలకు కలిపి మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,443,60 కోట్ల రుణం ఇవ్వాలని రూపొందించిన ప్రణాళికను అమోదిస్తున్నట్లు కమిటి చైర్మన్,కలెక్టర్ ప్రకటించారు.ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ.11,719 కోట్లు రుణాలు ఇవ్వాలన్నారు. ప్రాధాన్యత లేనిరంగాలకు రూ.1,724కోట్ల రుణాలు ఇవ్వాలని వివరించారు. ప్రాధాన్యత రంగంలోనే తొలి ప్రాధాన్యతగావ్యవసాయానికి రూ.10,053 కోట్లరుణాలు ఇవ్వాలన్నారు.సూక్ష్మ,చిన్నమధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,153,33 కోట్లు కేటాయించలన్నారు.విద్యారుణాలు,గృహనిర్మాణాలు,విద్యుద్ధీకరణ సామాజిక అవసరాలు,తదితరమైన ప్రాధాన్యతరంగాలకు రూ.512 కోట్లు రుణాలుఇవ్వాలన్నారు. బాపట్ల జిల్లా ఎర్పడినతరువాత నుంచి రూ.20,272 కోట్లు రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయరంగానికి రూ. 12,792 కోట్లు రుణాలు,పరిశ్రమలకు రూ.1,611 కోట్లు,ఇవ్వడం జరిగిందన్నారు. యాంత్రిక పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకమివ్వాలన్నారు. ఆర్‌బిఐ నిబందనల ప్రకారం గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.10,743 కోట్ల రుణం ఇవ్వాలని లక్ష్యం కాగా రూ.12,792 కోట్ల రుణాలు పంపిణి జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత నివ్వాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ బ్యాంక్ అధికారులంతా సహాకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీల సామాజిక అభివృద్ధికి రుణసదుపాయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు,లీడ్ బ్యాంకు కన్వీనర్ మాదురి,ఎల్‌డిఎం శివకృష్ణనాబార్డు డిడిఎం రవికుమార్,ఆర్‌బిఐనవీన్,వివిధ బ్యాంకుల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యశాలను పరిశీలించిన నేషనల్ హెల్త్ మిషన్ బృందం


తెనాలి, జులై 16, ప్రభాతవార్త : పట్టణంలోని జిల్లా వైద్యశాలను మెరుగైన వైద్యశాలగా తీర్చిదిద్దే కార్యచరణకు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రూపకల్పన చేపట్టిన క్రమంలో తెనాలి జిల్లా వైద్యశాలను నేషనల్ హెల్త్ మిషన్‌కు చెందిన 18మంది ప్రతినిధుల బృందం మంగళవారం పరిశీలించారు.



జిల్లా వైద్యశాలలోని ఓపి విభాగాన్ని, ల్యాబ్‌లను, పలు వార్డులను పరిశీలించారు. వైద్యశాలలో రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. వైద్యశాలలో రోగులకు అందుతున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు వైద్యశాలలో అమలవుతున్న తీరుపై ఆరాతీశారు. కేంద్ర ప్రభుత్వ ట్రెడిషనల్ సెక్రటరీ అనురాధ పట్నాయక్ నేతృత్వంలోని బృందం సభ్యులు తల్లి పిల్లల వైద్యశాలలోని పలు విభాగాలను పరిశీలించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. పరిశీలన బృందంలో వివిధ ప్రాంతాలకు చెందిన 18మంది వైద్య విభాగం అధికారులు పాల్గొన్నారు. ఎంఓహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ స్టేట్ సీనియర్ ఆఫీసర్, కేరళకు చెందిన కె.జీవన్‌బాబు, డిప్యూటీ కార్యదర్శి కస్తూబ్‌గిరి, డాక్టర్ రంజన్‌చౌదరి, అభిషేక్ శ్రీవత్సవ, డాక్టర్ ఆర్.ఎస్.పూనం, డాక్టర్ నితీనిగం, సయ్యద్ జాకీర్ హుస్సేన్, అభిషేక్ దిష్టి, డాక్టర్ రజీనిష్‌కుమార్, హెల్త్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అనిత్‌రాయ్, మహేంద్రయాదవ్, డాక్టర్ అర్చనవర్మ, అరుణ్‌పివి, డాక్టర్ ఎం.ప్రసాద్, నీరజ్‌శ్రీనివాస్, డాక్టర్ సునీల్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ సుబ్రమణ్యరాజు, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, ఎఓ డాక్టర్ మిజ్జదాబేగం తదితర వైద్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫిర్యాదుతో ఉపాధ్యాయునిపై విచారణ

తెనాలి, జులై 16,ప్రభాతవార్త : మండల గ్రామమైన పెదరావూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు నాగేశ్వరరావుపై జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ డప్యూటీ అధికారిని శాంతకుమారి మరియు అధికారులు విచారణ చేపట్టారు. పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు



షేక్ యాస్మిన్, బి.అవంతిక, ఎన్.సుప్రజలు కలసి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు బోధన సరిలేదని, ఆయనను బదిలీ చేయాలని వివరించారు. విద్యార్థినుల ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ విచారణకు జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ పాఠశాలలో విచారణ చేపట్టారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడగా, వారు ముక్త కంఠంతో తెలుగు ఉపాధ్యాయుడిని బదిలీ చేయాల్సిందేనని కోరారు. తెలుగు బోధనలో లిఖితపూర్వకంగా ఆయన చేసిన తప్పిదాలను వెల్లడించారు. దీంతో స్పందించిన అధికారులు నాగేశ్వరరావును జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. తెలుగు ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు గతంలో పెద్ద ప్రమాదం జరగటం వల్ల అనారోగ్య సమస్యలకు గురి కావటం జరిగిందని, అప్పటి నుంచి తన మాట నంగిగా వస్తుందని తెలుగు నిదానంగా విద్యార్థులకు బోధన చేస్తున్నారని, తాను నిదానంగా చెప్పటం వల్ల విద్యార్థులకు అర్థం కావటం లేదని తనపై ఫిర్యాదు చేశారని తెలిపారు.

## ఆక్రమణల తొలగింపులో అధికారులు దూకుడు


తెనాలి, జులై 16. ప్రభాతవార్త : తెనాలి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించే క్రమంలో అధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణల తొలగింపులో మున్సిపల్ అధికారులు దూకుడు పెంచారు. స్థానిక చినరావూరు పార్కు నుండి కన్యకాపరమేశ్వరి టెంపుల్ వరకు రోడు ప్రక్కన సైడ్ కాల్వలను ఆక్రమించి



వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు మంగళవారం ప్రొక్లెయినర్‌లతో ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారు. పలు చోట్ల వ్యాపార సంస్థల వారు ఒక్కింత అసహనాన్ని వ్యక్తం చేసినా అధికారులు మాత్రం నిర్మోహమాటంగా తొలగింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో కాలుష్యాన్ని పెంచే అనారోగ్య సమస్యలకు కారణమయ్యే కోనో కార్పస్ ఏడు ఆకుల చెట్లను సైతం నేలమట్టం చేశారు. బోసురోడ్డులో రోడ్డు ప్రక్కన వాకింగ్ ట్రాక్ కనపడకుండా ఆక్రమణలు చేసి ఇప్పటి వరకు వ్యాపారాలు నిర్వహించుకున్న వారు అధికారుల నిర్ణయాలకు తలొగ్గి తమ దుకాణాలను సర్దుకున్నారు. మున్సిపల్ వాహనాలు, అధికారులు ఎక్కడిక్కడ ఆక్రమణలు తొలగింపులో క్రీయాశీలకంగా వ్యవహరించారు. ఇప్పటి వరకు రోడ్డుకు ఒకవైపునే ఆక్రమణలు తొలగింపు జరిగింది. రెండో వైపు కూడా ఆక్రమణలు తొలగింపు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

## పెదరావూరు శివాలయంలో భారీ చోరీ

తెనాలి, జులై 16, ప్రభాతవార్త : మండలంలోని పెదరావూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఎంతో



ప్రాధాన్యత ఉంది. పురాతనమైన ఈ దేవాలయంలో ఇప్పటి వరకు మూడు సార్లు చోరీలకు పాల్పడి విఫలమైన దుండగులు సోమవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. గుర్తు తెలియని అగంతకులు ఆలయానికి వేసిన తాళాలు పగలకొట్టి గర్భాలయంలోకి చొరబడి భ్రమరాంబ అమ్మవారి బంగారు ఆభరణాలు చోరి చేశారు. సోమవారం రాత్రి 7.45నిమిషాలకు పూజారులు తమ విధులు ముగించుకుని తాళాలు వేసి వెళ్ళామని తిరిగి తెల్లవారు ఝూమున 3.45నిమిషాలకు గుడికి వచ్చి చూడగా తలుపుల తాళాలు పగలకొట్టినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలను ఆలయ ఈవో శ్యామ్ సుందర్‌బాబు, పోలీసులకు సమాచారం అందించారు. ఆలయంలో ప్రధానంగా అమ్మవారికి అలంకరించే రూ.2లక్షలు విలువైన బంగారు ఆభరణాలు చోరికి గురైనట్లు గుర్తించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దుండగలు ఎంతో చాకచక్యంగా సిసి కెమెరా వైర్లు కత్తిరించి, హార్డ్ డిస్కులను సైతం ఎత్తుకెళ్ళడం గమనార్హం. ఎంతో ప్రసిద్ది చెందిన ఆలయంలో ఇలా చోరీ జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. కాగా మూడు రోజుల క్రితం భట్టిప్రోలు, వెల్లటూరు గ్రామాలతో సహా, కృష్ణాజిల్లాలోని పలు ఆలయాల్లో చోరి చేసిన ముఠా ఇక్కడ కూడా చోరికి పాల్పడి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

## బాలిక అనుమానాస్పద మృతి

చెరుకుపల్లి, జులై 16,ప్రభాతవార్త : చేబ్రోలులోని కొత్తరెడ్డిపాలెంకు చెందిన 8వ తరగతి మైనర్ బాలిక అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. బాలిక అదే గ్రామంలో గ్యాస్ డెలివరీ బాయ్ ఇంట్లో విగతజీవిగా పడి ఉండటాన్ని గురించి కుటుంబీకులు తల్లడిల్లిపోయారు. ఆమె మెడపై గాయాలు కనబడటంతో హత్యకు గురై ఉండొచ్చని భావిస్తున్నారు. శైలజ ఆమె అన్నయ్య సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్ళాడు. బడి ముగియగానే బాలుడొక్కడే ఇంటికి తిరిగి వచ్చాడు. చెల్లి ఏదని తల్లి ప్రశ్నించడంతో వెంటనే ఆ బాలుడు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను అడిగాడు. ఒంట్లో బాగోలేదని మీ చెల్లి మధ్యాహ్నం వెళ్ళిపోయినట్లు వారు చెప్పారు. దీంతో తల్లి



కుమారుడు కలసి ఊళ్ళో వెతికారు. ఆ క్రమంలో గ్యాస్ డెలివరీ బాయ్ నాగరాజు ఇంటి వద్ద చెల్లిలి చెప్పులు ఉండటాన్ని బాలిక అన్న గుర్తించాడు.కిటికీలో నుంచ చూస్తే చెల్లెలు మంచంపై విగతజీవిగా కనిపించింది. విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు ఇంటి తాళం పగలకొట్టి, బాలికను బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలికను గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆసుపత్రి వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న బంధువులు బాలిక మృతికి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఆమెను ఒంటరిగా బయటకు పంపిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాగరాజుకు పెళ్ళయినా, మూడేళ్ళుగా ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నాడని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. బాలిక తల్లిదండ్రులు నాగరాజుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తెలంగాణ సిఎంతో హీరో సాయి దుర్గ తేజ్ భేటీ!



తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డితో, మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గా తేజ్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మీటింగ్‌లో మంత్రి కొండా సురేఖతో పాటు కాంగ్రెస్ ఎంపీ చామాల కిరణ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి ఉన్నారు. కాగా మొదట్నుంచీ సామాజిక స్పృహ ఉన్న హీరోల్లో సాయి దుర్గా తేజ్ ముందు వరుసలో ఉంటారు. ఇటీవల 'సత్య' అనే సామాజిక సందేశం ఉన్న సినిమాతో దేశ సైనికుల త్యాగాలు, వారి కుటుంబ త్యాగాలు అందరికి తెలిసేలా చేసిన సాయి దుర్గా తేజ్, ప్రభుత్వం తరపున చేపట్టే రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్య క్రమాల్లో కూడా పాల్గొనేవారు. తాజాగా తండ్రి, కూతురి మధ్య ఉన్న అనుబంధానికి మచ్చ తెచ్చేలా యూట్యూబ్‌లో ఓ విడియోను కామెంట్ చేసిన వ్యవహారంలో యూట్యూబర్ ప్రనీత్ హనుమంతు నీచ బుద్ధిని సాయి దుర్గ తేజ్ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం దృష్టికి తెచ్చిన విషయం విదితమే. కుటుంబ విలువలకు మచ్చ తెచ్చేలా ఫన్ పేరుతో చిన్న పిల్లలను ట్రోల్ చేస్తున్న ప్రణీత్ హనుమంతు లాంటి వారిని కఠినంగా శిక్షించాలని ట్వీట్ చేశారు సాయి దుర్గ తేజ్. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సిఎం భట్టి స్పందించగా, ప్రణీత్‌తో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి విదితమే. అయితే ముఖ్యమంత్రితో పాటు తెలంగాణ ప్రభుత్వం సకాలంలో తన ట్విట్‌కు స్పందించిన తీరుకు కృతజ్ఞతగా సాయి దుర్గ తేజ్ ముఖ్యమంత్రిని కలిసి తన అభినందనలు తెలియచేశారు.

# 'డార్లింగ్' పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది

నేచురల్ స్టార్ నాని

ప్రియదర్శి, నభానటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నెక్స్ట్ మంత్ సరిపోదా శనివారం ప్రమోషన్స్ స్టార్ట్ అవుతాయి. దర్శి వలన కొంచెం ముందుగానే స్టార్ట్ అయినట్టు. ఈ ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా వుంది. డార్లింగ్ టీజర్ ట్రైలర్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్‌తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ ఎమోషన్ లవ్ యాక్షన్.. ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శిలాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ సబ్జెక్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. డైరెక్టర్ అశ్విన్‌గారి ఆల్ ది వెరీ బెస్ట్, ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్‌లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. జులై 19న సినిమా రిలీజ్ అవుతుంది, ఖచ్చితంగా చూస్తాను. ఈ శుభ సందర్భంలో మీతో ఒక విషయం చెప్పాలి. నా వాల్ పోస్టర్ బ్యానర్ నెక్స్ సినిమాలో దర్శినే హీరో. జగదీశ్ ఈ మూవీకి డైరెక్టర్. జానర్ మిగతా వివరాలు త్వరలో చెప్తాం. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చిన్నప్పుడు చిరంజీవిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్‌కి నాని అన్న ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దరిలో వెళ్లే అర్జునుడిలా, నాని అన్నని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్‌యూ. ఈ వేడుకకు గెస్ట్‌గా వచ్చిన శివలెంక కృష్ణప్రసాద్‌తో పాటు అందరికీ థాంక్‌యూ. ఒక మంచి సినిమా మీకు మళ్లీ తిరిగివ్వాలి. మీకు మాకిస్తున్న ప్రేమని రెండింతలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను. జులై 19న మీతో కమ్యూనికేట్ చేస్తా, మిమ్మల్ని ఎంగేజ్ చేస్తా. మీరు థియేటర్‌కి వస్తే మా టీం తరఫున మీరు అనుకున్నదాని కంటే ఎక్కువ ప్రేమ ఇస్తా.. ఐలవ్‌యూ అల్ అన్నారు. డైరెక్టర్ అశ్విన్‌రామ్ మాట్లాడుతూ, నాని ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా వుంది. కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరోనాని. డార్లింగ్ టీం అందరికీ పేరు పేరు నా థాంక్ యూ. మా ప్రొడ్యూసర్స్ నిరంజన్, చైతన్య కంటెంట్‌ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. జులై 19న సినిమా వస్తుంది. తప్పకుండా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ, నానికి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయన ఈ ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జులై19 డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.



# 'ఆల్ఫా'కి శార్వరి రెడీ..

రెయిజింగ్ స్టార్ శార్వరి తన కెరీర్ బెస్ట్ మూవీ ఆల్ఫా షూటింగ్‌కి సిద్ధమవుతున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ సినిమాగా తెరకెక్కుతోంది ఆల్ఫా. ఆలియా భట్ ఈ సినిమా సెట్స్‌లో ఆల్రెడీ జాయిన్ అయ్యారు. ఇప్పుడు శార్వరి వంతు వచ్చింది. శార్వరి సోషల్ మీడియాలో హాట్ మండే మోటివేషన్‌ని పోస్ట్ చేశారు. తాను



చేస్తున్న వర్కవుట్స్ గురించి చెప్పడమే కాదు, తన ఫ్యాన్స్‌ని, జనాలను కూడా మోటివేట్ చేసేలా ఉంది శార్వరి పోస్ట్. వర్కవుట్స్‌ని అస్సలు మిస్ కావద్దంటూ ఆమె పెట్టిన పోస్టుకు లైకుల పరంపర కొనసాగుతోంది. అంతే కాకుండా ప్రతి రోజూ వర్కవుట్ చేస్తే ఎంత ఫిట్‌గా ఉంటారో ఆమె పోస్ట్ చేసిన పిక్స్ చెప్పకనే చెబుతున్నాయి. శార్వరి ప్రస్తు తం నిఖిల్ అద్వానీ వేదాలో నటిస్తున్నారు. ది రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవైల్ దర్శకత్వంలో యాష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఆల్ఫాలో కెరీర్ బెస్ట్ రోల్ చేస్తున్నారు.

# జులై 19న 'పేక మేడలు'



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వ్యవహరించి హీరోగా చేసిన సినిమా 'ఎవరికీ చెప్పొద్దు' థియేటర్, ఓటిటిలో మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే ప్రొడక్షన్ హౌస్ నుంచి రెండవ సినిమాగా పేక మేడలు రాబోతోంది. ఈ సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్‌కిషన్ గతంలో 'నాపేరు శివ','అంధగారం', 'గాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్‌కి మంచి స్పందన లభించింది. కామెడీతోపాటు మధ్యతరగతి ఫ్యామిలీ ఎమోషన్స్‌ని చాలా బాగా చూపించారు. ఉమెన్ ఎంటర్‌టైన్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమాఇది. ఇంతకుముందు వినూత్న రీతిలో క్యూఆర్‌స్కాన్‌తో, బంతితో హీరోచేసిన ప్రమోషన్స్ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఇక ఇప్పుడు అదే తరహాలో ప్రమోషన్ చేస్తూ పెయిడ్ ప్రీమియర్స్ టికెట్ రేట్ 50 రూపాయలకే పెట్టి వైజాగ్, విజయవాడ, హైదరాబాద్‌లో పలు ప్రదేశాల్లో ప్రత్యేక షోలు వేస్తున్నారు. కొత్తగా చేస్తున్న ఈ ప్రమోషన్స్ చూసి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్స్ ముందుకు వచ్చి సినిమాని విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ నెల 19న పేకమేడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, సినిమా ట్రైలర్‌కి చాలా మంచి స్పందన లభిస్తుంది. ప్రొడ్యూసర్ రాకేష్‌వర్రే చాలా సపోర్ట్ చేశారు. సినిమాల్లో నటించిన నటీనటులందరూ బాగా సహకరించారు. ప్రేక్షకులు కూడా మేము ఏ ప్రమోషన్స్ చేస్తున్నా ఆదరిస్తూ సపోర్ట్ చేస్తున్నారు. ఈ నెల 19న సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాం. కంటెంట్ ఉన్న సినిమాలు తెలుగు ప్రేక్షకులు ఎలా ఆదరిస్తున్నారో మా సినిమా కూడా అలాగే ఆదరిస్తారని ఆశిస్తున్నాము. కచ్చితంగా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అని నమ్మకంతో ఉన్నాను అన్నారు. నటీనటులు: వినోద్‌కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్‌యోగిరాజ్, అనూషనూతల, గణేష్‌తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఓపి: హరిచరణ్ కె., ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్‌సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా.

# 'మనోరథంగల్' ట్రైలర్



భారత దేశంలోని అతి పెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, మలయాళ చిత్రసీమలో కొత్త శకానికి నాంది పలికే సరికొత్త వెబ్‌సిరీస్'మనోరథంగల్'ను ప్రారంభించారు. ఈ వెబ్ సిరీస్ తొమ్మిది కథలకూ ఓ కనెక్షన్ ఉంటుంది. 9మంది సూపర్‌స్టార్‌లు, 8మంది లెజెండరీ దర్శకులతో ఈ వెబ్ సిరీస్ జీ5లో రాబోతుంది. తొమ్మిదికథలకు ఎనిమిది మంది టాప్ డైరెక్టర్లు దర్శకత్వం వహించారు. ముమ్ముట్టి, మోహన్‌లాల్, ఫహదా ఫాసిల్, జరీనా, బిజు మీనన్, కైలాష్, ఇంద్రన్స్, నేదుమడి వేణు, ఎంజీ పనికర్, సురభి లక్ష్మి ఇంద్రజిత్, అపర్ణబాలమురళి, శాంతి కృష్ణ, జాయ్ మాథ్యూ, పార్వతి తిరువోతు, హరీష్ ఉత్తమన్, మధు, ఆసిఫ్ అలీ వంటివారు ఈ తొమ్మిది కథల్లో నటించారు వీటికి ప్రియదర్శన్, రంజిత్, శ్యామ్‌ప్రసాద్, జయరాజన్ నాయర్, సంతోష్ శివన్, రతీష్, అంబట్, అశ్వతి నాయర్ వంటి వారు దర్శకత్వం వహించారు.జీ5 ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మనీస్ కల్రా మాట్లాడుతూ, జీ5లో రానున్న మనోరథంగల్‌తో మాలీవుడ్ టాలెంట్ అంతా ఒకే చోటకు రానుంది. ఇది ఎమ్‌టి వాసుదేవన్‌కు నాయర్‌కు నివాళిలా ఉంది అని అన్నారు. వీక్షలకు తమ స్థానిక భాషలో చూసేందుకు వలుగా 'మనోరతంగల్'ని హిందీ, తమిళం, కన్నడ, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేస్తున్నామని అన్నారు. దర్శకుడు ప్రియదర్శన్ మాట్లాడుతూ, కలలు కనడం జీవితంలో ఒకభాగమని నేను సినిమా తీయాలని కలలు కన్నాను. వాసుదేవన్ నాయర్‌తో సినిమా చేయడంతో నా కల నిజమైంది. ఈ కలను నిజం చేసిన దేవుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఇంద్రజిత్ మాట్లాడుతూ, ఎమ్‌టి వాసుదేవన్ నాయర్ స్క్రిప్ట్‌లో హీరోగా నటించే అవకాశం మళ్లీ వచ్చింది.ఎంటిగారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. బిజు మీనన్ మాట్లాడుతూ, ఎం.టి.వాసుదేవన్ నాయర్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఎప్పటి నుంచో నటించాలని అనుకుంటున్న అదృష్టవశాత్తు కలనేరవేరింది.మమ్ముట్టి మాట్లాడుతూ, ఈ సాయంత్ర మలయాళ సినిమాలకు ప్రత్యేకమైనది మన పరిశ్రమలో ఇలాంటి వెబ్‌సిరస్‌లు రావడం చాలా అరుదు. నాకు ఎం.టి.వాసు దేవన్‌నాయర్‌తో సన్నిహిత సంబంధముంది. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు.




# 'రోటి కపడా రొమాన్స్' సాంగ్ విడుదల

ముఖ్య అతిథిగా మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్



'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కం వేణుగోపాల్.. సృజన్‌కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్' హర్ష నర్రీ, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేక, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని గలీజ్ సాంగ్ ఆవిష్కరణ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ ఇటీవల ప్రివ్యూ వేశాం. సినిమా అందరికీ బాగానచ్చింది. సినిమాలో ఈ గలీజ్ సాంగ్‌ను చూసిన వాళ్లంతా ఈ సాంగ్‌ను విడుదల చేయమని కోరారు. అందరి కోరిక మేరకు ఈరోజు విశ్వక్‌సేన్ చేతుల మీదుగా ఈ సాంగ్‌ను విడుదల చేశాం. తప్పకుండా చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ విశ్వక్ మాకు ఎప్పుడూ సపోర్ట్‌గా వుంటాడు. కొత్తవాళ్లకు చాలా మందికి విశ్వక్ ఎంతో హెల్ప్ చేస్తున్నాడు. ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. దర్శకుడు విక్రమ్ రెడ్డి ఎంతో ప్రతిభావంతంగా చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇటీవల యూత్ పీపుల్‌కు షో వేశాం. వాళ్ల ఫీడ్‌బ్యాక్‌తో మాలో మరింత కాన్ఫిడెంట్ వచ్చింది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. రాహుల్ ఈ గలీజ్ సాంగ్‌ను ఎంతో బాగా పాడాడు. విశ్వక్ ఈ కార్యక్రమానికి వచ్చి సపోర్ట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నానని అన్నారు. దర్శకుడు విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా విజయంపై చాలా విశ్వాసంతో వున్నాం. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే మనసు వుంది. అందుకు అతను ఈ రోజు మంచి స్థాయిలో వున్నాడు. ఈ సినిమా లాంగ్ జర్నీ. సినిమా గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి. విశ్వక్ మాట్లాడుతూ, నిర్మాత బెక్కం వేణుగోపాల్‌కు మంచి టేస్టు వుంది. లవ్‌స్టోరీస్ మీద మంచి జడ్జిమెంట్ వుంది. ప్రతి సినిమాను ఎంతో ఫ్యాషన్‌తో నిర్మిస్తాడు. ఈ సినిమా టీమ్‌ను, హీరోలను చూస్తుంటే నాకు ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి. హీరోలు, హీరోయిన్స్ చక్కగా వున్నారు. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి పేరు తీసుకురావాలి. ఈ సినిమాను థియేటర్‌లో అందరూ చూడాలి. నిర్మాతలకు మంచి వసూళ్లు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షనర్రీ, సందీప్‌సరోజ్, తరుణ్, సుప్రజ్‌రంగా, సోనూఠాకూర్, మేఘలేఖ, తదితరులు పాల్గొన్నారు. హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, కొరియోగ్రఫీ: జేపీ మాస్టర్ కాస్ట్యూమ్ డిజైనర్: అశ్వంత్ భైరి, ప్రతిభారెడ్డి, అసోసియేట్ ప్రొడ్యూసర్ : నాగార్జున వడ్డె, డీవోపీ: సంతోష్‌రెడ్డి, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, ఆర్ ఆర్ ధ్రువన్, వసంత్.జి, పాటలు: కృష్ణకాంత్, కాసర్ల శ్యామ్, రఘురామ్,ఎడిటర్: విజయ్‌వర్ధన్, నిర్మాతలు: బెక్కం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జం, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: విక్రమ్ రెడ్డి తదితరులు.

# 'రేవు' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

ఆగస్టు రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ రేవు. వంశీరామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్‌పై నిర్మాత డా.మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాణ సూపర్ విజన్ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తున్న రేవు సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ, రేవు సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమా ప్రమోషన్‌లో జర్నలిస్ట్‌లు ఎంత ఇపార్టెంట్ అనేది మనకు తెలుసు. ప్రభు నాకు చాలా కాలంగా పరిచయం అన్నారు. నిర్మాత పర్యవేక్షణ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ, రేవు సినిమాను యంగ్ టీమ్ అంతా కలిసి ప్యాషనేట్‌గా రూపొందించారు. ఈ మూవీ కంటెంట్ చూశాకా చాలా ఇంప్రెస్ అయ్యాను. నా మిత్రుడు సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేనేని రాంబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా డా.మురళీ గింజుపల్లి నిర్మాణంలో రేవు సినిమాను మీ ముందుకు తీసుకువస్తుండడం సంతోషంగా ఉంది అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ మా రేవు సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ గారికి థాంక్స్. రేవు సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషనల్ కలిసి మంచి కథతో మీ ముందుకు రాబోతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్‌పులి మాట్లాడుతూ రేవుచిత్రాన్ని ఇంతవరకు తీసుకువచ్చిన నిర్మాణ పర్యవేక్షణ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత పర్వతనేని రాంబాబు, నిర్మాతలకు మా చిత్ర బృందానికి నాకు అన్నివిధాలా సహకరించినందుకు కృతజ్ఞతలు అన్నారు.



17-7pg5.qxd:17-7pg5.qxd 01/01/01 6:34 AM Page 1



# అధ్యక్ష పదవికి ట్రంప్‌ను ఖరారు చేసిన రిపబ్లికన్ పార్టీ

## అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఒహాయో సెనేటర్ జెడివాన్ ఎంపిక



**మిల్వాకీ,(అమెరికా), జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరు అధికారికంగా ఖరారు చేసారు. మిల్వాకీలో జరిగిన పార్టీజాతీయ సదస్సులో ప్రతినిధులంతా ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడివాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టౌన్‌లో జన్మించిన జెడివాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థికపరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలివెళ్లిపోయారు. వాన్స్ తాతయ్యదగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయంనుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లాజర్నల్ సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన హిల్‌బిల్లీ ఎలెజీ పుస్తకం అత్యధికంగా అమ్ముడుకావడంతోపాటు సినిమాగా రూపొందింది. సాంకేతిక ఆర్థికరంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేటర్ ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలు విమర్శించిన ఆయన చివరకు విధేయుడిగా మారారు.

**వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి:** జెడివాన్స్ సతీమణి తెలుగు మూలాలున్న వ్యక్తి కావడం విశేషం. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఉషా చిలుకూరి యేల్ యూనివర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయసంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేసారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టిపెరిగారు. పటిష్టమైన విద్యానేపథ్యం ఉన్న ఆమె యేల్ యూనివర్సిటీలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గాను, యేల్ లాజర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేసారు. నాలుగేళ్లపాటు అదే యూనివర్సిటీలో ఆమె అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్‌వింగ్ లిబరల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేసారు. 2014లో ఆమె డెమొక్రటిక్ పార్టీ కార్యకర్తగా నమోదయ్యారు. యేల్ లా స్కూలులోనే ఉషా, జెడివాన్స్ తొలి సారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకించి హిందూ సాంప్రదాయంలో కూడా పెళ్లిచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలకపాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలిచారు. హిల్ బిల్లీ ఎలెజీ రచనలో ఆయనకు సాయంగా ఉన్నారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్న సమయంలో ప్రచారంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను ధీటుగా తిప్పికొట్టారు. గతనెల ఫాక్స్ అండ్‌ఫ్రెండ్స్‌తో జరిగిన ఇంటర్వ్యూలో భర్త ఉపాధ్యక్ష అభ్యర్థిత్వంపై సందిగ్ధత నెలకొన్నట్లు వెల్లడించారు. 2015నుంచి ఆమె న్యాయసంబంధిత వ్యవహరాల సంస్థలు, మున్గర్, టోల్స్, ఓస్లాన్‌లో కార్పొరేట్ లిటిగేటర్‌గా కొనసాగుతున్నారు.

## చెవికి బ్యాండేజీతోనే పార్టీ సదస్సుకు హాజరైన ట్రంప్


### ఘనస్వాగతం పలికిన సభ్యులు



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ జాతీయ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. రెండో రోజుల క్రితం ట్రంప్ మృత్యువు నుంచి రెప్పపాటులో తప్పించుకున్న సంగతి తెలిసిందే. ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆయన ఈ సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు ఆయన చెవికి బ్యాండేజ్‌తో కనిపించారు. సదస్సు జరుగుతోన్న గదిలోని స్క్రీన్‌పై ట్రంప్ కనిపించగానే సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. ఆయన పేరుతో ఉన్న ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ అనుకూలంగా నినాదాలు చేశారు. ఆయన ఆ గదిలోకి ప్రవేశించగానే 'గాడ్ బ్లెస్ ద యూఎస్ఏ' అని గాయకుడు లీ గ్రీన్‌వుడ్ ఆలపించారు. ఆయన ఆ పాట వింటూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ఆయన తన ఆమోదాన్ని తెలుపుతూ ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియా సభలో కాల్పుల ఘటన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోవాల్సివాడినే. ఇదొక చిత్రమైన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. చెవిపై రక్తమోడుతూ పిడికిలి బిగించి నినదిస్తున్నట్లున్న తన ఫొటో గురించి ట్రంప్ మాట్లాడుతూ అది ఎన్నడూ చూడని అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రస్తుత తరుణంలో శ్వేతజాతీయులు, ప్రజలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజమైన అమెరికా ప్రజలు స్వభావాన్ని చాటుకునేలా బలంగా, కట్టుబాటుతో ఉండాలని, దుష్టశక్తుల పైచేయి కానివ్వకూడదని అన్నారు. ట్రంప్ ఏ మాత్రం స్థైర్యం కోల్పోలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# ట్రంప్ కోసం ప్రతినెలా రూ.376 కోట్లు

## టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భారీ సాయం!



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు స్పేస్‌ఎక్స్, టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్. ఈ క్రమంలోనే ట్రంప్ కోసం భారీ ఎత్తున నిధులు సమకూర్చేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతినెలా దాదాపు 45 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు 376 కోట్లు) ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నానని మస్క్ చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానీ తనవైపు నుంచి ఆర్థిక సహకారం ఉండబోదంటూ గతంలో మస్క్ ప్రక టించారు. అయితే, మనసు మార్చుకున్న టెస్లా అధినేత.. ఇప్పటికే మాజీ అధ్యక్షుడి తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళం అందించారు. అయితే, ఎంత ఇచ్చార న్నది ఇంకా వెల్లడి కాలేదు. తాజాగా ట్రంప్‌పై కాల్పుల ఘటనతో ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించిన మస్క్ ఇప్పుడు మరోసారి విరాళాలు అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్‌నకు మద్దతుగా ఏర్పాటైన కొత్త సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీకి (సూపర్ ప్యాక్) జులై మొదలుకొని ప్రతినెలా 45 మిలియన్ డాలర్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు సదరు కథనం పేర్కొంది. అదే నిజమైతే ట్రంప్‌నకు దక్కే అతిపెద్ద విరాళం మస్క్‌దే కానుంది. ఇప్పటివరకు ఈ సూపర్ ప్యాక్‌కు ప్రముఖ బ్యాంకర్ థామస్ మెలాన్ మునిమనవడు అత్యధికంగా 50మిలియన్ డాలర్ల విరాళం అందించారు. అటు మస్క్ స్నేహితులు కూడా నిధులు సమకూరుస్తున్నారు. ఆ వివరాలన్నీ త్వరలోనే వెల్లడికానున్నాయి. గతవారం ప్రచార ర్యాలీలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మాజీ అధ్యక్షుడు ప్రాణాలతో బయటపడగా చెవికి గాయమైంది. ఈ ఘటనపై మస్క్ స్పందిస్తూ.. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విటర్‌ఖాతాను బ్యాన్ చేయ గా ట్విటల్ (ఎక్స్)ను కొనుగోలు చేసిన వెంటనే ఆ ఖాతాను పునరుద్ధరించడం గమనార్హం.

## సరిహద్దుల్లో 'ఉగ్ర' కలవరం

# నాలుగు నెలల్లో 22 మంది మృతి



**శ్రీనగర్, జులై 16:** జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్ర దాడులు కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా కఠువా, దోడావంటి సరిహద్దు జిల్లాలు వరుస దాడులతో ఉలిక్కిపడుతున్నాయి. గడిచిన 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. నాలుగు నెలల్లోనే అయిదు భారీ ఉగ్రదాడులు జరగ్గా ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామా న్యులు చనిపోగా 55 మంది గాయపడ్డారు. సరి హద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉగ్రదాడులను పరిశీలిస్తే.. ఏప్రిల్ 22న రాజౌరీ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపూర్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపూర్ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో గ్రామ రక్షక సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మే 4న పూంఛ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక వాయుసేన సిబ్బంది చనిపోగా, మరో అయిదుగురు గాయపడ్డారు. జూన్ 9న రియాసి జిల్లాలో ఓ పర్యాటక వాహనంపై జరిగిన ఉగ్రదాడుల్లో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 42 మందికి గాయాలయ్యాయి. జూన్ 11,12 తేదీల్లో కఠువా జిల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులతో పాటు ఓ సిఆర్‌పిఎఫ్ జవాన్ చనిపోయారు. అదేరోజు దోడా జిల్లాలో ఉగ్రదాడిలో ముగ్గురు ఉగ్రవా దులు హతమయ్యారు. జులై 7వ తేదీన రాజౌరీ జిల్లాలోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఓ సైనిక జవాను తీవ్రంగా గాయపడ్డారు. జులై 8న కఠువా జిల్లాలో జరిగిన దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. జులై 16న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వీరిలో ఒక ఉన్నతాధికారి ఉన్నారు.

## మా ఉద్యమం ఆగదు.. ఢిల్లీకి మళ్లీ ర్యాలీ చేపడతాం: బికెయు



**న్యూఢిల్లీ, జులై16:** దేశరాజధాని ఢిల్లీ సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభూ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించగానే ఢిల్లీకి ర్యాలీ చేపట్టే యోచనలో ఉన్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేతలు చెబుతున్నారు. జంతర్‌మంతర్‌లో గానీ, రామ్‌లీలా మైదానంలో గానీ శాంతియుత నిరసనకు దిగుతామన్నారు. ఈ సారి తమను అడ్డుకున్నా, రహదారిపై బారికేట్లు ఏర్పాటు చేసినా హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాలని బికెయు స్పష్టం చేసింది. పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం తో పాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రైతులు గత కొన్నాళ్లుగా నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. ఉద్యమంలో భాగంగా ఫిబ్రవరిలో రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో ఘర్షణ తలెత్తింది. అప్పటి నుంచి హర్యానా సరిహద్దులోనే శిబిరాలను ఏర్పాటు చేసుకుని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల నేపథ్యంలో శంబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్డును మూసివేసి, రాకపోకలు నిలిపివేశారు. దీనిపై విచారణ చేపట్టిన పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రయాణికుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని రహదారిపై ఏర్పాటుచేసిన అడ్డంకుల్ని తొల గించాలని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం జాతీయ రహదారుల్ని దిగ్బంధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ అడ్డంకుల్ని తొలగిం చడం అనివా ర్యమైంది. ఈ క్రమంలో ఢిల్లీకి మరోసారి ర్యాలీ చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరోవైపు మార్చిలో ఆందోళనలు నిర్వహించిన సమయంలో అరెస్టయిన నవ్‌దీప్‌సింగ్‌కు సంఘీభావంగా బుధ, గురువారం అంబాలాలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ ప్రకటించింది. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాల మధ్య తలెత్తిన ఘర్షణల్లో శుభ్‌కరణ్‌సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకవేళ రైతులు మళ్లీ చలో ఢిల్లీకి పిలుపునిస్తే పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.

### పాకిస్థాన్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి..

## ఎనిమిది మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, జులై 16:** పాక్‌లో బన్నూ కంటోన్మెంట్ పై భారీ ఉగ్ర దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి నేడు పాక్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం మీడియాకు దీని సమాచారం తెలియచేసింది. బన్నూ కంటోన్మెంట్‌పై 10 మంది ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో గోడను కూల్చివేశారు. ఈ క్రమంలో ఎనిమిది మంది సైనికులు మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో పాక్ సైన్యం కూడా ఎదురుదాడి చేయడంతో దాదాపు 10 మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రదాడి జరిగిన దాదాపు 24 గంటల తర్వాత పాక్ సైన్యం ప్రకటించడం గమనార్హం. దాడి జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే సైన్యానికి చెందిన కీలక సప్లై డిపో ఉంది. తొలుత ఇద్దరు ఆత్మాహుతి దళ సభ్యులు దాడి చేశారని వారి వెనక మరో 8 మంది వచ్చారని అధికారులుచెబుతున్నారు. ఇక్కడ ఉగ్రదాడి పేలుళ్ల 15 కిలోమీటర్ల దూరంలోని డొమెల్ టౌన్‌లోకి స్పష్టంగా వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. కంటోన్మెంట్ ప్రాంతం మొత్తం నల్లటి పొగతో నిండిపోయినట్లు వారు చెబుతున్నారు. బాంబు పేలుళ్ల తీవ్రతకు చుట్టుపక్కల ఇళ్ల గోడలు బీటలు వారినట్లు పేర్కొన్నారు. అఫ్ఘాన్ సరిహద్దుల్లో పాక్ దళాలు తీవ్రస్థాయిలో ముప్పును ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అఫ్ఘాన్‌లోని తాలిబన్లు డ్యూరాండ్ రేఖను అంగీకరించడం లేదు. ఈ ప్రాంతంలో టిటిపి గ్రూపు చాలా చురుగ్గా ఉంది. ఈ గ్రూప్ అఫ్ఘానిస్థాన్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ 2023లో డేరా ఇస్మాయిల్ ప్రాంతంలో సైన్యంపై ఉగ్రవాదులు దాడి చేశారు. నాడు మొత్తం 23 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదం గణనీయంగా పెరిగిపోయింది.

## 18న మళ్లీ తెరవనున్న పూరీ 'రత్నభాండార్'



**భువనేశ్వర్, జులై 16:** పూరి జగన్నాథ ఆలయంలోని రత్నభండార్‌ను రానున్న గురువారం మళ్లీ తెరిచేందుకు నిర్ణయించారుర. రత్నభండార్‌లోని లోపలి గదిని తెరవనున్నట్లు జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఎస్జేటిఎ వెల్లడించింది లోపలి గదిలో ఉన్న ఆభరణాలను తాత్కాలిక గదికి తరలించేందుకు గురువారం భాండార్‌ను మళ్లీ తెరుస్తామని ప్రకటించారు. ఆదివారం రత్నభాండార్‌ను 46 ఏళ్ల తర్వాత తెరిచిన సంగతి తెలిసిందే. ఎస్జేటిఎ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పదే,జస్టిస్ బిశ్వంత్ రాత్, పూరి కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వెయిన్‌తోపాటు ఇతర అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 18వ తేదీన ఉదయం 9.51 నిమిషాలనుంచి 12.15 నిమిషాలమధ్య కాలంలో రత్నభాండార్ తాళాలను ఓపెన్ చేస్తామని, అక్కడ ఉన్న విలువైన వస్తువులను తాత్కాలిక రూమ్‌కు తరలిస్తా మని పురావస్తుశాఖ అధికారులు తమకు సహకరిస్తారని ఈ ఈవెంట్‌ను మొత్తం విడియోగ్రఫీ చేస్తామని జస్టిస్ రాథ్ తెలిపారు. ఆభరణాలను నిక్షిప్తంచేసే తాత్కాలిక వేదికవద్ద సిసిటివిలు అమరుస్తామన్నారు. అగ్నిరోణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. జులై 18వ తేదీ ఆలయ నిర్వాహకులు విధించే నిబంధనలకు కట్టుబడి భక్తులు ఉండాలనిఎస్జేటిఎ తన అప్పీల్‌లో కోరింది. లోపలి గదిలో బాక్సులు,అ ల్మారాలను బృందం వీక్షించిందని, అయితే బహుదాయాత్ర, సునాబేషా కార్యక్రమాలు న్నందున బంగారు ఆభరణాలనుస్ట్రాంగ్‌రూమ్‌కు తరలించేందుకు నిరాకరించినట్లు జస్టిస్ రాథ్ తెలిపారు. బయట గదిలో ఉన్న విలువైన వస్తువులను చాంగ్‌డా మేకప్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. లోపలి గదికి చెందిన తాళం చెవులను ఆర్కియాలజీకి ఇవ్వబోమని నియమావళి ప్రకారమే తాళాలు తీస్తామని ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబంద్ పథే తెలిపారు.

# అధికార బంగ్లాలను ఖాళీ చేయండి

### 200 మందిపైగా మాజీ ఎంపిలకు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. లోక్‌సభలో సభ్యులు ప్రమాణం సైతం పూర్తయింది. అయితే తాజా ఎంపిలకు అధికారిక బంగ్లాలను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. ఆ క్రమంలో మాజీలుగా మారిన ఎంపిలు.. తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లుటియన్స్‌లో కేటాయించిన అధికారిక బంగ్లాలు వెంటనే ఖాళీ చేయాలని దాదాపు 200 మందిపైగా మాజీ ఎంపిలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. మరి కొంత మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉందని పేర్కొంది. తమకు కేటాయించిన అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సిందేనని మాజీ ఎంపిలకు ఈ సందర్భంగా సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఒకవేళ ఖాళీచేయకుంటే వారిని బలవంతంగానైనా ఖాళీ చేయిస్తామని హెచ్చరించింది. అయిలు అయితే లోక్‌సభ రద్ద యిన నెల రోజులలోపు ఎంపిలంతా తమ కేటా యించిన బంగ్లాలను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొంది. లోక్‌సభలో ఎంపిలతోపాటు కేంద్ర మంత్రులకు సైతం అధికారిక బంగ్లాలు కేటా యించాల్సిన బాధ్యత కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖదేనని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోపు మాజీ ఎంపిలు, కేంద్రమంత్రులు తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాలని లేకుంటే.. తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. మరోవైపు ఏ కేంద్ర మాజీ మంత్రికి బంగ్లా ఖాళీ చేయాలని తాము నోటీసులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అయితే కేంద్ర మాజీమంత్రి స్మృతిఇరానీ.. అమేధి ఎంపిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. దీంతో ఆమె ఇటీవల తన అధికారిక బంగ్లాను సైతం ఖాళీచేశారని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది.

## చాందిపుర వైరస్‌తో ఆరుగురు చిన్నారులు మృతి

**సబర్‌కాంత(గుజరాత్), జులై 16:** గుజరాత్‌లో అనుమానాస్పద వైరస్ కలకలం రేపుతోంది. దీనివల్ల జులై 10నుంచి ఇప్పటివరకూ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్‌పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంత, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. వారిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు చెందినవారు కూడా ఉన్నారని అందరికీ గుజరాత్‌లోనే చికిత్స అందుతున్నదని చెప్పారు. అనుమానిత చాందీపుర వైరస్ వల్లే ఆరుమరణాలు సంభవించాయని ప్రాతమికంగా తెలుస్తోంది. పూర్తిస్థాయి ధృవీకరణ నిమిత్తం నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, ఫ్లూ, మెదడు వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దోమలు ఇతర కీటకాలద్వారా వ్యాప్తిచెందు తుంది. ఈ వైరస్ అంటువ్యాధికాదని, ఈ వైరస్‌ను అదుపులో ఉంచేందుకు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 18,646 మందిని పరీక్షించినట్లు మంత్రి వివరించారు.

## దోడా ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం

**దోడా(శ్రీనగర్), జులై 16:** జమ్ముకాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతోజరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారిసహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీప్రాంతంలో ఉగ్రవాదులున్నారనే సమాచారంతో భారత సైన్యం స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్త ఆపరేషన్‌చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రిస్టులు భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరోముగ్గురు జవాన్లు మరణించినట్లు అధికారులు తెలిపారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభం అయిందని, భారీకాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియాలో ప్రకటించింది. 20నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని వెల్లడించింది. గాయపడినవారిలో పలువరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది. వారం రోజుల్లో జమ్మురీ జియన్ లో ఇది రెండో పెద్ద ఎన్‌కౌంటర్.

### మరాఠా కవి ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

# గొప్పకవి అని గుర్తించిన దొంగ తిరిగి ఇచ్చేసిన వైనం

**ముంబయి, జులై 16:** ప్రముఖ మరాఠా కవి నారాయణ సర్వే ఇంట్లో వస్తువులు వివిధ ఉత్పత్తులు చోరీచేసిన దొంగ చివరకు పశ్చాత్తాపంతో ఆ వస్తువులను ఆ కవి ఇంటికి స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు తెలుస్తోంది. పట్టణప్రాంత ఉద్యోగుల సమస్యలను తన పద్యాల్లో చూపించిన ప్రముఖ కవిగా నారాయణ్‌సర్వేకు పేరుంది. అలాంటిప్రముఖ కవి ఇంట్లో తాను దొంగతనం చేసి తప్పుచేసానని ఎంతో మనస్తాపానికి గురయిన ఆ దొంగ ఆ విలువైన వస్తువులన్నింటినీ తిరిగి ఆయన ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేసాడు. ఒక లెడ్ టివిమాత్రం రాయ్‌గడ్‌జిల్లాలోని నేరల్‌ప్రాంతంలోఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ దొంగచేసిన మంచిపని ఏంటంటే పోలీసుల సమక్షంలోనే ఆ విలువైన వస్తువులన్నింటినీ ఇచ్చినట్లు తేలింది. 84 ఏళ్ల వయసులో సర్వే 2010 సంవత్సరం ఆగస్టు 16వ తేదీ చనిపోయారు. ముంబయిలోనే జనికనమంచిన ఆయన అర్బన్ వర్కింగ్‌క్లాస్ ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు తన పద్యాల్లో చూపించేవారు. సర్వే కుమార్తె సుజాతా, ఆమె భర్త గణేశ్ ఘారేలు ఇపుడూ ఇంట్లో నివసిస్తున్నారు. పదిరోజుల పాటు వారు తన కుమారుని వద్దకు విరార్ వెళ్లారు. ఆసమయంలో డోర్ లాక్ ఉండటంతో దొంగ గమనించి ఇంట్లో దొంగనానికి పాల్పడ్డాడు. ఇంట్లో కొన్ని విలువైన వస్తువులతోపాటు ఒక ఎల్ఇడి టివిని కూడా తీసుకుపోయాడు. మరుసటిరోజు మరికొన్ని వస్తువులు తీసుకెళ్లేందుకు వచ్చిన ఆ దొంగ నారయణ్‌సర్వే ఫోటో, కొన్ని స్మృతిచిహ్నాలను గుర్తించాడు. అన్నింటినీ చదివిన దొంగత తాను ఎంతో తప్పుచేసానని భావించి మొత్తం అన్ని వస్తువులను వెనక్కి తెచ్చేసాడు. అంతేకాకుండా ఒక చిన్న నోట్‌ను కూడా గోడపై అంటించాడు. ఒక గొప్ప రచయిత కవి ఇంట్లో దొంగతనంచేసి వాటిని దొంగిలించినందుకు క్షమాపణలు చెపుతున్నట్లు చెప్పాడు. ఆదివారం విరార్ నుంచి వచ్చిన సర్వే కుమార్తె అల్లుడు గోడపై ఉన్న ఆ నోట్ చదివి ఆశ్చర్యపోయారని నేరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివాజీ ధవ్లే చెప్పారు.కవిగా మారేముందు నారాయణ్‌సర్వే ఒక అనాథగా ముంబయి వీధుల్లో పెరిగారు. ఒక ఇంటిపనివాడిగాను, హోటల్‌లో గిన్నెలు శుభ్రం చేసేవాడిగాను, పెంపుడు జాగిలానికి కేర్‌టేకర్‌గాను పనిచేసారు. అలాగే పాల డెలివరీబాయ్‌గాను,పోర్టర్‌గా కూడా పనిచేసారు. మరాఠి సాహిత్యంలో సర్వే పట్టణప్రాంతాల్లోని ఉద్యోగుల జీవనసమస్యలపై ఆయన రాసిన పద్యాలు, కవితలు ఎంతోప్రాచుర్యం పొందాయి.



## భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే బాధ్యత: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై16 :** జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడిపై ప్రతిపక్ష నేత నేత రాహుల్‌గాంధీ ఎక్స్‌వేదికగా స్పందించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం నిలవాలని పిలుపు నిచ్చారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.'నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు నివాళి. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఒక దాని తర్వాత మరొకటి ఉగ్రదాడులు జరగడం ఆందోళనకరం. ఈ వరుసదాడులు అక్కడి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. బీజేపీ తప్పుడు రాజకీయాల ఫలితాలను సైనికులు, వారి కుటుం బాలు అనుభవిస్తు న్నాయి. ఈ భద్రతా వైఫల్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. దేశ సైనికులకు హాని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతి రేకంగా నిలబడాల్లి అని రాహుల్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొన్నారు.

17-7Pg6exHMNWJQE.qxd:17-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:07 AM Page 1



# టిడిపి శ్రేణులకు అందుబాటులో పార్టీ జాతీయ నేతలు

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ శ్రేణుల కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి జాతీయ నేతలు అందుబాటులో ఉండనున్నారని రాష్ట్ర టిడిపి కార్యాలయం ప్రకటన చేసింది. వివరాలిలా ఉన్నాయి. టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రులతోపాటు టిడిపి జాతీయ నాయకులు పార్టీ శ్రేణుల కోసం అందుబాటులో ఉండనున్నారు. కావున కార్యకర్తలు, నాయకులు గమనించాలని కోరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోన అందుబాటులో ఉండనున్న టిడిపి జాతీయ నాయకులు తేదీలవారీగా వివరాలు: ఈనెల 17న పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని రామారావు, 18న జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి, 22న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి, 23వ తేదీన పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, 24న జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, 25న జాతీయ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్, 29వ తేదీన జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి, 30వ తేదీన జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్‌రావు, 31వ తేదీన పొలిట్ బ్యూర సభ్యురాలు తోటా సీతారామలక్ష్మి పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటాని టిడిపి కేంద్ర కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

# సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి..జూలై 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది ,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**తగ్గని జనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అయినా భక్తులు సంఖ్య తగ్గటం లేదు. మంగళవారం కూడా పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నారు. దేవస్థానం అధికారికంగా అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 4200 పూజలు జరిగాయి. అలాగే ప్రత్యేక దర్శనం ప్రవేశ టిక్కెట్లు 4వేలు జరిగాయి. అభిషేకాలు 72, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20 జరిగినట్లు ప్రకటించారు. ముఖ్యంగా మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయంలో పూజలకు బాగా రద్దీ ఏర్పడింది.

# జిపిఎస్ రద్దు పై హర్షం

**విజయవాడ, జూలై 16, ప్రభాత'వార్త' :** జిపిఎస్‌ను రద్దు చేస్తూ ఏపి ప్రభుత్వం జిఓ ఇవ్వడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు, ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆమోదం లేకుండా జిపిఎస్ విధానంపై జీవో ఇచ్చిందని దాన్ని రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దు చేయడం, తప్పులతో కూడిన రీసర్వేను కూడా నిలుపుచేస్తూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రమంతా పాత విధానం అయిన వెబ్‌ల్యాండ్ 1 అమల్లోకి తేవాలని సిఎం చంద్రబాబును తాము కోరామన్నారు.

# టిడిపి శ్రేణులకు అందుబాటులో ఉండనున్న పార్టీ మంత్రులు

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ శ్రేణుల కోనసం కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన మంత్రులు అందుబాటులో ఉండనున్నారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం తెలిపింది. పార్టీ అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇకపై నాయకులు, కార్యకర్తల కోసం రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉండనున్నారు. కార్యకర్తలు, నాయకులు గమనించాల్సిందిగా పార్టీ విజ్ఞప్తి చేసింది పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండనున్న మంత్రులు తేదీలవారీగా వివరాలిలా ఉన్నాయి. ఈనెల 17వ తేదీన మంత్రి ఎస్.సవిత, 18న మంత్రి ఎన్ఎండి ఫారూక్, 19న రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, 22వ తేదీన మంత్రి గుమ్మడి సంధ్యారాణి, 23న మంత్రి కొల్లు రవీంద్ర, 24న మంత్రి అనగాని సత్యప్రసాద్, 25న మంత్రి వాసంశెట్టి సుభాష్, 26న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, 29వ తేదీన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, 30న మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఈనెల 31వ తేదీన మంత్రి బిసి జనార్ధన్ పార్టీ శ్రేణులకోసం అందుబాటులో ఉంటారని కార్యాలయం పేర్కొంది.

# ప్రజల అర్జీలను స్వీకరించిన మంత్రి లోకేష్



**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి నారా లోకేష్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో కలిశారు. వృద్ధులు, మహిళలు, దివ్యాం గులు,

యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని మంత్రి లోకేష్ ప్రజలకు భరోసా నిచ్చారు.

ఆయా సమస్యలను విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# మెల్‌బోర్న్‌లో టిడిపి శ్రేణుల సంబరాలు



మెల్‌బోర్న్‌లో సంబరాల్లో టిడిపి శ్రేణులు

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌లో టిడిపి గెలుపు సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు శివాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నారై టిడిపి తరపున ప్రకటించిన లక్ష ఉద్యోగ అవకాశాలను అమలు పరచాలని కోరారు. అలాగే వైకాపా వాళ్లు సోషల్ మీడియాలో చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్లాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. దాదాపు 1100 మంది టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులు విజయోత్సవ సంబరాలకు హాజరై సభను జయప్రదం చేశారు.

తెలుగుదేశం మెల్‌బోర్న్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెల్‌బోర్న్ టిడిపి అధ్యక్షుడు లగడపాటి సుబ్బారావు ఆధ్వర్యంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బీమా పాలసీల పేరిట అమాయకులకు టోకరా

## సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** దేశంలో వున్న బడా బీమా కంపెనీల పేరు చెబుతూ నకిలీ బీమా పాలసీలు అంటగొడుతూ అమాయకులను ముంచుతున్న ఓ నేరగాడిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి చెక్‌బుక్‌లతో పాటు సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరా లను సైబర్ క్రైం డిసిపి కవిత మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన తరుణ్ సచ్‌దేవ (51) ఢిల్లీలో వుంటూ మరికొందరు నేరగాళ్ల తో కలిసి నకిలీ బీమా పాలసీలను తయారు చేస్తూ అమాయకులను ముంచుతున్నారు. ఈ ముఠాలో సత్పాల్ సింగ్‌తో పాటు మరో ఇద్దరు నేరగాళ్లు వున్నారు. వీరం తా ఒక ముఠాగా ఏర్పడి దేశంలో వున్న బడా బీమా కంపెనీల వివరాలను తెలుసుకుని, వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను నకిలీ తయారు చేస్తారు. ఆ తరువాత దేశ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ ఇంజ నీర్లతో పాటు వైద్యులు, ఇతర ప్రముఖుల వివరాలను వెబ్‌సైట్ల నుంచి తీసుకుని అందులో బీమా పాలసీలు అవసరం వున్న వారికి ఒక టికి పదిమార్లు ఫోన్ చేసి వారిచేత బలవంతంగా ఏదో ఒక కంపెనీ పాలసీని అంటగడతారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఈ ముఠా నేతృత్వంలో పనిచేసే కాల్ సెంటర్‌లో వుండే ఉద్యోగులు కీలకంగా వ్యవహరిస్తారు.

ఈ ముఠా మాయలో పడిన హైదరాబాద్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి షభ్నం బక్షీ (72)ను తెలివిగా మోసం చేసి భారతీ అక్సా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరిట 45 లక్షల 78 వేల 760 రూపాయలను ఇచ్చారు. ఈ క్రమంలో నేరగాళ్లు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు చెందిన ఖాతాను వాడారు. అయితే నేరగాళ్ల మాటను నమ్మిన బక్షీ ఆ తరువాత తాను మోసపోయిన విషయం తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఈ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు రాజస్తాన్‌లో వున్న తరుణ్ సచ్‌దేవను అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు.



టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు వినతిపత్రం అందచేస్తున్న మెప్మా ఆర్‌పిలు

# మెప్మా ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**జగ్గయ్యపేట, జూలై 16, ప్రభాతవార్త :** పట్టణ పేదరిక నిర్మూలన వ్యవస్థ (మెప్మా)లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఆర్‌పిలు విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రాజగోపాల్ నివాసంలో మంగళవారం కలుసుకున్న ఆర్‌పిలు తమ సమస్యలను పరిష్కరింపజేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు తమకు కూడా వర్తించేలా కృషిచెయ్యాలని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను కూడా సానుకూల ధృక్పదంతో పరిష్కరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపిఎస్ ఆర్టీసి జగ్గయ్యపేట బస్‌డిపో నుండి పది హైర్ బస్సులను విజయవాడ డిపోకు బదలీ చేస్తున్నారని తద్వారా జగ్గయ్యపేట డిపోకు ఆదాయ ఒనరులు తగ్గిపోతాయని డిపో యూనియన్ కార్మికులు విచారం వ్యక్తంచేశారు. ఈమేరకు బస్సులను బదలీ చేయకుండా నిలిపివేయాలని మంగళవారం జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్‌ను కలుసుకుని విన్నవించారు. అలాగే జగ్గయ్యపేట-శ్రీశైలం నూట్ సర్వీస్ బస్‌ను పునరుద్ధరింపజేయాలని కోరారు. జగ్గయ్యపేట మండలంలోని త్రిపురవరం గ్రామంలో సర్వేనెం.104లోని వ్యవసాయ భూమి హక్కు పత్రాలను రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఉత్తర్వులు జారీచేసినా జగ్గయ్యపేట రెవిన్యూశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన అన్నెపాగ శ్రీనివాసరావు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా దొంగ పత్రాలతో భూమిని బలవంతంగా లాక్కొన్నారని విచారణ జరిపి తనకు న్యాయం చెయ్యాలన్నారు.

# దుర్గమ్మ ఆలయాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే సుజనా చౌదరి

## - భక్తిశ్రద్ధలతో ఆషాడం సారె - 19నుండి శాకంబరి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 16, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయాభివృద్దికి కృషి చేస్తామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి వెల్లడించారు. మంగళవారం ఆయన దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం మంగళవారం భక్తిశ్రద్దలతో సారెను సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఓ కెఎస్ రామారావు మంగళకర స్వాగతాలు పలికారు.



ఆలయాభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సుజనా చౌదరికి వివరిస్తున్న ఇఓ



దుర్గమ్మకు ఆషాడం సారె తీసుకువస్తున్న భక్తబృందాలు

దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆలయాభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే సుజనా చౌదరికి వివరించారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ ఆలయాభివృద్ధి పనులపై పలు వివరాలు తెలుసుకున్నామని, భక్తుల సౌకర్యాలకల్పనపై విశేష కృషి చేస్తామన్నారు. బెజవాడ దుర్గమ్మను మంగళవారం మెదక్ ఎంపి రఘునందన్‌రావు దంపతులు దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంత స్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారె నుండి పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు విజయవాడకు చెందిన శ్రీ దుర్గాశివ సాయి సేవా సంఘం 200 మంది, రాధామాధవి భక్తబృందం 100 మంది, దుర్గాభవానీ 60 మంది బృందం, అరుణ బృందం 60 మంది, వంశీ బృందం 30 మంది, సోమేశ్వరరావు బృందం 40 మంది, తిరుమల సత్యశ్రీ బృందం 50 మంది, రమాదేవిబృందం 40 మంది, పి దుర్గా బృందం 100 మంది, ఏ అలివేలు బృందం 50 మంది, దుర్గారావు గురు భవానీ బృందం 100 మంది, బి అరుణ బృందం 50 మంది, భవానీపురం కోదండ రామాలయం సేవా సమితి బృందం 170 మంది, పరిటాల నుండి శ్రీ దుర్గాశివ సాయి ఉండి సేవాసంఘం బృందం 200 మంది, విశాఖనుండి అన్నమాచార్య బృందం 50 మందితో పాటు పలు ప్రాంతాలనుండి మొత్తం 39 బృందాలవారు 1750 మంది సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సమర్పించుకున్నారు . ఆషాడం సారె ను తీసుకొచ్చిన బృందాలకు , సభ్యులకు ఇఓ కెఎస్ రామారావు, అధికారులు మంగళకర స్వాగతాలు పలికి దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు తమ సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తబృందాలకు వేదాశీర్వచనాన్ని అందించారు. ఈనెల 19నుండి 21 వరకు మూడు రోజుల పాటు దుర్గమ్మవారు శాకంబరిగా దర్శనమిస్తారని ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. ఇరు తెలుగు రాష్ట్రాలు, దేశంతో పాటు సకల లోకాలు పాడిపంటలు, సుఖసంతోషాలతో వర్ధిల్లడానికి శాకంబరిగా దుర్గమ్మ శ్రీ అమ్మవారు తన చల్లని చూపులతో కరుణామృతాన్ని వర్షింస్తుందన్నారు. శాకంబరిగా దుర్గమ్మను దర్శించుకుని భక్తజనం దుర్గమ్మవారి అనుగ్రహం అందుకోవాలన్నారు.

# ప్రభుత్వ పక్షాన ప్రపంచ తెలుగు మహాసభలు

## - ప్రతి యేడాది అమరావతి సాంస్కృతిక మహోత్సవాలు - మంత్రి దుర్గేష్‌కు నవ్యాంధ్ర రచయితల సంఘం వినతి

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు మంగళవారం సచివాయంలో మంత్రి ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కవులు, రచయితలు, కళాకారుల సమస్యల గురించి, వారి జీవితాల్లో కోల్పోయిన నాలుగు ఉగాదుల గురించి పది నిముషాలపాటు మంత్రితో చర్చించారు. ఏటా ప్రభుత్వం అమరావతి మహోత్సవాల పేరిట సాంస్కృతిక, కళారంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రపంచ తెలుగు మహ సభలను ఘనంగా నిర్వహించాలని కోరారు. అధికార భాషా సంఘాలు, వివిధ అకాడమీల ఏర్పాటులో రాజకీయ వ్యక్తులకు కాకుండా భాషా, సాహిత్య, సాంస్కృతిక, కళారంగాల్లో నిష్ణాతులైన వారిని, ప్రతిభావంతులైనవారిని అకాడమీల చైర్మన్లుగా, డైరెక్టర్లుగా, మెంబర్లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉగాది పురస్కారం, హంస పురస్కారం పేరి భాషావేత్తలకు, కవులకు రచయితలకు, విమర్శకులకు, జానపద, నాటక, నృత్య, సినీ, సంగీత కళాకారులను నగదుతో సత్కరించాలని కోరారు. అర్హులైన కవులు, రచయితలు, భాషావేత్తలు, సాహిత్యకారులు, వివిధ రంగాల కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అధికార భాషా సంఘం ద్వారా ప్రాథమికస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తప్పనిసరిగా మాతృభాష విద్యాబోధన అమలు చేసేలా జీవోను తీసుకురావాలని విజ్ఞపినత చేశారు. అన్ని జిల్లాల్లోనూ సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రదర్శించుకోవటానికి కళావేదికలను నిర్మించాలని మంత్రిని కోరారు. ఇంకా పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, రాష్ట్ర కోఆర్డినేటర్ కుర్రా సురేష్‌బాబు అందజేశారు.



మంత్రి దుర్గేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న చిత్రం

మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పదిస్తూ, ఈ లేఖను సిఎం, డిప్యూటీల సిఎంలకు అందజేసి చర్చించి, తప్పనిసరిగా నవ్యాంధ్ర రచయితల సంఘంతో పాటు కలిసొచ్చే అనినన సంఘాల సమన్వయంతో ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించేందుకు కృషిచేసా _మన్నారు. తెలుగుభాష అభివృద్ధి కోసం ఎన్ని కార్యక్రమాలనైనా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# హుజురాబాద్‌లో ఘోర అగ్నిప్రమాదం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున స్థానిక అంబేద్కర్ చౌక్‌కు 200గజాల దూరంలో ఉన్న చిరు వ్యాపారుల దు కాణాల సముదా యానికి సోమ వారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఒక్క సారిగా విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్లనో.. ఇతర ప్రమాదం వ ల్లనో.. ఒక్క సారిగా మంటలు చేలరేగడంతో పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, టైర్ల దుకాణాలు, విద్యుత్ మోటర్ రిపేర్ల దుకాణాలు, రెండు బట్టల దుకాణాలు, చిరుధాన్యాలు అమే ్మ దుకాణాలు 35కు పైగా కాలి బుగ్గిపోయాయి. ఫైరిం జన్ వచ్చే సరికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంఘటన హుజురాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక ప్రాంతంలో దావనంలా వ్యాపించింది. జరిగిన సంఘటనపై మంగళవారం స్థానిక ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సిఐ రమేష్, ఆర్డీవో రమేష్, తహసిల్దార్ విజయ్‌కుమార్‌ల ఆధ్వ ర్యంలో విచారణ ప్రారంభించారు. ఉదయం హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాదిక శ్రీనివాస్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండి శ్రీనివాస్‌లు అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంలో నష్టపోయిన బాధితులను హక్కున చేర్చుకుని, వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరుపై అధికారులు న్యాయ విచారణ జరుపుతున్నారని, బాధితులను ఆదుకోవ డానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, నష్టపోయిన షాపుల యాజమాన్యాలకు ఒక్కొక్కరికి తన వంతుగా 10వేల రూ పాయల చొప్పున ఆర్థికంగా సహ కారం అందిస్తానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. హుజు రాబాద్‌లో జరిగిన చిరు వ్యాపారుల దుకాణాల దగ్ధం సంఘటనలో 50లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నష్టపోయిన బాధితులు, అంచనాలు వేస్తున్న అధికార యంత్రాంగం పేర్కొంటున్నారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒకే దఫాలో రుణమాఫీ చేయాలి

## మల్కాజిగిరి ఎంపి ఈటల

**హైదరాబాద్,నజులై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎటువంటి నిబంధనలు విధించకుండా ఒకేదఫాలో రైతులకు రుణమాఫీ చేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రెండు లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. దేశంలో నరేంద్రమోడి నాయకత్వంలో మొట్టమొదటి సారిగా కిసాన్ సనామ్మన్ నిధి అమలు చేస్తున్నారన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటలకు ఎంఎస్‌పి రెట్టింపు అయిందన్నారు. వరదలు, అకాల వర్షాలు, కీటకాలతో అనేక రకాలుగా పంట నష్టం జరుగుతున్నా భరిస్తూ రైతులు వ్యవసాయం చేస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులకు ఎటువంటి నిబంధనలలు లేకుండా రూ.2లక్షల రుణామాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డదారులు తొక్కి అధికారంలోకి రావాలనుకుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 66 హామీలు, 420 రకాల పనుల గురించి అమలుకు నోచుకోని హామీలు ఇచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన బహిరంగ సభల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జునఖర్గే వంటి నాయకులు రైతు పాలన, యువపాలసీ, విద్యార్థి పాలసీ, నిరుద్యోగ, యువత పాలసీ పేరుతో డిక్లరేషన్ ప్రకటించారన్నారు. రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ అమలుకు కాంగ్రెస్ సర్కార్ జారీ చేసిన నియమనిబంధనలే రైతులకు ఉరితాళ్లు అన్నారు. కాంగ్రెస్ సర్కారు నిబంధనల పేరుతో మరోసారి రైతులను వంచిస్తోందన్నారు. రైతు రుణామాఫీకి తెలంగాణ తెల్లరేషన్‌కార్డు అని ముఖ్యమంత్రి చెబుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు తెల్లరేసన్ కార్డులివ్వక పదేళ్లు అవుతుందని మీరే చెప్పారు, మరి రేషన్‌కార్డు లేనివారి పరిస్థితి ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కావాలంటే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ఒకేదఫాలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పట్టివేత

## రాజస్థాన్ నుంచి దిగుమతి, పలువురికి నోటీసులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** పార్టీలో లిక్కర్ వినియోగానికి అనుమతి తీసుకుని తెలంగాణ మద్యం కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని వినియోగించడంపై శంషాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తీగ లాగితే డొంకంత కదిలిన చందంగా శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ బృందం భారీగా రాజస్థాన్‌కు చెందిన మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. అనిన్యా సంగి ఫామ్ హౌజ్‌లో జరిగే పార్టీలో వినియోగిస్తున్న మద్యాన్ని పరిశీలిస్తే తెలంగాణ మద్యానికి బదులు రాజస్థాన్ నుంచి తీసుకుని వచ్చిన లిక్కర్‌ను వినియోగిస్తున్నట్లు తేలింది. 24 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

17-7P g7exHMNWJQE.qxd:17-7P g7exHMNWJQE.qxd 01/01/01 6:58 AM Page 1





## గాంధీభవన్‌లో బోనాల సంబురాలు

### రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు హాజరు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** బోనాల పండుగతో గాంధీభవన్‌లో మహిళ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆషాఢబోనాల కోసం నెత్తిన బోనాన్ని పెట్టుకొని రంగురంగుల పట్టుచీరలతో మహిళా కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రం నలుమూలల మంగళవారం గాంధీభవన్‌కు చేరుకొని వడిబియ్యం తయారు చేసుకొని బోనం ఎత్తారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు నాయకత్వంలో కమనీయంగా రమణీయంగా ఆషాడబోనాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. గాంధీభవన్‌లో పొయ్యిపెట్టిగాని బోనం తయారు చేసి గాంధీభవన్ నుంచి భూలక్ష్మీ ఆలయం వరకు డప్పు వాయిద్యాల మధ్య శివసత్తుల పూనకం మధ్య పోతరాజుల కొరడా ఝళిపించడం మధ్య బోనం సమర్పణకు బయలు దేరారు. వడి బియ్యం పోశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అష్టఐశ్వర్యాలతో తులతూగాలని రాబోయే రోజుల్లో మహిళలకు సమ ప్రాతినిధ్యం పాలనలో కల్పించే దిశగా నిర్ణయాలు చేయాలని దేవుడిని వేడుకుంటామని సునీతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ ఛైర్మన్ బండ్రు శోభారాణి, కల్వకల సుజాత, భవానిరెడ్డి, ఇందిరారావు, నీలం పద్మ, సదాలక్ష్మీ, ఆర్ లక్ష్మీ, జయమ్మ, అనురాధ, పెంట రజిత, వనిత ఎం.లక్ష్మీ, రజిత పుష్పరెడ్డి సుభాషిని,శైలజ, కృపారెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి ప్రజల జీవితాల్లో సకల శుభాలు కలిగించాలి

### దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తొలి ఏకాదశితో ప్రారంభమయ్యే ఆధ్యాత్మిక సంరంభం యేడాది పొడవుగా సాగుతుందని అన్నారు. ఆషాఢ మాసంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో శరీరంలో కలిగే మార్పులను దృష్టిలో పెట్టుకుని ఈరోజున ఉపవాసం పాటించి భగవంతునికి నివేదన చేయడమనే ఆచారం కొనసాగుతున్నదని పేర్కొన్నారు, ఉపవాసం ఆరోగ్యాన్ని ఇంద్రియ నిగ్రహాన్ని అలవర్చుతుందనీ, తొలిఏకాదశి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సకల శుభాలు కలిగించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

**హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీక మొహర్రం**

మొహర్రం ధర్మ పరిరక్షణకు, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ పండుగ హిందూ,ముస్లింలు కలిసి జరుపుకునే పీర్ల పండుగగా శతాబ్దాలుగా ఐక్యతను చాటుతోందన్నారు. ప్రభుత్వం మొహర్రం పండుగ సందర్భంగా బీబీ కా ఆలం సామూహిక ఊరేగింపు కోసం కర్ణాకట ప్రభుత్వంతో చర్చించి ఏనుగును రాష్ట్రానికి తరలించిందన్నారు. మోహర్రం మాసంతో ఆరంభమయ్యే ఇస్లాం నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## మల్లన్న హుండీ లెక్కింపులో చోరీకి యత్నం

**కొమురవెల్లి, జులై 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి హుండీ లెక్కింపు సందర్భంగా బంగారం చోరీ చేసేందుకు యత్నించిన సంఘటన మంగళవారం జరిగింది. అలయంలోని 24 హుండీలను తెరిచి లెక్కింపులు జరిపేందుకు అలయ ఇఒ ఏ.బాలాజీ అన్ని ఏర్పాట్లు చేసి లెక్కింపును ప్రారంభించారు. ఈ సమయంలో 3 మూడున్నర తులాల బంగారు గొలుసు, మరో తులం ఉంగరం లభ్యం కావడం తో వాటిని అలయ అధికారులు ట్రేలలో భద్రపరిచారు. అలయ ఇఒ భోజనానికి వెళ్లివచ్చేసరికి బంగారు గొలుసు, ఉంగరం కన్పించలేదు. ఇఒ విద్యుత్ విభాగంలోని ఓ ఉద్యోగిని గట్టిగా మందలిం చడంతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కొమురవెల్లి ఎస్ఐ రాజాగౌడ్ హుండీ లెక్కింపు వద్దకు చేరుకొని అనుమానితులను తనిఖీ చేసినా ఏమి లభించలేదు. చెత్త బుట్టలను పరిశీలించగా బంగారు గొలుసు లభ్యం కాగా ఉంగరం మాత్రం లభించలేదు.



చెత్త డబ్బాల్లో లభించిన బంగారు గొలుసు

## బకాయిలు చెల్లించాలంటూ నిమ్స్‌లో ఆందోళన

### బిల్లులు చెల్లించకపోతే సరఫరా కష్టం: సరఫరాదారులు

**హైదరాబాద్ (పంజగుట్ట), జూలై 16, ప్రభాతవార్త:** ఫార్మా, సర్జికల్ సప్లయి దార్లకు గత ఆరు నెలల నుండి బకాయిలు చెల్లించలేదని మంగళవారం నిమ్స్‌లో ఆందోళనకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం. నిమ్స్ ఆసుపత్రికి వివిధ రకాల సంస్థలు, కంపెనీలు మందులను, సర్జికల్ ఐటమ్స్‌ను సరఫరా చేస్తుంటారు. వారు సకాలంలో మందులను సరఫరా చేయాల్సి ఉంటుంది. నిత్యం వందలాది రోగులకు ఇక్కడ శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. రోగుల చికిత్సలకు, సర్జరీలకు వీరు సరఫరా చేసే మందులే మూలాధారం. ప్రతిదీ ఇక్కడ అవసరమే. ఏదిలేకున్నా రోగి సకాలంలో కోలుకోవడం కష్టంగా మారుతుంది. కంపెనీలకు నిమ్స్ యాజమాన్యానికి సరైన అవగాహన ఉన్నపుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఆపరేషన్‌ల సమయంలో వైద్యులు మందులు ఉంటే వెంటనే వాటిని ఉపయోగించి రోగికి చికిత్సలు చేస్తుంటారు. మందులు కానీ, సర్జికల్ ఐటమ్స్ కానీ లేకుంటే శస్త్రచికిత్సలు వాయిదా వేస్తుంటారని అక్కడ పనిచేసే కిందిస్థాయి సిబ్బంది వ్యాఖ్యానించారు. ఆరు నెలల నుండి పేరకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని లేకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు,

# ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం

## పర్యాటక, సాంస్కృతిక రంగాల్లో పారిశ్రామికవేత్తలకు భాగస్వామ్యం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నలుమూలల ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సహజ జల వనరులు, నల్లమల అడవులవంటి ప్రకృతి రమణీయతను ఆస్వాదించే విధంగా అభివృద్ధి చేయనున్నది. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక, ఆతిథ్య రంగాల అభివృద్ధికి వివిధ ప్రణాళికలను రూపొందిస్తోంది. ప్రధానంగా బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్‌లు ఎన్నో ఉన్నప్పటికీ మ్యారేజ్ సీజన్‌లో హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు రిసార్టులు కిక్కిరిసి పోతున్నాయి. ఇవన్నీ ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉండటంతో ఈ ఆదాయం అంతా వారికే చెందుతోంది. ప్రతీ వివాహ సీజన్‌లోనూ రూ.కోట్లలో ఆదాయం ప్రైవేటు ఫంక్షన్ హాల్స్, రిసార్ట్ ఓనర్లు, కన్వెన్షన్ సెంటర్ల యజమానులు పొందుతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ నడుం బిగించింది. తెలంగాణ నలుమూలలా ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీని భాగస్వామిని చేయనుంది. తెలంగాణలో బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్లు, పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ, చారిత్రక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడంలో పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేయడం ద్వారా వివాహాలు, ఫంక్షన్ల సీజన్‌లో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వమే పొందవచ్చని భావిస్తోంది. తెలంగాణలో సముద్ర తీర ప్రాంతం లేనప్పటికీ శ్రీశైలం వయా సోమశిల, నాగార్జునసాగర్ వరకు ఉన్న 160 కి.మీ.ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నది తీరాన ఉన్న దట్టమైన అడవులు, వన్య ప్రాణులు, జలపాతాలను వెడ్డింగ్ డెస్టినేషన్లుగా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఆసక్తి కలిగిన దేశ విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలను పర్యాటక శాఖ అధికారులు వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించనున్నారు.

# పదవీవిరమణ పొందే అంగన్‌వాడీ టీచర్లకు రెండు లక్షలు

## సహాయకులకు రూ.1లక్ష చొప్పున రిటైర్‌మెంటు ప్రయోజనాలు

### రెండు, మూడు రోజుల్లో జిఒ: మంత్రి సీతక్క



**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జులై 16, ప్రభాతవార్త :** అంగన్‌వాడి కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రయోజనాలను అందజేస్తామన్నారు. ఈమేరకు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. అమ్మ మాట.. అంగన్‌వాడి బాటలో భాగంగా జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లకు రూ. 2లక్షలు,, హెల్పర్లకు రూ.1లక్ష రిటైర్‌మెంటు బెనిఫిట్స్ అందజేస్తామ న్నారు. దీనికి సంబందించి ప్రభుత్వం రెండు, మూడు రోజుల్లో జీవో విడుదల చేస్తుందని వెల్లడించారు.

రాష్ట్రంలోని అంగన్‌వాడి కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా రెండేళ్ళకు పైబడిన విద్యార్థినీ విద్యార్థులను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరుతూ ర్యాలి నిర్వహించారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ సిఎన్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ళ పైబడిన చిన్నారులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్ వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్, పౌష్టిక ఆహారం అందిస్తామని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం అందుబాటులో ఉంటుందని గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిత్యం అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు అంగన్‌వాడి టీచర్ ఆయాల సంరక్షణలో చిన్నారులు క్షేమంగా ఉంటారన్నారు.

# కామన్ పిజి ప్రవేశపరీక్షలకు 88.31 శాతం హాజరు

## 6 నుంచి 16 వరకు కొనసాగిన పరీక్షలు

### కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సు లను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకి 88.31 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 6 నుంచి 16 వరకు పరీక్షలు జరిగాయి. 45 పీజీ సబ్జెక్టులలో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు 73,342 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 64,765 మంది పరీక్షలకు హాజరయ్యారు.

పరీక్షలకు దరఖాస్తులు చేసిన వారిలో 88.31 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీపీజీఈటీ- 2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వ హిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వాటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎం సీజీ, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహించారు.

# కెసిఆర్ పదేళ్లలో రూ.80వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు

## విద్యుత్ ఒప్పందాల పేరుతో రూ.133 కోట్లు కమీషన్ పొందిన కెటిఆర్, హరీశ్

### గ్రీన్‌ఛాలెంజ్‌లో సంతోష్ భార్య పేరిట నర్సరీల రూపేణా కోట్లు దోచుకున్నారు: టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, జులై 16, ప్రభావార్త :** కెసిఆర్ పదేళ్లలో రూ.80వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు సాంకేతిక కారణాలతో విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై కొత్త జడ్జితో విచారణ చేయమన్నదని టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం తప్పుచేయనప్పుడు ఎందుకు కలవర పడుతోంది విచారణ కమిషన్ ముందు హాజరు కావొచ్చు కదా అని ప్రశ్నించారు. జడ్జిమెంట్‌ను పూర్తిగా తెలుసుకోండి పింకి తమ్ముళ్ళు సంబర పడకండి అని యాష్కీ సలహా ఇచ్చారు. విద్యుత్ కొనుగోళ్ళలో అవనీతి జరిగిందని నేనే చెప్పాను విద్యుత్ ఒప్పందం పేరిట 133 కోట్ల కమిషన్ కెటిఆర్ హరీశ్‌రావులు దండుకున్నారని ఆయన ఆరోపించారు.

ఈ విషయం ఒక వ్యాపారవేత్త నాకు స్వయాన గోవాలో జరిగిన సమావేశంలో తెలిపారని మధుయాష్కీ వివరించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని జగదీశ్వర్‌రెడ్డి, హరీశ్‌రావు అసెంబ్లీలో సవాల్ విసిరి కాలు దువ్వింది నిజంకాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు విచారణ చేపడుతుంటే కోర్టులను ఆశ్రయించి అడ్డుకట్ట వెయ్యాలన్న విషయంతోనే మీ దుర్నీతీ బయటపడుతుంది అన్నారు. కెసిఆర్ అవినీతిచేయలేదని సుప్రీం కోర్టు ఏమీ చెప్పలేదు. కొత్త జడ్జి వచ్చిన అవినీతి బయటకు తీస్తాడు కెటిఆర్ హారీష్ రావుఅవినీతికి పాల్పడలేదనిఎక్కడ చెప్పలేదు అని అన్నారు. తెలంగాణ రాక ముందు మీ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కెసిఆర్ మాజీ ముఖ్యమంత్రి హోదాలో విచారణ ఆపుమని చెప్పుతున్నాడు అనియాష్కీ అన్నారు. తెలంగాణ బిడ్డలనుంచి మీరుదోచుకుందికక్కించాల్సి నబాధ్యత మా రేవంత్ సర్కార్‌మీద ఉందని ఆయన అన్నారు. గ్రీన్‌చాలెంజ్ పేరుతో హడావిడిచేసిన సంతోష్‌రావు వాళ్ళఅవిడ పేరుతో నర్సరీలు పెట్టి కోట్ల రూపాయల అవినీతి చేశాడని దానిపై కూడా విచారణచేయాలని డిమాండ్ చేశారు. గ్రీనరీ గ్రీనరీ అంటూ కీసరలో దురాక్రమణభూమిలో ఫాం హౌజ్ రహదారి కోసం అడ్డదిడ్డంగా వేల చెట్లను నరికేసిన ఘనత వీరిదని ఆయన అన్నారు.

# బోనాల చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రభస



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సికిందరాబాద్), జులై 16, ప్రభాతవార్త:** అందరు కలిసి మెలిసి జరుపుకునే బోనాల పండగలో ప్రోటోకాల్ సమస్య రాకుండా అందరికి తగిన గౌరవమిస్తామని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో మంగలవారం బోనాల ఉత్సవాల కోసం అమ్మవారి ఆలయాలకు సంబంధించిన చెక్కులను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంకు చెందిన 205 ఆలయాలకు రూ. కోటీ6లక్షల రూపాయాల విలువచేసే చెక్కులను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి విశ్వాసాలను గౌరవిస్తూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**ప్రోటోకాల్ పాటించలేదని..**

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ రబస జరిగింది. చెక్కుల పొంపిణీ కార్యక్రమం జరిగే స్టేజీపై కాంగ్రెస్ నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గం శాశనసభ్యుడు పద్మారావుగౌడ్ ఫొటో లేకపోవడంతో ప్రొటోకాల్ పాటించలేదని బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో చెక్కుల పంపిణీ కార్యాక్రమం ఉద్రిక్తంగా మారింది. కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ నేతలు పెద్దయెత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ నేతలు ఒకవైపు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు కార్యక్రమంలో ఏం జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్తితి నెల కొంది. చిలకలగూడ డివిజన్ ఏసీపీ వి.జయపాల్‌రెడ్డి, చిలకలగూడ సీఐ అనుదీప్‌లతో పాటు చిలకలగూడ డివిజన్‌కు చెందిన అందరు సీఐలు, డీఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బంది సరి ద్దచెప్పారు. పరిస్థితి సద్దుమనిగిన తరువాత కార్య క్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, ప్రసన్న లక్ష్మి, నేతలు అదం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వండి

### పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కారానికి పోలీసులు ప్రాధాన్యత ఇవ్వాలని డిజిపి జితేందర్ కోరారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన ఆదేశించారు. డిజిపి కార్యాలయంలో పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలతో మంగళవారం నాడు ఆయన భేటీ అయ్యారు. సిఎంతో జరిగిన సమావేశం తరువాత పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలు నేరుగా డిజిపి కార్యాలయానికి రాగా అక్కడ వారిని ఉద్దేశించి డిజిపి మాట్లాడా రు. ప్రజావాణిలో భాగంగా అందే దరఖాస్తుల్లో జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు అందే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిజిపి ఆదేశించారు. పోలీసు శాఖ ను ంచి ప్రజలు ఆశించే పనిని చట్టపరంగా వెంటనే చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. పోలీసు స్టేషన్లకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, గౌరవంగా మెలగాలని ఆయన కోరారు. జిల్లాల ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లు తప్పకుండా పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, దీనివల్ల అ క్కడ జరుగుతున్న పనితీరును తెలుసుకునే అవకాశం వుంటుందని డిజిపి తెలిపారు. త్వరలోనే తాను కూడా జిల్లాల పర్యటనలకు వస్తానని, తనతో పాటు ఇతర ఉ న్నతాధికారులు కూడా ఆకస్మిక పర్యటనలకు వస్తారని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలలో వున్న నేరగాళ్లపై నమోదైన హిస్టరీ షీట్లను సమీక్షించాలని, ఆయుధ లై సెన్స్‌ల జారీపై జాగ్రత్తలు వహించాలని డిజిపి ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణలో రాజీపడరాదని, మహిళలు, ఎస్‌సి, ఎస్‌టీలకు సంబంధించిన కేసుల పరిష్కరినికి వెంటనే చర్యలు చేబట్టాలని ఆయన కోరారు. సిసి కెమెరాలు పనిచేసేలా చూడాలని డిజిపి కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని. పోలీసు స్టే షన్‌లలో వుండే అధికారుల పనితీరును తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని డిజిపి కోరారు. సిఎం ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో డ్రగ్స్ కట్ట డికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. ఇందుకోసం పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిలా ్య, సిటీ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సిఐడి చీఫ్ శిఖా గోయల్, శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్, అదనపు డిజిపిలు అభిలాష్ బిస్త్, స్టీఫె న్ రవీంద్ర, విజయ్ కుమార్, సైబ రాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు అవినాష్ మొహంతి, సుధీర్‌బాబు, ఐజిలు సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకంపై తెలంగాణలో ఎపిఎస్‌ఆర్టీసీ అధికారుల పర్యటన

### పథకం అమలవుతున్న తీరుపై పరిశీలన

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణలో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోంది. అధికారంలోకి వస్తే ఏపీలోనూ ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు హామీ ఇచ్చారు. ఈమేరకు ఆ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో ఉచిత బస్సు ప్రయాణం అక్కడి అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో పర్యటించి పథకం అమలు తీరు తెన్నులు పరిశీలించిన అధికారులు తాజాగా తెలంగాణలోనూ అధ్యయనం చేశారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులతో సమావేశమై ప్రధానంగా జీరో టికెట్ విధానంపై రెండు రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్లు సమాచారం.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యంలో 11వ స్థానంలో తెలంగాణ

### నాణ్యమైన విద్యుత్‌లో 100 శాతం మార్కులు

### లక్ష్య సూచికలు విడుదల చేసిన నీతి ఆయోగ్

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** సుస్థిరాభివృద్ధి లక్ష్య సూచి 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో ఎడిషన్‌లో తెలంగాణ రాష్ట్రం 74 మార్కులతో దేశంలనే 11వ స్థానంలో నిలిచింది. 79 మార్కులతో ఉత్తరాఖండ్ తొలి స్థానంలో నిలిచింది. 2020-21లోనూ 69 మార్కులతో రాష్ట్రం 11వ స్థానంలో ఉంది. 2017-18లో 61 మార్కులతో 9వ స్థానంలోను, 2019-20లో 67 మార్కులతో 5వ స్థానంలోను తెలంగాణ మ మెరుగైన ఫలితాల్లో ఉంది. అలాగే నాణ్యమైన విద్యుత్ అందించడంలో మాత్రం రాష్ట్రం 100 శాతం మార్కులు సాధించిది. ఈ మేరకు దీనికి సంబంధించి నీతి ఆయోగ్ లక్ష్య సూచికలను తాజాగా విడుదల చేసింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పేదరికాన్ని నిర్మూలించడం, ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధిని సాధించడం, వాతావరణ మార్పులపై చర్యలు తదితర వాటిల్లో గణనీయ పురోగతిని సాధించిందని పేర్కొంది. అలాగే లింగ సమానత్వంలో రాష్ట్రం అత్యంత వెనుకబడి ఉంది. జీరో హంగర్, నాణ్యమైన విద్య, వాతావరణ పరిరక్షణ, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగల్లోనూ ఎల్లో జోన్‌లో ఉంది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ ఈను అందిస్తున్నా ఈ విషయంలో 90 మార్కులతో 14 స్థానానికే పరిమితమైంది.



ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్న అర్జీదారులు

## ప్రజావాణిలో అందిన దరఖాస్తులు 535

### వందకుపైగా రెవెన్యూ సమస్యలే..

**హైదరాబాద్ (బేగంపేట), జులై 16, ప్రభాతవార్త :** గడచిన రెండు రోజులుగా రాష్ట్రంలో వర్షం కురుస్తున్నా తమ సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు జంటనగరాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అధికారులకు లిఖిత పూర్వకంగా అందజేసేందుకు మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌కు తరలి వచ్చారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 535 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియ జేసారు. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 88, విద్యుత్ శాఖకు సంబంధించి 62, హౌసింగ్‌కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 176 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## యువతిపై కండక్టర్ అసభ్య ప్రవర్తన

### ఆరోపణపై విచారణకు ఆదేశించిన టిజిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ డిపోనకు చెందిన ఒక కండక్టర్ ప్రయాణ సమయంలో తనతో ప్రవర్తించిన తీరు సరిగా లేదని ఒక యువతి సోషల్ మీడియా ద్వారా టీజీఎస్ఆర్టీసి దృష్టికి తీసుకురావడంతో సంస్థ యాజమాన్యం విచారణకు ఆదేశించింది. మంగళవారం ఈమేరకు ఆ యువతి సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేసింది. దీంతో ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగింది. విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలను తీసుకుంటుందని సంస్థ పేర్కొంది. టీజీఎస్ఆర్టీసీ మహిళా భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడటం లేదనీ, ప్రతీరోజూ సగటున 35 లక్షల మందికిపైగా మహిళలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

# రుణమాఫీ పథకం నిబంధనలు సవరించాలి

### ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, జులై 16, ప్రభావార్త :** రైతులకు రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 567లోని నిబంధలను అమలు చేస్తే పెద్ద సంఖ్యలో పేదరైతులకు రుణమాఫీ వర్తించదని.. అత్యధికమంది రైతులకి రుణమాఫీ అమలు జరిగేలా జీవోను సవరించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుణమాఫీ ప్రధానంగా రేషన్‌కార్డు ఆధారంగా అమలు చేయాలని నిర్ణయించారని.. ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన 10 లక్షల కుటుంబాలు ఇప్పటికే రేషన్ కార్డుల కోసం గత 10 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు ప్రకటించిన రుణమాఫీకి వారందరూ అర్హులు కాలేరని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్, పాస్‌బుక్, రేషన్ కార్డుల డేటా సమన్వయం మేరకు రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు.

పాస్‌బుక్‌లేని వారు లక్షల్లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని.. ధరణి లోపాలవల్ల పాస్ బుక్స్ ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇలాంటి నిబంధనల వల్ల చాలా మంది పేదరైతులు రుణమాఫీ నుంచి మినహాయించ బడతారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, జాయింట్ లయబిలిటీ గ్రూపులు, రైతుమిత్ర, కౌలు గుర్తింపు కార్డు లు ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని నిబంధనల్లో పేర్కొన్నారని అన్నారు. దానివల్ల కౌలు రైతులు, పేదరైతులు నష్టపోతారని గ్రామీణ ప్రాంతాల్లో సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల్లో ఉన్న మహిళలు తమ రుణాలను వ్యవసాయానికే ఖర్చు చేస్తారని.. ఈ గ్రూపుల్లో దళిత, గిరిజన, బీసీ రైతులు ఎక్కువగా ఉంటారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా రీషెడ్యూల్డ్ చేసిన రునాలకు మాఫీ వర్తించదని జీవోలో పేర్కొనడం సరైంది కాదని తమ్మినేని మండిపడ్డారు. రెన్యువల్ చేసిన రుణాలు లేదా వసూలు చేసిన రుణాలకు రుణమాఫీ వర్తింప చేయాలని.. రూ. 2 లక్షలకి పైగా రుణం ఉన్నట్టయితే ఆ అప్పు చెల్లిస్తేనే రుణమాఫీ వరిస్తుందని విధించిన నిబంధనలవల్ల మధ్యతరగతి రైతులు నష్టపోతారని వీరభద్రం అన్నారు.

17-5pg10.qxd:17-5pg10.qxd 01/01/01 6:40 AM Page 1



# ఢిల్లీ క్యాపిటల్స్‌లో పడుతున్న వికెట్లు



## ఇప్పటికే కోచ్ రికీ పాంటింగ్ ఔట్

## తాజాగా కెప్టెన్ రిషబ్ పంత్ వంతు

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వచ్చే అవకాశం

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 ప్రపంచ కప్ ముగిసి ఇండియా ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు ఒకటిన్నర నెలల పాటు ఈ వరల్డ్ కప్ టోర్నీ గురించి నిరంతర చర్చ తర్వాత ఇప్పుడు దృష్టి మళ్లీ రాబోయే సిరీస్‌లు, టోర్నమెంట్ల వైపు మళ్లింది. ద్వైపాక్షిక సిరీస్‌లే కాకుండా, ఇండియన్ ప్రీమియరల్ లీగ్ రాబోయే సీజను గురించి అకస్మాత్తుగా ఉత్కంఠ పెరగడం ప్రారంభమైంది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు ముందు ఆటగాళ్ల మెగా వేలం నిర్వహించాల్సి ఉంది. దీనికి గాను ప్రతీ ఫ్రాంచైజీ జట్టులో భారీ మార్పులు జరగడం సర్వసాధారణం. ఈ సమయంలో కొన్ని జట్లలో కెప్టెన్సీలో మార్పులు కూడా ఉండే అవకాశం ఉంటుంది. గత ఐపిఎల్ సీజనులో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై చర్చ నడవగా, ఇప్పుడు ఒక్కసారిగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వ్యవహారం ముందుకొచ్చింది. మరోసారి టైటిల్‌ను కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్ జట్టులో ప్రక్షాళన మొదలు పెట్టింది. దీంతో గత 7 సీజన్లలో ఢిల్లీకి కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను తొలగిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించి షాక్ ఇచ్చింది. ఇప్పుడు జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కూడా ఫ్రాంచైజీని విడిచి పెడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ం
ోడ్డు ప్రమాదం కారణంగా ఏడాది పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 నుంచే తిరిగి మైదానంలోకి వచ్చాడు. వచ్చిన వెంటనే ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి శుభారంభం అందించాడు. అయితే ఢిల్లీ మరోసారి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. ఈ క్రమంలో పాంటింగ్ మొదటి బాధితుడిగా మారాడు. అతను జట్టుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. పాంటింగ్ నిష్క్రమణను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ప్రకటించిన తదుపరి, తాజాగా రిషబ్ పంత్ వ్యవహారంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తదుపరి మెగా వేలానికి ముందు పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను విడిచి పెడతారని, ఇటువంటి పరిస్థితుల్లో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరమవుతారనే ప్రచారం నడుస్తోంది. ఇది మాత్రమే కాకుండా ఎమ్ఎస్ ధోని స్థానంలో రిషబ్ చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వస్తాడని చెబుతున్నారు.

మరోపక్క ఢిల్లీ క్యాపిటల్స్ చాలా మంది మంచి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, ఆపై వారిని విడుదల చేసిన సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది. ఆండ్రీ రస్సెల్, ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్, సంజూ శాంసన్ వంటి పేర్లు చాలా ఏళ్లుగా చర్చనీయాంశమైతే, పంత్ కంటే ముందు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ఇందులో ఒక పావుగానే ఉన్నాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిషబ్‌పై పెద్ద పందెం వేసి అతనికి కెప్టెన్సీ అప్పగించి విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఫ్రాంచైజీ అతనికి మరో అవకాశం ఇస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకమవుతోంది.



## ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో..

# సాత్విక్-చిరాగ్ జోడీ, సింధు, ప్రణయ్‌కు ఈజీ డ్రా

## కోర్టు తీర్పుతో డబుల్స్ 17వ జంటగా కార్వీ-లబార్ జోడీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024 మెడల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనున్న బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టికి ఈజీ డ్రా లభించింది. గ్రూప్-సీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగనున్న ఈ భారత్ జంటకు ప్రపంచ ఆరో ర్యాంకుజోడీ ఇండోనేషియాకు చెందిన ఫజార్- రియాన్ నుండి మాత్రమే గట్టి పోటీ ఎదురు కానుంది. ఇక ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 31వ ర్యాంక్ క్వారీ-లబార్, జర్మనీకి చెందిన 43వ ర్యాంకర్ లాంఫస్-సీడెల్ జోడీలు కూడా ఈ గ్రూప్‌లోనేఉన్నాయి. పారిస ్ ఒలింపిక్స్‌లోని బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ డ్రాలను ఇప్పటికే ప్రకటించారు. కాగా డబుల్స్ జోడీల విషయంలో క్రీడల ఆర్బిట్రేషన్‌లో కేసు నడుస్తుండటంతో ఈ ఈవెంట్ డ్రా వాయిదా పడింది. ముందుగా డబుల్స్‌లో 16 జోడీలే ఒలింపిక్స్‌కు అర్హతసాధించగా, తాజా కోర్టు తీర్పుతో 17వ జంటగా కార్వీ-లబార్ జోడీని డ్రాలో చేర్చారు. దాంతో తాజాగా డబుల్స్ డ్రాలను ప్రకటించారు. ఇక బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత్ షట్లర్లు పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్‌లకు కూడా సులువైన డ్రా లభించింది. గ్రూప్ దశను వీరిద్దరూ అధిగమించడం దాదాపు ఖాయమే. పారిస్ ఒలింపిక్స్‌లో పద సీడ్‌గా బరిలోకి దిగుతున్న సింధు గ్రూప్-ఎమ్‌లో రెండు మ్యాచ్‌లు ఆడ నుంది.

ప్రపంచ 75వ ర్యాంకర్, ఎస్తోనియాకు చెందిన క్రిస్టిన్ కుబాతో, ప్రపంచ 111వ ర్యాంకర్ మాల్దీవులకు చెందిన ఫాతిమాత్ సభాతో పివి సింధు తలపడనుంది. ఈ ప్రత్యర్థులు కంటే బల మైన సింధు గ్రూప్ దశను సునాయాసంగా దాటే అవకాశం ఉంది. అయితే ప్రీక్వార్టర్స్‌లో సింధు 9-11తో కాస్త వెనుకంజలో ఉన్నా గెలిచే అవకా శాలు ఉన్నాయి. ప్రీక్వార్టర్స్‌లో సింధు గెలిస్తే, క్వార్టర్స్‌లో ప్రపంచ 2వ ర్యాంకర్ చైనా క్రీడాకారిణి చెన్ యుఫైతో పోటీ పడాల్సి ఉంటుంది. ముఖాముఖీ రికార్డుల్లో ఇద్దరూ 6-6తో సమంగా ఉన్నారు. చక్కని ప్రదర్శన చేస్తే సింధు సెమీ ఫైనల్‌కు చేరుకోవడం ఖాయమవుతుంది. అయితే సెమీస్‌లో కఠిన ప్రత్యర్థి, స్పెయిన్‌కు చెందిన రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్‌తో సింధు తలపడాల్సి ఉంటుంది.

# దులీప్ ట్రోఫీ ఆడండి

## టెస్ట్ స్పెషలిస్ట్‌లకు బిసిసిఐ ఆదేశం

**న్యూఢిల్లీ:** స్వదేశంలో సెప్టెంబరు నెలలో ప్రారంభ మయ్యే టెస్ట్ సీజన్‌కు ముందు భారత్ టెస్ట్ స్పెషలిస్ట్‌లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులందరూ ఆగస్ట్ నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనాలని మంగళవారం స్పష్టం చేసింది. ప్రతీ ఆటగాడు కనీసం ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడేలా ప్లాన్ చేసుకోవాలని ఆదేశించింది. ఈ విషయంలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మినహాయింపు ఉన్నట్లు తెలుస్తోంది. కీలక ఆటగాళ్లయిన ఈ ముగ్గురు గాయాల బారిన పడకుండా ఉండేందుకే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిసింది. కాగా భారత్ టెస్ట్ సీజన్ సెప్టెంబరులో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో మొదల వుతుంది. అనంతరం భారత్ స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. నవంబరు 22 తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ మధ్యలో భారత్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళుతుంది.

# వార్నర్‌కు ఆస్ట్రేలియా షాక్



## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి నో

**న్యూఢిల్లీ:** తన రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. అతడిని పాకిస్థాన్ వేదికగా జరిగిఏ ఛాంపియన్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తరపున ఆడే జట్టులోకి తీసుకులేమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా సెలక్టర్ జార్జ్ బెయిలీ తేల్చేశారు. వన్డే ప్రపంచ కప్-2023 విజయంతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు టి20 ప్రపంచ కప్-2024తో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్, ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. మూడు ఫార్మాట్ల నుండి తప్పుకున్న అతను ప్రపంచ వ్యాప్తంగా జరిగే టి 20 లీగ్స్ మాత్రమే ఆడతానని తెలిపాడు అయితే ఇటీవల తన రిటైర్మెంట్‌పై వార్నర్ మనసు మార్చుకున్నాడు. ఆస్ట్రేలియా తరపున మరోసారి బరిలోకి దిగాలని ఉందని ప్రకటించాడు. సెలక్టర్లు అవకాశం కల్పిస్తే పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడుతానని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. అయితే దానిపై స్పందిస్తూ డేవిడ్ వార్నర్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి పరిగణలోకి తీసుకోబోమని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి తప్పుకున్నాడని తెలిపింది. అతను ఆస్ట్రేలియా తరపున మూడు ఫార్మాట్లలో అద్భుతంగా ఆడాడని, అందుకు వార్నర్‌ను అభినందించాలి కానీ పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి అతడిని తాము జట్టులోకి తీసుకోవట్లేదని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు వేర్వేరు ఆటగాళ్లతో ముందుకెళ్తోందని వెల్లడించింది. కాగా 2000లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన 37 ఏళ్ల వార్నర్ సుమారు 15 ఏళ్ల పాటు ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. వార్నర్ 112 టెస్టులు, 161 వన్డేలు, 110 టీ 20లు ఆడాడు. టెస్టుల్లో 8,786 పరుగులు, వన్డేల్లో 6,932 పరుగులు, పొట్టి ఫార్మాట్‌లో 3,277 పరుగులు సాధించాడు.

# లంక పర్యటనకు స్టార్ ప్లేయర్ దూరం!

**న్యూఢిల్లీ:** శ్రీలంకపర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత్ స్టార్ ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్య వ్యక్తిగత కారణాలతో లంక వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. ఇప్పటికే ఈ విష యాన్ని భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కి హార్ధిక్ తెలియచేసినట్లు తెలియవచ్చింది. ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రన మండలి కూడా అనుమతిని ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే సిరీస్‌కు దూరమైన శ్రీలంకతో టి 20 సిరీస్‌కు హార్ధిక్ పాండ్య అందుబాటులో ఉండే అవకాశాలూ ఉన్నట్లు బోర్డు వర్గాలు చెబుతు న్నాయి. మరోవైపు ఈ పర్యటనకు విరాట్ కోహ్లీతో పాటు, రోహిత్‌శర్మకూడా దూరంగా ఉండే అవకా శాలున్నాయి. దాంతో శ్రీలంకతో ఆడే టీమిండియా జట్టును కెఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈపర్యటనతోనే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అయితే రోహిత్‌తో పాటు,కోహ్లీ,బుమ్రా, హార్ధిక్ పాండ్యలను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయాలని భారత్ క్రికెట్ బోర్డును గౌతమ్ కోరినట్లు తెలియవచ్చింది.

# వాణిజ్యం

# బడ్జెట్లో 'తుక్కు'కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి: సియామ్

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వివిధ రంగాలు తమ విజ్ఞప్తుల చిట్టాను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరిగేందుకు రాబోయే బడ్జెట్లో తగు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆటో మొబైల్ పరిశ్రమ సమాఖ్య సియామ్ కోరింది. అలాగే వాహనా లను తుక్కు కింద మార్చే స్క్రాపింగ్ ప్రక్రియకు సంబంధించి అదనంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం ఫేమ్ 3 వంటి పథకాన్ని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తు న్నాం. ఇప్పటి కే అమలవుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) వంటి స్కీములు ఇకపైనా కొనసాగు తాయని ఆశిస్తు న్నాం. వాహనా ల స్క్రాపేజీ పాలసీ అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం లేనందున, స్క్రాపింగ్ విషయంలో మరిన్ని ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు ప్రకటించవచ్చని ఆశిస్తు న్నాం. గ్రామీణ ఎకానమీకి ఊతమిచ్చేం దుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే ఆటో మోటివ్, ఎఫ్ఎంసిజి వంటి రంగాలకు మేలు జరుగు తుంది' అని తెలిపారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ 2 గడువు ముగిసినందుకు దాని స్థానంలో ఫేమ్ 3ని అమలు చేస్తే పరిశ్రమకు తోడ్పాటు లభిస్తుందనే ఆశలు నెలకొన్నాయి. ద్విచక్ర, త్రిచక్ర ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం రూ.10వేల కోట్లతో ఈ పథకాన్ని ప్రకటించవచ్చనే అంచనాలున్నాయి. వ్యక్తిగత ట్యాక్స్ ప్లేయర్లకు వాహనాల తరుగుదలను క్లెయిమ్ చేసుకోవడానికి వెసులుబాటు



కల్పించాలని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పన్ను చెల్లింపుదార్ల సంఖ్య పెరగడంతో పాటు వాహనాలకు డిమాండ్ పెరిగేందుకు కూడా ఇది తోడ్పడుతుందని ఫాడా ప్రెసిడెంట్ మనీష్ రామ్ సింఘానియా తెలిపారు. మరోవైపు ఎల్ఎల్‌పి, ప్రొప్రైటరీ, భాగస్వామ్య సంస్థలకు కూడా కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. గరిష్ట స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్టాల వద్ద సూచీలు ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,731.49 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06- 80,898.30 పాయింట్ల వద్ద కదలాడింది. చివరికి సెన్సెక్స్ 51.69 పాయింట్లు పెరిగి 80,716.55 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.30 పాయింట్లు పెరిగి 24,613 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.58 రూపాయలుగా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, బిపిసిఎల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ షేర్లు ముఖ్యం గా లాభపడ్డాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిల యన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్‌సిమెంట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.




# బజాజ్ ఆటో లాభాల్లో 18% వృద్ధి

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ బజాజ్ ఆటో మంగళవారం తన ఆర్థిక త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం సంవత్సరానికి 18శాతం పెరిగి రూ.1,941.79 కోట్లకు చేరుకున్నట్లు నివేదించింది. దేశీయంగా స్థిరమైన డిమాండ్, బలమైన టూ వీలర్ అమ్మకాల కారణంగా లాభం పెరిగిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కార్యకలాపాల ద్వారా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయం 16శాతం పెరిగి రూ.11,932 కోట్లకు చేరుకుంది. ప్రీమియం వాహనాలు, ఉత్పత్తి, మెరుగైన విడి భాగాల వ్యాపారం కారణంగా ఆదాయం పెరగడానికి దోహదపడింది. అమ్మకాలపరంగా చూసినట్లయితే కంపెనీ జూన్ 2024 త్రైమాసికంలో 11,02,056 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలోవిక్రయించిన10,27,407 యూనిట్లతో పోలిస్తే ఇది 7శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ,పన్ను, తరుగుదల ఆదాయం గత యేడాది ఇదేకాలంతో పోలిస్తే 24శాతం పెరిగి రూ.1,954కోట్ల నుంచి రూ.2,415 కోట్లకు చేరుకుంది. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, ఎగుమతి వృద్ధిని సాధించడంతో సంవత్సరానికి రెండంకెల ఆదాయం నమోదు చేసిందని, దేశీయ వ్యాపారం రెండంకెల వృద్ధిలో 9 వరుస త్రైమాసికాన్ని నమోదు చేస్తూ ఊపందుకుందని కంపెనీ తెలిపింది.



# యుఎస్‌ను వీడనున్న క్యాస్పర్‌స్కై

**వాషింగ్టన్, జులై 16:** రష్యాకు చెందిన ప్రముఖ యాంటీ వైరస్ సంస్థ క్యాస్పర్‌స్కై అమెరికాను వీడేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థే ధ్రువీకరించింది. తమ ఉత్పత్తుల విక్రయం, పంపిణీని బైడెన్ కార్యవర్గం బ్యాన్‌చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. దీనిని విషాద కరమైన కఠిన నిర్ణయంగా ఆ సంస్థ వెల్లడించింది. అమెరికా వ్యాపార అవకాశాలు కరవైపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దాదాపు 20యేళ్ల నుంచి క్యాస్పర్‌స్కై కంపెనీ కార్యకలాపాలు అమెరికాలో జరుగుతున్నాయి. గత నెలలో అమెరికా కామర్స్ సెక్రటరీ గినా రైమాండో మాట్లాడుతూ, ఈ కంపెనీపై రష్యా ప్రభావం అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సేవలకు ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు. అమెరికన్ల వ్యక్తిగత సమాచారం సేకరించే అవకాశం ఉండడంతో తాము చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని రైమాండో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను నాడు క్యాస్పర్‌స్కై కొట్టి పారేసింది. 2024 జులై 20 నుంచి క్యాస్పర్‌స్కై మెల్లగా అమెరికాలో కార్యకలాపాలు తగ్గించుకొంటుంది. అమెరికాలోని ఉద్యోగాలను తగ్గించేస్తుంది' అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే అమెరికాలోని ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి యాంటీ వైరస్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ విక్రయాలను నిలిపివేసింది. 'అమెరికా వాసులు కొనుగోలుకు అందుబాటులో లేవు' అనే మెసేజ్‌ను దానిలో ఉంచింది. మరోవైపు అమెరికా కామర్స్ డిపార్ట్‌మెట్ కూడా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అందుబాటులో ఉండబోవని పేర్కొంది. విక్రేతలు, పునః విక్రేతలు ఎవరైనా సరే తమ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించింది. క్యాస్పర్‌స్కైకు 31దేశాల్లో ఆఫీసులు ఉన్నాయి. మాస్కో కేంద్రంగా ఇది పని చేస్తోంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. మొత్తం 200 దేశాల్లోని 2,70,000 కంపెనీలు ఈ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాయి.




# జైప్రకాష్ సిమెంట్స్‌పై అదానీ నిఘా!

**న్యూఢిల్లీ, జులై 16:** దేశీయంగా సిమెంట్ పరి శ్రమలో వేగంగా దివాలా చర్యలను ఎదుర్కొం టున్న జైప్రకాష్(జెపి) అసోసియేట్స్‌కు చెందిన జెపి సిమెంట్స్‌ను అదానీ కొనుగోలు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ గ్రూప్, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రంగంలో ఇప్పటికే భారీ ప్రణాళికలు అమలుచేస్తున్నాయి. సిమెంట్ తయారీలో అదానీ గ్రూప్, దిగ్గజ కంపెనీలు ఎసిసి, అంబుజాలోని ప్రధాన వాటాను కొనుగోలు చేసి దేశంలోనే రెండో పెద్ద సంస్థగా నిలిచింది. ఈ పరిశ్రమ అభివృద్ధిపై అదానీ గ్రూప్ ఎంతో ఆసక్తిగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జెపి సిమెంట్స్‌ను కూడా ఆ గ్రూప్ కొనుగోలు చేసే వీలుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జెపి సిమెంట్స్ 9 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఒకవేళ ఈ కంపెనీని అదానీ కొనుగోలు చేస్తే అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుంది. జూన్ మొదటి వారంలో జెపి గ్రూప్‌పై దివాలా చట్టం పరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఐసిఐసిఐ బ్యాంకు దరఖాస్తు చేయడంతో అలహాబాద్‌లోని జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) కోర్టు జెపి అసోసియేట్స్‌పై దివాలాచట్ట ప్రక్రియను ప్రారంభించింది. జెపి గ్రూప్ ఆధ్వర్యంలోని సిమెంట్ ఉత్పత్తికి ఉపయోగపడే లైమ్‌స్టోన్ గనులు, విద్యుత్ ప్లాంటు సహా సంస్థ ఆస్తులను పొందేందుకు అదానీ గ్రూప్ సన్నాహాలు మొదలు పెట్టే వీలున్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



అయితే ఇప్పటి వరకూ జెపి ఆస్తుల విక్రయానికి ఎలాంటి ఆదేశాలుమాత్రం జారీ కాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2022, సెప్టెంబర్ 15 వరకు జెపి గ్రూప్ అప్పులు రూ.6,893 కోట్లుగా ఉన్నట్లు తేలింది.

# పేటిఎంకు సెబి హెచ్చరికలు..

**ముంబై, జులై 16:** ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి హెచ్చరికలు అందాయి. 2021-22లో పేటిఎం పేమెంట్స్‌తో జపిరిన రెండు లావాదేవీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించింది. కంపెనీ ఆడిట్ కమిటీ, షేర్‌హోల్డర్ల నుంచి అనుమతి లేకుండానే వాటిని నిర్వహించినట్లు పేర్కొంది. సెబి నుంచి తమకు లేఖ అందినట్లు ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటిఎం వెల్లడించింది. సెబి పేర్కొ న్న రెండు లావాదేవీల మొత్తం రూ.324 కోట్లు, రూ.36 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సెబి స్పష్టం చేసింది. దీనిపై వీలైనంత త్వరగా స్పందించాలని పేటిఎంను ఆదేశించింది. దిద్దుబాటు కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని పేర్కొంది. సెబి హెచ్చరికలపై పేటిఎం స్పందించింది. తాము నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొంది. అలాగే సెబి నోటీసుల వల్ల తమ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలిపింది. సెబి ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆంక్షలు విధించిన విషయం విదితమే. తాజా పరిణామాల నేపథ్యంలో కంపెనీషేరు మంగళవారం నష్టాల్లో ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14